నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | గురువారం 2-1-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి:26 | సంచిక: 135 | పేజీలు: 8 | వెల: రూ.1/-

రాజ్‌భవన్‌లో ప్రజా దర్బార్

ప్రజలకు శుభాకాంక్షలు చెప్పిన తమిళ సై

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రజలందరికీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్‌భవన్‌కు వచ్చిన ప్రజలను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2020 సంవత్సరం అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాజ్‌భవన్‌లో బ్లడ్ డొనేషన్ యాప్ విడుదల చేశారని, అది రాజ్‌భవన్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. బోడగూడెం అనే ట్రైబల్ గ్రామానికి చెందిన కొంతమంది తనను కలిసి వాళ్ళ సమస్యలు వివరించారన్నారు. అక్కడ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి అయిందని తమిళిసై తెలిపారు.పోరాడి సాధించుకున్న రాష్ట్రం కోసం తానూ పని చేస్తానని గవర్నర్ తమిళిసై అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రాజ్‌భవన్‌లో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాజ్‌భవన్ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వినతులు తీసుకుంటున్నానని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం వ్యవస్థ ఏర్పాటు చేస్తానన్నారు.

మేం రాజకీయాలకు బహుదూరం

ప్రభుత్వ ఆదేశాలను పాటించడమే మా లక్ష్యం
సవాళ్లను ఎదుర్కొనేందుకు త్రివిధ దళాలు సన్నద్ధం
త్రివిధ దళాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన బిపిన్ రావత్

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): తాము రాజకీయాలకు చాలా దూరంగా ఉంటామని, అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా వారి ఆదేశాల ప్రకారం పని చేస్తామని భారత త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్ తేల్చిచెప్పారు. త్రివిధ దళాలకు చెందిన మంచి ఆర్థిక వనరులపై దృష్టి కేంద్రీకరిస్తామని ఆయన చెప్పారు. దళాల ఏకీకరణపై దృష్టి పెడుతామని, శిక్షణను ఎలా ఏకీకరణ చేయాలో దానిపై తాము దృష్టి సారిస్తామన్నారు. భారత త్రిదళాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన జనరల్ బిపిన్ రావత్ జాతీయ యుద్ధ స్మారకం చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు.

అనంతరం ఆయన సైనిక దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జనరల్ బిపిన్ రావత్ మాట్లాడుతూ.. సైన్యం, నావికాదళం, వైమానిక దళం ఒక జట్టుగా కలిసి పని చేస్తాయన్నారు.

ఈ మేరకు సీడీఎన్‌కు పని అప్పగించారు. ఇంకా ఏమైనా అదనపు బాధ్యతలు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. త్రివిధ ధళాల మధ్య సమన్వయం, వనరుల ఏకీకరణెళి లక్ష్యమని జనరల్ బిపిన్ రావత్ స్పష్టం చేశారు.

దేశరక్షణలో ఎల్లవేళలా సిద్ధం

దేశాన్ని శత్రుమూకల నుంచి రక్షించడం కోసం త్రివిధ దళాలు సిద్ధంగా ఉన్నాయని భారత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణెళి స్పష్టం చేశారు. ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన ఆర్మీ చీఫ్ అనంతరం సైనిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నరవణెళి మాట్లాడుతూ.. ఆర్మీ చీఫ్‌గా నా విధులను నిర్వర్తించడానికి తనకు ధైర్యం, బలం చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. మానవ హక్కులను గౌరవించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతామన్నారు. చైనా సరిహద్దుకు సంబంధించి భారత బలగాలు సామర్థ్యాల అభివృద్ధిపై దృష్టి సారించాయని పేర్కొన్నారు. అక్కడ శాంతి,ప్రశాంతత నెలకొనే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ భద్రతకు సంబంధించి అన్ని వేళలా సర్వసన్నద్ధంగా ఉండడమే తమ తొలి ప్రాధాన్యమని మనోజ్ ముకుంద్ నరవణెళి స్పష్టం చేశారు.

రావత్‌కు ప్రధాని మోడీ కితాబు

త్రిదళాధిపతి ఏర్పాటు ఓ సమగ్రమైన సంస్కరణ అని ప్రధాని మోదీ అన్నారు. తొలిసారి సీడీఎన్‌ను ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రధాని మోదీ తన ట్విట్టర్ ద్వారా స్పందించారు. మొట్టమొదటి సీడీఎస్‌గా బిపిన్ రావత్‌ను నియమించడం పట్ల ప్రధాని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. సీడీఎస్ పదవిని క్రియేట్ చేయడాన్ని ఓ అవసరమైన సందర్భంగా ఆయన వర్ణించారు. ఆధునిక యుద్ధాల్లో ఎదురవుతున్న సమస్యలకు సీడీఎస్‌తో పరిష్కారం లభిస్తుందని మోదీ అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు ఆయన నివాళి అర్పించారు. సీడీఎస్ చీఫ్‌గా నియమితుడైన బిపిన్ రావత్‌ను అత్యద్భుత ఆఫీసర్‌గా మోదీ కీర్తించారు. సీడీఎస్‌ను ఏర్పాటు చేసే విషయాన్ని గత ఏడాది ఆగస్టు 15న ఎర్రకోట ప్రసంగంలో చెప్పిన విషయాన్ని మోదీ మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. సైనిక దళాల ఆధునీకరణ బాధ్యతలు సీడీఎస్‌పై ఉంటాయన్నారు.

న్యూ ఇయర్ జోష్‌లో మెట్రోలో పెరిగిన ప్రయాణికులు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సర వేడుకల వేళ హైదరాబాద్ మెట్రో రైళ్లలో రద్దీ కొనసాగింది. కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 నాడు అర్ధరాత్రి వరకు మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉంటాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపిన విషయం తెలిసిందే. రద్దీ దృష్ట్యా నూతన సంవత్సర వేడుకల వేళ గడిచిన అర్ధరాత్రి 2 గంటల వరకు అధికారులు మెట్రో రైళ్లు నడిపారు. మెట్రో రైళ్లలో రాత్రి 4.60 లక్షల మంది ప్రయాణించినట్లు అధికారులు వెల్లడించారు. రోజువారీ కంటే 40 వేల మంది ఎక్కువగా మెట్రో రైళ్లలో ప్రయాణించారు.

మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేదు

అన్నింటా గులాబీ జెండా ఎగురుతుంది
మంత్రి తలసాని ధీమా

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే టీఆర్ఎస్‌ను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తాయని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. నగర శివారు మున్సిపాలిటీలతో పాటు, రాష్ట్రంలో మెజార్టీ మాదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికలకు ముందుగానే టీఆర్ఎస్‌కు అన్ని వర్గాల నుంచి అద్భుత స్పందన లభిస్తోందన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. మంత్రి తలసాని మాట్లాడుతూ టీఆర్ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్, బీజేపీలకు లేవన్నారు. ప్రజాసమస్యలు పట్టని బీజేపీ నేతలు ఎన్నికల సమయంలో వస్తున్నారని వారికి ప్రజలే గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటువేస్తే ఏం జరుగుతుందో ప్రజలే గమనిస్తున్నారని, ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపిస్తే ఇప్పటివరకు పత్తాలేదని గుర్తుచేశారు. నిజాంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే టీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సదస్సు జరిగింది. ఘట్ కేసర్ మున్సిపాలిటీపై గులాబీజెండా ఎగరవేస్తామని మంత్రిమల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీలోని 18 వార్డుల్లో టీఆర్ఎస్ ఘన విజయం ఖాయమన్నారు. బోడుప్పల్‌లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జై టీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తింది. మంత్రి మల్లారెడ్డి ఈ మీటింగ్ లో పాల్గొన్నారు. ఎన్నికలకు సంబంధించి క్యాడర్‌కు దిశానిర్దేశర చేశారు. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలతో సంతృప్తిగా ఉన్న ప్రజలు.. మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి టీఆర్ఎస్ ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని మల్లారెడ్డి చెప్పారు. బోడుప్పల్ పరిధిలో అన్ని రకాల సదుపాయలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మీర్పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని జి÷-లలెలగూడలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు హాజరయ్యారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాన్ని అనుసరించాలనే అంశంపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. 46 వార్డులను టీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి అద్వితీయమైన స్పందన లభించింది. పలు కాలనీలకు చెందిన జనం, టీఆర్ఎస్ క్యాడర్ తో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమావేశమయ్యారు. టీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మెతుకు ఆనంద్ తెలిపారు. టీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, వికారాబాద్ మున్సిపాలిటీపై గులాబీ జెండాను ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మున్సిపాలిటీలో ఆటో నగర్ మోటార్ యూనియన్ అసోసియేషన్.. టీఆర్ఎస్ కు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ చేపట్టింది. అనంతరం ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ను యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇల్లందు మున్సిపాలిటీపై గులాబీజెండా ఎరగడం ఖాయమని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ధీమా వ్యక్తంచేశారు.

కాశ్మీర్‌లో చొరబాటుదారుల కాల్పులు
ఇద్దరు ఆర్మీ జవాన్ల మృతి

శ్రీనగర్,జనవరి1(ఆర్ఎన్ఎ): పాకిస్థాన్ చొరబాటు దారులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు ఆర్మీ జవాన్లు అమరులయ్యారు. జమ్ముకశ్మీర్, రాజౌరీ జిల్లాలోని నౌషారా సెక్టార్ లో బుధవారం ఉదయం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో పాకిస్థాన్ అనుమానిత ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆర్మీ అధికారి ఒకరు తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ నుంచి కొందరు అనుమానిత ఉగ్రవాదులు రహస్యంగా భారత్ లోకి చొరబడి సైనికులపై దాడి చేశారు. సైనికులు అప్రమత్తమై ఉగ్రవాదులపై ఎదరు కాల్పులు జరిపారని తెలిపారు. ఈ సమయంలో కొందరు అనుమానిత ఉగ్రవాదులను గుర్తించామని, సైనికులు ఎన్‌కౌంటర్ ని కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు.

సీఎంను కలసి శుభాకాంక్షలు చెప్పిన ప్రముఖులు
పలువురిరాకతో ప్రగతిభవన్‌లో సందడి

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి భవన్‌కు వెళ్లిన వీరు కెసిఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, డీజీపీ మహేందర్ రెడ్డి, పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు, జెన్కోట్రాన్స్‌కో సీఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు తదితరులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భం గా హైస్కూల్ విద్యార్థులకు అందించే మోడల్ డిక్షనరీని సీఎం కేసీఆర్‌కు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జనార్ధన్ రెడ్డి అందజేశారు. అలాగే ఐనవోలు దేవాలయం, యాదాద్రి దేవాలయ క్యాలండర్లను సీఎం ఆవిష్కరించారు.

భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

వరంగల్ గ్రామీణం, జనవరి 1: జిల్లాలోని రేగొండ మండలం వెంకటేశ్వరపల్లిలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. భార్య కట్టుకున్న భర్త గొడ్డలితో నరికి చంపాడు. కుటుంబ కలహాలే ఇందుకు కారణంగా స్థానికులు పేర్కొన్నారు. మృతిచెందిన భార్య సుమలత, భర్త సంపతి పరకాల మండలం లక్ష్మీపురానికి చెందిన దంపతులుగా సమాచారం.

మున్సిపల్ విజయంతో 2020ని శుభారంభం చేస్తాం

■ఈ దశాబ్దం అంతా టిఆర్ఎస్‌దే
■మున్సిపల్ ఎన్నికల్లో తమ క్యాడర్ మధ్యనే తీవ్ర పోటీ
■మునిసిపల్ ఎన్నికల్లో తమ ప్రత్యర్థి కాంగ్రెస్సే
■రాష్ట్ర బిజెపికి అంత సీన్ లేదు
■సమర్థవంతంగా మున్సిపల్ చట్టం అమలు
■త్వరలోనే కెసిఆర్ అధ్యక్షతన పార్టీ సమావేశం
■సిఎంగా ఎప్పుడూ కెసిఆర్
■జగన్‌తో సత్సంబంధాలు కొనసాగుతాయ్

–మీడియాతో మంత్రి కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించి కొత్త సంవత్సరాన్ని ప్రారంభిస్తామని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్‌శాఖ మంత్రి కె. తారకరామారావు అన్నారు. సంక్రాంతి తర్వాత జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌చేసిన కేటీఆర్ పలు అంశాలపై మాట్లాడారు. కొత్త మున్సిపల్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడమే ప్రస్తుతం తమ ముందున్న లక్ష్యమని ఆయన వెల్లడించారు. 2019 తమకు బ్రహ్మాండమైన ఆరంభాన్ని ఇచ్చిందని, మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయంతో 2020ని ప్రారంభిస్తామని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని కేటీఆర్ అన్నారు. దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఈనెల మొదటివారంలోనే కేసీఆర్ అధ్యక్షతన పార్టీ సమావేశం ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తూ, దిశానిర్దేశం చేయనున్నారని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో తమ క్యాడర్ మధ్యనే తీవ్ర పోటీ ఉందని, ఇండిపెండెంట్లుగా బరిలో ఉండొద్దని బ్రతిమాలుకుంటున్నామని కేటీఆర్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్స్ చట్టం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. కొత్త మున్సిపల్ చట్టం సమర్థంగా అమలు చేయడమే తమ ముందున్న లక్ష్యమని కేటీఆర్ అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో తమ ప్రత్యర్థి కాంగ్రెస్సేనని మంత్రి చెప్పారు. కాంగ్రెస్‌కు ఎంతో చరిత్ర ఉందని, ఎన్నో ఒడిదొడుకులు చూసిందన్నారు. కాంగ్రెస్‌ను తీసిపారేయడానికి లేదని, ఒకటి, రెండు విజయాలు రాగానే తాము ఎగిరిపడటం లేదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకి అంత సీన్ లేదని వాళ్లకూ తెలుసన్నారు. తాను చిన్నప్పుడు బీజేపీ ఎలా ఉందో.. ఇప్పుడు అలాగే ఉందని తెలిపారు.

పీసీసీ చీఫ్ పదవి నుంచి ఉత్తమ్ తప్పుకోవడమనేది వాళ్ల పార్టీ వ్యవహారమని వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలను కాపాడేందుకే కాంగ్రెస్ ర్యాలీని అనుమతి ఇవ్వలేదని, పోలీసు అధికారిపై గవర్నర్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు సరికాదని కేటీఆర్ సూచించారు. కొత్త దశకంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అగ్రగామిగా ఎదుగుతుందన్నారు. 2020-30 దశకం టీఆర్ఎస్ నేతృత్వం లోని తెలంగాణ రాష్ట్రానిదే నన్నారు. ఇదే సందర్భంలో సీఎం పదవిపై మంత్రి కేటీఆర్ స్పందించారు. కేసీఆరే తమ సీఎం అని స్పష్టం చేశారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ స్పష్టత ఇచ్చాక అనుమానమెందుకని ప్రశ్నించారు. ఎంఐఎంతో స్నేహం కొనసాగుతుందని, అయితే ఎన్నికల్లో కలసి పోటీ చేయమని తెలిపారు. నిజామాబాద్ సభలో టీఆర్ఎస్ నేతలు పాల్గొన్నంత మాత్రాన.. హిందువులు వ్యతిరేకం కారని చెప్పారు. కేసీఆర్ కంటే గొప్ప హిందువు ఉన్నాడా అని మరోసారి ప్రశ్నించారు. మస్లిం పదాన్ని చేర్చితే సీఏఏకు అనుకూలంగా ఓటేస్తామని చెప్పామని, బీజేపీ తీసుకొచ్చిన బిల్లులకు గతంలో అనేకసార్లు మద్దతునిచ్చామని గుర్తుచేశారు. తకు శాశ్వత శత్రువులు.. రాజకీయ శత్రువులు లేరని తేల్చిచెప్పారు. ఎంఎంటీఎస్ ఫేజ్ 2 పనులను త్వరలో ప్రారంభి స్తామని తెలిపారు. ఓల్డ్ సిటీలో మెట్రో కచ్చితంగా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. సికింద్రాబాద్ ను పట్టించుకోవటం లేదనేది సరైంది కాదన్నారు. ఏపీ సీఎం జగన్‌తో మంచి సంబంధాలు కొనసాగు తున్నాయని మంత్రి కేటీఆర్ తెలిపారు. పొరుగు రాష్ట్రాలతో సఖ్యతగా ఉన్నాం కాబట్టే కాళేశ్వరం పూర్తయ్యిందని చెప్పారు. గోదావరి, కృష్ణాపై ఉమ్మడి ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టలేదని, ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టామని సీఎంలు కూడా చెప్పలేదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు హయాంలో కూడా ఏపీతో మంచి సంబంధాలున్నాయని కేటీఆర్ తెలిపారు.

భారీగా డ్రంకెన్ డ్రైవ్ కేసులు
తెల్లవారుజాము వరకు కొనసాగిన తనిఖీలు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): మూడు కమిషనరేట్‌ల పరిధిలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారుఝాము వరకు భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం సందర్భాలను పురస్కరించుకుని వివిధ వయస్సులవారు మద్యం సేవించి వాహనాలు పట్టుబడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 951 కేసులు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 281, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 873 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.

పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు

నూతన సంవత్సర వేడుకల్లో పోలీసులు ఓవర్ యాక్షన్ చేశారు. వేడుకల్లో భాగంగా పలువురు యువకులు తాగి పట్టుబడ్డారు. అయితే మద్యం తాగి బండి నడుపుతారా అంటూ యువకులను పోలీసులు కర్రతో చితకబాదారు. బూతులు తిడుతూ కాలితో తన్నారు. ఈ దృశ్యాలను పలువురు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారింది. మరోవైపు పోలీసుల ఓవరాక్షన్‌పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రయాన్-3 ప్రాజెక్టుకు ప్రభుత్వ ఆమోదం

గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం నలుగురు వ్యోమగాముల ఎంపిక
కొత్త సంవత్సర ప్రాజెక్టులను వివరించిన ఇస్రో చీఫ్ శివన్

బెంగళూరు,జనవరి1(ఆర్ఎన్ఎ): చంద్రయాన్-3 ప్రాజెక్టుకు ప్రభుత్వ ఆమోదం దక్కిందని ఇస్రో చైర్మన్ కే శివన్ తెలిపారు. ఆయన బెంగుళూరులో మీడియాతో మాట్లాడుతూ చంద్రయాన్-3 ప్రాజెక్టు పక్రియ కొనసాగుతోందన్నారు. రెండవ అంతరిక్ష కేంద్రం కోసం భూసేకరణ జరుగుతోందని, తమిళనాడులోని తూత్తుకుడిలో స్పేస్‌పోర్ట్ ఉంటుందని శివన్ చెప్పారు. చంద్రయాన్-2తో ఎంతో మంచి ప్రగతి సాధించామన్నారు. విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడి ఉపరితలంపై దిగలేకపోయినా.. ఆర్బిటార్ మాత్రం చురుగ్గా పనిచేస్తున్నదన్నారు. చంద్రుడి డేటాను మరో ఏడేళ్ల పాటు ఆ ఆర్బిటార్ అందివ్వనున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. ఈ ఏడాది గగన్‌యాన్ ప్రాజెక్టును కూడా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఇస్రో చేపట్టబోయే ప్రాజెక్టులను ఆయన వివరించారు. గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం వ్యోమగాముల ఎంపిక పూర్తి అయ్యిందని, భారత వైమానిక దళం నుంచి నలుగురిని ఎంపికయ్యారని, వారంతా రష్యాలో జనవరి మూడవ వారం నుంచి శిక్షణ తీసుకోనున్నట్లు చెప్పారు. శ్రీహరికోటలో పబ్లిక్ వ్యూవింగ్ గ్యాలరీని ఏర్పాటు చేశామన్నారు.

నాన్ సబ్సిడీ ఎల్‌పిజి ధరలు పెంపు-తక్షణం అమల్లోకి వచ్చిన రేట్లు

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): నాన్ సబ్సిడీ ఎల్‌పీజీ ధరలు వరుసగా ఐదో నెల కూడా పెరిగాయి. పెరిగిన ధరలు జనవరి 1 నుంచే అమల్లోకి వచ్చాయి. తాజా సవరణ ప్రకారం, ఢిల్లీలో నాన్ సబ్సిడీ ఎల్‌పీజీ సిలెండర్ రూ.19, ముంబైలో రూ.19.5 చొప్పున పెరిగినట్టు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రకటించింది. తాజా సవరణతో ఢిల్లీలో సబ్సిడీయేతర సిలెండర్ ధర రూ.714కు, ముంబైలో రూ.684కు చేరింది. గత డిసెంబర్‌లో ఇదే సిలెండర్ ధర ఢిల్లీలో రూ.695గా, ముంబైలో 665గా ఉంది. కోల్‌కతాలో సిలెండర్ ధర రూ.21.5 చొప్పున పెరిగి రూ.747కు, చెన్నైలో రూ.20 పెరిగి రూ.734కు చేరింది.

'నేటినిజం' దినపత్రిక '2020' క్యాలెండర్ ఆవిష్కరణలో డా॥ ఏనుగు నరసింహారెడ్డి, పరమాత్మ, కందుకూరి శ్రీరాములు, ఆవిష్కర్త తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ డా॥నందిని సిధారెడ్డి, బైస దేవదాసు, శ్రీమతి వీణ, శ్రీమతి మౌనిక, బైస సూరజ్, దాస్యం సేనాధిపతి, డా॥ నాళేశ్వరం శంకరం, గజెవల్లి, వాసరచెట్ల జయంతి.

కొత్త ఏడాదితో ఆలయాలకు పోటెత్తిన భక్తులు

యాదాద్రికి భారీగా తరలివచ్చిన భక్తజనం
జంటనగరాల్లో ఆలయాలకు కొత్త శోభ

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలికిన ప్రజలు దైవ దర్శనం కోసం ఆలయాలకు పోటెత్తారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆలయాలూ భక్తులతో కిటకిటలాడాయి. కుటుంబసభ్యులతో కలిసి విద్యార్థులు, యువత దైవ దర్శనం చేసుకుని కొత్త ఏడాదిలో అంతా మంచే జరగాలని ప్రార్థించారు. నూతన సంవత్సరం నేపథ్యంలో యాదాద్రిలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. స్వామివారి ధర్మ దర్శనానికి 2 గంటల సమయంలో, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతోంది. ఆలయ అధికారులు భక్తులకు లఘు దర్శనం కల్పిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా కొండపైకి వాహనాలను అనుమతించ లేదు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి స్వామివారి దర్శనానికి అనుమతి నిచ్చారు. హైదరాబాద్‌తో పాటు యాదాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామిని దర్శించుకోటానికి

భక్తులు పోటెత్తడంతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయానికి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కొత్త ఏడాది అంతా మంచే జరగాలని వేడుకున్నారు. ఫిల్మ్ నగర్ దైవ సన్నిదానంలో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. పరస్పరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా బిర్లా మందిర్‌కు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంది. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యాపారులు ఇలా వివిధ రంగాలకు చెందిన వారంతా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నగరవ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో కూడా భక్తుల రద్దీ పెరిగింది. చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో ప్రదక్షిణలు నిలిపివేసి నేరుగా దర్శనం కల్పించారు. అలాగే చిక్కడపల్లి, హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వర ఆలయాలు, డిడి కాలనీ అహోబిల నారసింహ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నాచితక ఆలయాల్లో కూడా భక్తులు పోటెత్తారు. అదే విధంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని పండితులు ఆశీర్వదించారు





బాల కథ

పరిష్కారం

(కథ)

తరగతి గదికి వెళ్లగానే పిల్లలంతా లేచి నిలబడి శుభోదయం చెప్పటంతో ఎప్పటిలా చిరునవ్వులు చిందిస్తూ ప్రతి నమస్కారమందించింది ప్రణీత టీచర్.

హాజరు తీసుకున్న ప్రణీతకు ఇవ్వాళ కూడా రాధిక రాలేదని బాగా చదివే అమ్మాయి ఎందుకు రాలేదో అనుకుంటూ రాధిక బెంచీలోని లక్ష్మిని పిలిచి అడుగుతుంది.

చెప్పాలా.. వద్దా అన్నట్టు మిగతా పిల్లల వైపు చూడటంతో ,తెలిస్తే ఇంకెవరైనా చెప్పండంటు, రాధిక బడిమానదు కదా! అనడంతో, సౌమ్య లేచి మా ఇల్లు రాధిక వాళ్ళ ఇంటి దగ్గరే మేడం అంటూ, రాధిక వాళ్ళ నాన్న బాగా తాగి వచ్చి ప్రతి రోజు గొడవ చేస్తాడు. అంతే కాదు వాళ్ళ అమ్మను కొడతాడు అడ్డుకోపోతే రాధికను , వాళ్ళన్నయ్య వినయ్ ను కూడా కొడతాడంటుంది సౌమ్య . ఐతే ఇవ్వాళ వినయ్ కూడా స్కూల్కు రాలేదా అనటంతో, రాలేదు మేడమంటూ రాత్రి గొడవైంది తర్వాత అందరూ పడుకున్నారు . ఎప్పుడు నిద్ర పోయారో కానీ పొద్దున లేచే వరకు వాళ్ళమ్మ ఇంట్లో లేదని వెతుకుతున్నారు .ఒకవేళ వాళ్ళ అమ్మమ్మవాళ్ళ ఇంటికి వెళ్ళిందేమోనని వినయ్ ఊరికి వెళ్ళిండు .రాధిక ఊర్లోనే చుట్టాలందరి దగ్గరికి వెళ్లి అడుగుతోంది .స్కూల్ టైం అయ్యే వరకు మేమంతా అక్కడే ఉండి వచ్చామంటు చెప్పడంతో అప్రయత్నంగా వస్తున్న కన్నీటిని తుడుచుకుంటు మద్యం తో కుటుంబాలు నాశనమవు తున్నాయనుకుంటూ , క్లాస్ లీడర్ ను క్లాసు చూసుకొమ్మని పిల్లలు ఏమి చదువు కోవాలో చెప్పి హెడ్మాస్టర్ దగ్గరికి వెళుతుంది ప్రణీత టీచర్ .

వినయ్ ,రాధిక బాగా చదవడమే కాదు పాఠశాలలో జరిగే అన్ని ప్రోగ్రాంలలో ముందుంటారు కనుక ప్రణీతటీచర్ చెప్పిన మాటలు వినగానే హెడ్మాస్టర్ బాధపడుతూ రాధిక వాళ్ళ ఇంటికి వెళ్దాం పద అంటూ వెళ్తారు .తన ప్రియమైన ఉపాధ్యాయులను చూడగానే ఆపుకోలేని దుఃఖంతో ఏడుస్తున్న రాధికను అమ్మలా అక్కున చేర్చుకుంటుంది ప్రణీత.

భయపడవద్దు అంటూ అమ్మ వస్తుందని , అందరం వెళ్లి వెతుకుదామని ధైర్య వచనాలు చెప్పి , ఇంకా మందు దిగక పడుకొని పొర్లుతున్న వాళ్ళ నాన్ననుచూస్తూ ,మీ నాన్నతో తరువాత మాట్లాడదాము త్వరగా తయారై పాఠశాలకు రమ్మని తోడు కొరకు సౌమ్యవు పంపిస్తోంది ప్రణీత టీచర్ రాత్రి గొడవతో ఏమీ తినకుండా ఉంటారన్న ఆలోచనతో తను తెచ్చుకున్న బాక్సుతినమనడంతో, నేను మధ్యాహ్నం తింటానంటుంది రాధిక . నువ్వు తినమంటూ అమ్మలా ఆదరించిన టిచర్ ను కతజ్ఞతగా చుస్తుంది రాధిక. లంచ్ లో స్కూలులోని అన్నం తింటానంటుంటే కారే కన్నీటిని తుడుచుకుంటూ, భోజనం చేసి క్లాసుకు వెళ్తుంది రాధిక దాదాపు సగం మంది పిల్లలు ఇలాంటి బాధలు పడుతున్నారనుకుంటూ లంచ్ అవర్లో కలుసుకున్న ఉపాధ్యాయులందరు దీనికి పరిష్కారం వెతకాలి అనుకుంటారు .

ప్రజాప్రతినిధుల సహకారం తో వారానికి ఒకరోజు పిల్లలతో ర్యాలీ లు తీస్తూ ధూమపానం, మద్యపానం వల్ల జరిగే నష్టాలను, అనారోగ్యాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజలందరి భాగస్వామ్యంలో మద్య నిషేధ గ్రామంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనను విద్యార్థులకు చెప్పడంతో అందరూ సంతోషిస్తారు.

అమ్మను తీసుకొని అన్నయ్య రావాలనుకుంటూ బాధను దిగమింగిన రాధిక , లక్ష్మి, సౌమ్య ఇతర విద్యార్థులందరూ ఇక తమ బాధలు తీరుతాయి ఈ విధంగానైనా మద్యం దుకాణాలు మూత పడితే తమ కుటుంబాలు బాగుపడతాయను కుంటూ ఉపాధ్యాయులందరికీ, మరీ ముఖ్యంగా ప్రణీత టీచర్ కు కృతజ్ఞతలు తెలియజేసి మరునాడు తీసే ర్యాలికి సన్నద్ధమవుతున్నారు విద్యార్థులంతా.

– డా॥బందారి సుజాత
9959771228

తెలుగు వర్ణమాల

"అఆ" లు దిద్దుతాము
అందమైన తెలుగు నేర్చుకుందాము.
"ఇఈ"లు దిద్దుదాము
ఇంట్లో.. బడిలో చదువు నేర్చుకుందాము.
"ఉఊ"లు దిద్దుదాము
ఊరూరుకు చదువు చెప్పుదాము.
"ఎఏఐ"లు దిద్దుదాము...ఎక్కడైనా చదువుకుందాము.
"ఒఓఔ"లు దిద్దుదాము..ఒఓ అంటూ చదువుకుందాము.
"అం ఆః"లు దిద్దుదాం
అమ్మనాన గురువులను దేవుళ్లా కొలుద్దాము.
"కఖ"లు దిద్దుదాం
కష్టాలు పోగొట్టుకుందాము.
"గఘ"లు దిద్దుదాం
గణగణ గంటలా చదువుదాము.
"చఛ"లు దిద్దుదాం చకచక అందంగా రాద్దాము.
"జఝ"లు దిద్దుదాం
జగతికి వెలుగులమవుదాము.
"పఫ"లు దిద్దుదాం..ప్రకృతిని కాపాడుకుందాము.
"బభ"లు దిద్దుదాం
భయం లేకుండా జీవిద్దాము.
"మయర"లు దిద్దుదాం
మంచి పౌరులమై మెలుగుదాము.
"వశషసహ"లు దిద్దుదాం
సంతోషాలతో సంబరాలు జరుపుకుందాము
"ళ,క్ష,ఱ"లు దిద్దుదాం
అక్షరాస్యతను పెంచుదాము.
"ఞ,ఙ,న"లు దిద్దుదాం
విజ్ఞానులమై జీవిద్దాము.

–మియాపురం శ్రీనివాస్ పూడూర్

బాల సాహిత్య వేదిక జక్కాపూర్ బడి

పాఠశాల అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితమైన వేదిక కాదని, విద్యార్థులను మార్కులు ,గ్రేడులు, ర్యాంకుల కోసం మరబొమ్మలను తయారుచేసే పరిశ్రమ కూడా ఎంత మాత్రం కాదు. బాలలలో అన్వేషణ, చర్చ,నైతిక విచక్షణ జ్ఞానం లాంటి అంశాలను పెంపొందించడానికి సాహిత్యం ఉపయోగపడుతుందనే భావనతో విద్యార్థుల దృష్టి బాల్యం నుండే రచనా వ్యాసంగం వైపు ఆకర్షింపచేయడం అవసరం. ఇది విద్యలో రాణించడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

సిద్దిపేట జిల్లా నారాయణ రావుపేట మండలం లో నున్న జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల సాహిత్యానికి విశేష కృషి చేస్తూ అందరిని ఆలోచింపచేస్తున్నది. ఇక్కడి విద్యార్థుల రచనలు బాల సాహితీవేత్తల చేత మరియు ఉభయ రాష్ట్రాలలో ని ప్రముఖ సాహితీవేత్తల నుండి ప్రశంసలు పొందినవి. సంవత్సర కాల వ్యవధిలో జక్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్రాసిన 53 కవితలు నేటి నిజం పత్రికలో ప్రచురించబడినవి. ఈ కవితలతో త్వరలో పుస్తకం రానున్నది.

బాలల దినోత్సవం 2019 సందర్భంగా ఈనాడు హాయ్ బుజ్జి, తెలుగు వెలుగు సంయుక్తంగా నిర్వహించిన వీడియో రికార్డింగ్ సాహిత్య పోటీలలో పదవ తరగతి విద్యార్థిని శ్రావణి రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించినది. అత్యంత ప్రతిభతో మంచి అభినయాన్ని ప్రదర్శించి కథ చెప్పిన విదానం ఎందరో పట్టణ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడి ప్రభుత్వ గ్రామీణ పాఠశాలకు బహుమతి వచ్చేలా చేసింది.

2018 అక్టోబర్లో మంచి పుస్తకము ప్రచురణ సంస్థ నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీ లో పదవతరగతి విద్యార్థులు 6 గురు విద్యార్థులు పవన్ కుమార్,నవనీత్, వినయ్,రాజు, అరవింద్, దిలీప్లు 500 రూపాయల చొప్పున నగదు బహుమతి గెలుచుకున్నారు. వీరు వ్రాసిన కథలు "తీయని పలకరింపు " తెలంగాణ బడి పిల్లల కథలు పుస్తకం లో ప్రచురించబడినవి. పిల్లలలోకం పత్రిక నిర్వహించిన పిల్లలు చెప్పిన కథలు లో 6వ తరగతి విద్యార్థి కె.నికిత కథ చెప్పి 200 రూపాయల నగదు బహుమతి గెలుచుకుంది.

తెలంగాణ భాషా సాంస్కృతిక సంస్థ పదవ తరగతి విద్యార్థులు పల్లె పవన్ కుమార్ కి సాహిత్యం లో ,కొబ్బరి చెట్టు,అభినవ్ కు చిత్రలేఖనం లో "బాలతేజ" పురస్కారములను 2019 మే 16న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రదానం చేసింది.

2019 మార్చ్ 29న హిందీ ఉపాధ్యాయులు బైతి దుర్గయ్య సంపాదకత్వంలో 30 మంది విద్యార్థులు వ్రాసిన "జక్కాపూర్ బడి పిల్లల కథలు" పుస్తకానికి రెండు రాష్ట్రాలలో విశేష ఆదరణ లభించింది. అమెరికాలో కూడా మంచి గుర్తింపు సంపాదించింది. మొత్తం 500 ప్రతులలో 350 ప్రతులు కొనుగోలు జరిగి,నాలుగు నెలల్లోనే 1000 ప్రతులతో రెండవ ముద్రణ జరిగింది. ఇది బాల సాహిత్య చరిత్రలోనే అరుదైన విషయంగా చెప్పవచ్చును. రెండవ ముద్రణ యొక్క 800 పుస్తకాలను విద్యావేత్తలు, ఉపాధ్యాయులు కొనుగోలు చేసి పాఠశాలలకు బహుకరణ చేయడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వ్రాసిన ఈ పుస్తకము అమెరికాలోని ప్రవాస భారతీయులను విశేషంగా ప్రభావితం చేసింది. మొసర్ల మాధవరెడ్డి అనే ఎన్నారై స్వయంగా వచ్చి బాల కథకులను సత్కరించారు కూడా. మూడవ ముద్రణ కోసం కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఇక్కడి విద్యార్థుల సాహిత్య అభిలాషను గుర్తించిన దక్కన్ ల్యాండ్ సంపాదకులు మణికొండ వేదకుమార్ గారు ప్రతి నెలా నిర్వహించే బాలచెలిమి ముచ్చట్లు కార్యక్రమాన్ని సెప్టెంబర్2019 మాసంలో జక్కాపూర్ బాల కథకులతో నిర్వహించి పాఠశాల ఖ్యాతిని పెంచారు.

కథలు,కవితలే కాకుండా వీరు వ్రాసిన గేయాలు వివిధ సంకలన పుస్తకాలలో, పత్రికలలో ప్రచురించబడి మెప్పు పొందినవి. 238 మంది చదువుచున్న బాలల్లో సుమారు వంద మందికి పైగా రచనా వ్యాసంగం లో ప్రవేశం కలిగియున్నారు.

సాహిత్య అభిరుచి చదువుకు ఉపయోగపడుతుం దని ఇక్కడి విద్యార్థులు నిరూపించారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 10 గ్రేడు పాయింట్లు పొందిన విద్యార్థులు ఇద్దరిలో ఒకరు బాల కథకుడు కాగా మరొకరు బాల కవయిత్రి. పోటీ పరీక్షల లో ఇక్కడి విద్యార్థులు సాధించిన విజయాలకు వారిలో అంతర్లీనంగా యున్న సాహిత్య అభిరుచి, సృజనాత్మక ఆలోచన అని బలంగా నమ్ముతున్నారు.

విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా బాల్యం నుండే సాహిత్యాభిలాశ వారిలో కల్పిస్తే, రేపటి తరానికి మంచి చేసినవారమవు తాము. ఒక సారి ఆలోచించండి.

– వేల్పుల రాజు
ఉపాధ్యాయులు
9701933704

ఎన్నాళ్లైనా

ఏది చెట్టు
ఏది ఫలం
ఏది ప్రతిఫలం
ఇది నిష్ఫలమేగా

సింగనపల్లిలో
ఫలాల చౌర్యం
బక్కోడి ఆకలో
తినాలనే ఆశో

పెత్తందారీ
పెత్తనం
గ్రామ పంచాయితీ
కార్యాలయ వేదిక
ఒళ్ళంతా పొట్టు పొట్టు
అయినా విడవని ప్రాణం
ఉరిమిన కళ్ళు
దూలానికి వేలాడిన బక్కోడు

శాంతించిన కామందు
రోదించిన బక్కోడి బలగం
న్యాయమా అన్యాయమా
తేల్చేదెవడు?
ప్రాణం తేలేని ఎక్స్‌గ్రేషియా
విదిలించే రాజ్యం

హంతకుడు మామిడితోటలో
సేద తీరుతాడు

రాజ్యం మారదు
దాని దిశ మారదు
దేశ మారని
బక్కోళ్ళ బతుకు చిత్రం
మతం కాని మతంలో
బక్కోళ్ళ స్థానం అదే

ఎక్కడ మార్పు
నువ్వు
రాజ్య త్రిభుజంలో కింద
బలం నీది
రాజ్యం
వాడి కనుసన్నలలో
ఎన్నాళ్లైనా ఇంతేనేమో!?

(ఇటీవల జరిగిన సంఘటనకు స్పందించి)

–గిరిప్రసాద్ చెలమల్లు
సెల్: 9493388201

స్కూల్ డేస్

మరపురాని సన్నివేశాలు
మైమరిపించే జ్ఞాపకాలు
స్నేహం అనే హృదయాలు
గుండె నిండా సంతోషాలు
చిన్ని చిన్ని అడుగులతో
మొదటి పరిచయం స్నేహితులతో
జీవితాన్ని నేర్పిన గురువులు
మార్గాన్ని చూపిన చదువులు
ప్రాణం ఇచ్చిన తీరని రుణంతో
విడిచి వెళ్ళలేక పోతున్నాం గురువులతో
ఇక సెలవు తీసుకుంటున్నా
ఈ చివరి మాట చెబుతున్నా
స్కూల్ డేస్ జ్ఞాపకాలు
మరవాలంటే బాధగా
మరిస్తే చేదుగా..

–రాగాటి మేఘన
జక్కాపూర్
(సిద్దిపేట)

వృత్తికే వన్నె తెద్దాం..

వర్ణాలు నాలుగు వృత్తులనేకం
కాకిపిల్ల కాకికి ముద్దు
ఎవరి పని వారికి ముద్దు
పనిలోనే భగవంతుని చూద్దాం!!

అవయవాలు దేనిపని అది సవ్యంగా చేస్తేనే
శరీరం అందంగా పుష్టిగా నలుగురికి
ఉపయోగపడే విధంగా ఉంటుంది!!

కొద్దిగా జబ్బు చేసినా శరీరానికే నష్టం
బాగా లేని భాగాన్ని తీసేసి
శరీరాన్ని బాగు చేసే వైద్యుడు నారాయణుడే!!

పక్కతోవ పట్టే చీడ పురుగులను శిక్షించి
సమాజాన్ని బాగు చేసే రక్షకుభటులు ఆదర్శం!!

భవిష్యత్ తరాన్ని నిర్మించి జాతికి పునరంకితమై
వృత్తి ధర్మాన్ని పోషించే
గురుతరమైన గురువు బాధ్యత అమోఘం!!

కడుపునింపే కర్షకుడు
చెమటోడ్చే కార్మికుడు
మానాన్ని కాపాడే నేతన్న
అన్ని వృత్తుల సమాహారం!!

ఆట పాట మాట నేత దూత
అందరు కలిస్తేనే సమాజం
ఎవరి ప్రత్యేకత వారిదే
ఎవరి పనితనం వారిదే
ఏదీ లేక బ్రతుకే లేదు!!

ప్రేమ ఏకాగ్రత నైపుణ్యం అనుభవం అనే
నాలుగు స్తంభాల పునాది మీదే
దేశాభ్యుదయ భవనం ఎంత ఎత్తైనా లేస్తుంది!!

వృత్తి ధర్మాన్ని పాటిద్దాం
వృత్తికే వన్నె తెద్దాం!!

–డా.చీదెళ్ళ సీతాలక్ష్మి
9490367383

కవిత్వంలో సమాజం ప్రతిబింబించాలి

–జె.సి.జి.వి శ్యాం ప్రసాద్ లాల్

కవిత్వంలో సమాజం ప్రతిబింబింప చేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి జీ.వి.శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.తేది 22-12-2019న, ఆదివారం నాడు ఉదయం స్థానిక భగవతి ఉన్నత పాఠశాలలో ఉదయ సాహితీ కరీంనగర్ ఆధ్వర్యంలో జరిగిన కవయిత్రి జయంతి సుధాకర్ రచించిన"సుధాక్షరాలు" కవితా దయసాహితి అధ్యక్షులు డా.వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ కవి విమర్శకులు దాస్యం సేనాధిపతి మాట్లాడుతూ "జయంతి కవిత్వంలో మనకబారుతున్న మానవ సంబంధాలకు మెరుగులు అద్దేందుకు తమ భావాలను అందంగా ప్రకటించారని ప్రశంసించారు. "సుధాక్షరాలు"లో రెడ్డి పుస్తక పరిచయం చేస్తూ కవిత్వంలో ఎక్కడో ఒకచోట ఒక వాక్యంతో కవిత్వాన్ని అసక్తికరంగా మలిచారని,అన్ని కవితలు అభినందించదగినవిగా ఉన్నాయన్నారు. రచయిత్రి జయంతి సుధాకర్ మాట్లాడుతూ "నా భావోద్వేగాలు సంపుటి ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమకాలీన సంఘటనలు కవులకు కవితా వస్తువులు కావాలని కోరారు. సామాజిక చైతన్యంలో కవుల పాత్ర కీలకం కనుక సామాజిక రుగ్మతలకు కవిత్వం దోహదపడాలని సూచించారు.కవయిత్రి జయంతి సుధాకర్ చక్కని భావుకతతో చిక్కని కవిత్వాన్ని పండించారని అభినందించారు.వర్ధమాన కవులను ప్రోత్సహిస్తూ మంచి పుస్తకాలను భవాని ప్రచురణలు సంస్థ ద్వారా వెలువరిస్తున్న డా.వైరాగ్యం ప్రభాకర్ సాహితీసేవలను ప్రశంసించారు.ఉ జీవం,జీవితం ఉందని పేర్కొన్నారు. మరో విశిష్ట అతిథి యస్.ఆర్.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ డా.కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ"జయంతి కవిత్వం జనచైతన్యం కోసం ఉపయోగపడగలదని అలతి అలతి పదాలతోనే అర్థవంతమైన భావాలనందించారని "పేర్కొన్నారు. జయశంకర్ సారస్వత పరిషత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య జయంతి కవిత్వంపై ఆశువుగా పద్యాన్ని చదివి సభికులను అలరించారు. విశ్రాంత ప్రధానాచార్యులు అన్నాడి గజేందర్ మానసిక సంఘర్షణలు,అనుభూతులకు ఇచ్చిన అక్షర రూపాలే సుధాక్షరాలు" అంటూ తన స్పందనను తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి బి.యన్. ఆర్.శర్మ,జయపాల్ రెడ్డి,వెగ్గళం ఉషశ్రీ,కనకం శ్రీనివాస్, నూజెట్టి రవీంద్రనాథ్,కుమారస్వామి,కె.యస్.అనంతాచార్య, శ్రీమతి గాయత్రి,తాటి కిషన్ రావు, జయప్రద గౌతమి,కట్ట సత్యనారాయణ,ఆరెల్లి రామస్వామి గూడూరు మల్లా ండ్డి,రాజెశం, సాహితి,సాత్విక తదితరులు పాల్గొన్నారు.

మాటల పర్వం

మనిషిలోని మాట
మనిషిలోని భావం
ఒక జుగల్ బంధీ– అవుతున్నప్పుడు!
అర్థాలు–అర్థంలోని పరమార్థాలు
విచ్చుకుంటున్న మొగ్గలల్లే– వెలుతురును చూశాక

మౌనం వీడిన క్షణం
కదిలిన శబ్దమై.. పలికిన స్వరమౌతుంది
ఒక అలలాగ.. నిప్పుసెగలాగ
ఒక కళలాగా.. నీడనిచ్చే చెట్టులాగ
మాటలు–
ఆకాశం గీస్తున్న దృశ్యాల్ని
ఋతువులు నేర్చిన.. సంగతుల్ని
స్వగతాలను.. సందర్భాలను హత్తుకొని
దూరంగా జరుగుతున్న..జ్ఞాపకాలు
మూడుకాలాల.. సంగీతాలు.. కనపడని మర్మాలు
పల్లవించిన నేల మీద
మొలకెత్తిన.. సందేశాలను
సంకేతాలుగా అందుకుంటాయి!!

కురిసే మబ్బుల్లాగ
మెరిసే మెరుపుల్లాగ
గువ్వ రెక్కలల్లార్చినట్లు
అవ్వ బోసినవ్వులతో చూసినట్లు
మాటలు–
కలల, అలలుగా కదులుతాయి
నురగ, తెరగలుగా పరిచయమవుతాయి
కొన్ని.. హృదయాలు
మరికొన్ని.. బంధాలు
పూలతీగలాగ.. అల్లుకుని
దొరొకిన.. నీటి చెలమలాగ
అందిన.. కొత్త కావ్యమధురిమలాగ
మాట.. నా ముందు వెలిగే
మనసు.. దీపమైయింది!

ఆకు పచ్చని వెన్నెలలాగ
అడవిలో రేలపాటలాగ
మైగిన.. గుండె చప్పుడులాగ
కదిలిన.. ఉద్యమ స్ఫూర్తిలాగ
మాట.. ఇప్పుడు.. సాగిపోయే కాలంలో..
ఆగిపోని ప్రగతి పర్వంలా
ఆత్మ విశ్వాసమైంది..
ఆయుధమయింది!

– బి. గోవర్ధన రావు
సెల్: 9441968930

కర్తవ్యం-కృషి

ఆకాశంలో హరివిల్లు అందుకోవాలనే ఆలోచన
ప్రతిక్షణం మబ్బుల గుంపులో తేలిపోవాలనే ఊహ
ఉదయించే భానుని కిరణాలు
దోసిలిలో పట్టాలని తపన
చల్లని మలయ మారుతాన్ని
బంధించాలనే ప్రయత్నం
వెన్నెల వెలుగును చేరాలనే తాపత్రయం
పగ్గాలు లేని కోరికలు
పరిమితిలేని ఆశలు
సాధించాలనే సంకల్పం ఉన్నా
ప్రథమంగా మామూలు జీవిత గమనానికి
శ్రీకారం చుట్టాలి
శక్త్యాను సారంగా సంఘంలో, దేశంలో
జరిగే అరాచకాలను రూపుమాపి
అత్యాచారాల నుండి అబలను,
చిన్నారులనురక్షక భటులై కాపాడి
మానవత్వానికే వన్నెలు చిందాలి
కుటుంబ శాంతి భద్రతలను,
దేశ గౌరవాన్ని కాపాడాలి
బాలల భవిత బంగారు బాటగా చేయాలి.

– వై.సుగుణాదేవి
సెల్:9010480955

ఆనందమే జీవిత మకరందం

బిరువు బాధ్యతల కావడి ఎత్తుకొని
శ్రమ చక్రం కింద నలుగుతూ వడలి
వెతల చీకట్లను మోస్తున్న మనసు
కకా వికలమైవిసిగి వేసారి పోయి
అసహనం నీలో చేరితే

తన చల్లని చిరునవ్వుల మెరుపుతో
మరుపును మత్తుగా చల్లే వెన్నెలై
కర స్పర్శతో ప్రశాంతతను లాలనగా పులిమి
నాజూకు కనురెప్పలకు మైకపు నిద్ర నేర్పి
తీయటి కునుకును బహుమతిగా ఇస్తూ
మరుసటి పొద్దుకు ఉత్సాహ ఊపిరూదేనేర్పరి
నా అన్న ఒంటరి ఊసే మరచి
మనం అనే అనురాగ కావ్యమై
ప్రేమ పలవరింతల జల్లు కురిపిస్తుంటే
ఆమె సరసన నడుస్తూ తడుస్తూ తరిస్తూ
ఆమె కన్నుల్లో నీవుకంటి పాపవై
నీ హృదయంలో ఆమె సర్వస్వమై
అంతులేని ఆ ప్రేమ సంద్రంలో
నూరేళ్లు తృప్తిగా ఈదడమే ఆనందం
ఆనందమే జీవిత పరమానందం.

–అరుణ కీర్తిపతాక
9395147443

"డిస్ మాంటేలింగ్ జమ్మూకశ్మీర్" పుస్తక ఆవిష్కరణ

ప్రకాశ్‌కారత్, ఫ్రెజ్ ముస్తఫా, సీతారాం ఏచూరి లాంటి పెద్దలు రాసిన పుస్తకాన్ని సీతారాం ఏచూరి బుక్ ఫెయిర్‌లో డిసెంబర్ 27న సి. రాఘవాచారి వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెల్లూరు నర్సింహారావు మాట్లాడుతూ కశ్మీర్ విషయంపై స్పందించి, వివిధ అంశాలతో ఈ పుస్తకం సంకలనం చేయబడిందన్నారు. సీతారాం ఏచూరి మాట్లాడుతూ ఆర్టికల్ 370, 35ఏ రద్దు చేయడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వినయ్‌కుమార్, కందిమళ్ల ప్రతాపరెడ్డి, నెల్లూరి నర్సింహారావు,డీజీ నర్సింహారావు, రాములు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
గురువారం 2-1-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 హైదరాబాద్ 3

నమ్మలేని నిజాలు

మన ఋక్కులు
చతురంగ బలాలు
నాల్గు మరెన్నో
పొట్ట బానెడు
బడ్జెట్టులో వేలెడు
లోహ విహంగం
దొరకు కిక్కు
ధరలకు రెక్కలు
పేదకు చేటు

కల్లోల సంద్రం
అలల మూగ రొద
తుపాను చట్టం
కొత్త జాతులు
శాస్త్రజ్ఞుల సృజన
పాతాళ రోత

– రేడియమ్
9291527757

శ్రీనిజాయి

భిన్నకుల మత జాతియే
ఇదే మన వారసత్వం!
ఒకే జండా దేశమే
అదే మన పౌరసత్వం!
××
పాతది పరుగై పరుగై
వెళ్లెను కనుమరుగై!
కొత్తది ఇరవై ఇరవై
వచ్చెను ఇనుమెరుగై !
(కొత్త సవత్సరం 2020
శుభాకాంక్షలతో)

– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

కవిత్వ రచన సులువు కాదు

కవిత్వ రచన సులువు కాదని తెలంగాణ ప్రెస్ అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. కళానిలయం ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత వేదికపై శుక్రవారం తెలుగు తిరుమలేష్ రచించిన "అక్షరాస్త్రం" కవితా సంపుటి పరిచయ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా అల్లం నారాయణ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో కవిత్వం, పాట సమాజాన్ని జాగృతం చేశాయనీ, సామాజిక స్పృహ, ఉద్యమ స్ఫూర్తి గుండెనిండా నింపుకున్న కవి తిరుమలేష్ తన అక్షరాస్త్రంలో అనేక సామాజిక అంశాలతో పాటు తల్లిదండ్రుల గురించి గొప్ప కవితలు రాశారని అన్నారు. కవిత్వం రాయడం అంత సులువు కాదని అది భావోద్వేగమైనదని సామాజిక చింతనతో పాటు శబ్దం, వస్తువు ముఖ్యమన్నారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లం నారాయణ కవితా సంపుటి ఆవిష్కరించి కవిని సత్కరించారు. సభలో పాల్గొన్న ప్రముఖ కవి డా॥ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ.. అమ్మ ఔన్నత్యాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని, మానవ మనస్తత్వాలను, మహనీయుల త్యాగాలను, మనిషి బలహీనతలను శ్రామికుల చెమట విలువను కవిత్వీకరించారన్నారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి, డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ తిరుమలేష్ సాహిత్యం చుట్టూ పోరాడుతున్న కవి ఆయన కవిత్వంలో మూల కణాలువున్నాయన్నారు. ఎన్‌బీటీ సంపాదకులు డా॥ పత్తిపాక మోహన్, బైస దేవదాసు, ఎం. షాబుద్దీన్, దాస్యం సేనాధిపతి, డి. స్వర్ణరెడ్డి, మహంకాళి శ్రీనివాసులు, కవి తెలుగు తిరుమలేష్, ఎ.సురేందర్ ఎ. పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

'అక్షరాస్త్రం' కవితా సంపుటి ఆవిష్కరణలో వి. పుష్పలత, మహంకాళి శ్రీనివాసులు, ఎం. షాబుద్దీన్, డా॥ నాళేశ్వరం శంకరం, బైస దేవదాసు, ఆవిష్కర్త అల్లం నారాయణ, డా॥ ఏనుగు నరసింహారెడ్డి, కవి తెలుగు తిరుమలేష్, డా॥ పత్తిపాక మోహన్, దాస్యం సేనాధిపతి, డి. స్వర్ణరెడ్డి, ఎ. సురేందర్

ఆశల పల్లకి-2020

ఆత్మప్రదక్షిణతో అవిశ్రాంత భూమాత..
పగలు రాత్రులను పరిచయం చేయ
భానుడి చుట్టు ధరణి భ్రమణమేగా..
బు?తురాగవత్సరాల్ని వర్షించి దీవించు
పాతకొత్తల పరమాద్భుత సంధికాలమే
లోకమంతా వేడుకల్లో మునిగితేలు !

ఆశలు ఆవిరైన గత గురుతులతో..
గుండె చెరువు కాక పూర్వమే
గత అరిష్టాల్ని ఆవిరి చేస్తూ
నిత్య నవ్యతకు నాంది పలికి
ట్వంటీ-20 క్రికెట్ అబ్బుర ఆటలా
2020 ఆశల పల్లకి ఆత్రంగా
సత్వర విజయాలు మోసుకు రావాలె !

365 దబ్బాల 2020 రైలు ప్రయాణంలో
ప్రతి దబ్బా అష్టఐశ్వర్య మూటల్ని తోడ్కొని
యువతకు కొలువుల నవ్వుల్ని పూయించి
ఆడబిడ్డలకు అభేద్య రక్షక కవచం నిర్మించి
ఆకలిని ఆదాయఆయుధంతో ఓడించి
బతుకు వెతలను ధైర్యంతో అదిగమించి
బంగారు బాటలు వేసే భాగ్యప్రదాతగా
సిరుల సింగిడి మది ముంగిట నిలిపి
హ్యాపీ న్యూఇయర్ హాయగా గడవాలె !

– డా॥ బుర్ర మధుసూదన్‌రెడ్డి
9949700037

తెలంగాణకు కవులే.. జీవనదులు

అల్లం నారాయణను సత్కరిస్తున్న డా॥నాళేశ్వరం శంకరం, డా॥ ఏనుగు నర్సింహారెడ్డి తదితరులు.

తెలంగాణ రాష్ట్రానికి కవులే జీవనదులు అని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం బుక్ ఫెయిర్‌లోని నోముల సత్యనారాయణ వేదికపై సాహిత్య సమాలోచనలో భాగంగా జరిగిన కవి సమ్మేళనానికి అల్లం నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో కవులు, రచయితల పాత్ర మరువలేనిదన్నారు. డాక్టర్ నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ, హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో కవి సమ్మేళనం నిర్వహించడమంటే అక్షరాలకు, పుస్తకాలకు కవులకు ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలియజేయడమేనన్నారు. ఈ సమ్మేళనంలో అమ్మంగి వేణుగోపాల్, సిద్ధార్థ, శివకుమార్, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, యాకూబ్, పరమాత్మ, ఏనుగు నర్సింహారెడ్డి, శిలాలోలిత, జూపాక సుభద్ర, సీహెచ్ ఉషారాణి, హరగోపాల్, స్కైబాబా, తంగిరాల చక్రవర్తి, కాంచనపల్లి, సుంకర రమేశ్, రాపోలు సుదర్శన్, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్, అనంతోజు మోహన్‌కృష్ణ, ఖయ్యూం పాష, కందుకూరి శ్రీరాములు, సంపత్‌కుమార్, సుతారపు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక సమీక్ష

జీవితపు ఒడుపు చెప్పిన "మూల మలుపు"

అరువది నాలుగు కళలందు లలిత కళలు ముఖ్యమైనవి. కళయనగా సౌందర్యం. వీటిలో – 'లలిత కళలు' ఐదు. అవి శిల్పం, చిత్రలేఖనం, నాట్యం, గానం, కవిత్వం.. కవిత్వం ఆచంద్రార్కం" నిలిచి ఉంటుంది



శిల్పం, చిత్రలేఖనం, నాట్యం వీటిని చూస్తున్నంత సేపు మాత్రమే మనం ఆనందాన్ని అనుభవించగలం. అలాకాక కవిత్వాన్ని చదివిన్నప్పుడు మాత్రమే కాక గుర్తుచేసుకొన్నప్పుడల్లా ఆనందం కలుగుతుంది. కవిత్వం ఆచంద్రార్కం అన్నారు. కవులు కావ్యాలు రచించి పోయినా వారి కవిత్వం మిగిలి ఉంది. ఆ జ్ఞానం మనకు అందుతూనే వుంది. కవితా శక్తిని మించిన శక్తి మరొకటి లేదు. అందుకే భర్తృహరి "సుకవితా యద్యస్తి రాజ్యేనకిం" అన్నారు. కవులు పోయినా వారి కావ్యాలు ద్వారా జ్ఞానాన్ని, ఆనందాన్ని మానవ జీవిత పరిణామాన్ని తెలుసుకొంటూ మనల్ని మనం నిరంతర అభివృద్ధి పరుచుకొంటున్నాం. కవిత్వం ఆలోచనామృతం.

సాహిత్యం మానసికోల్లాసాన్ని అందించడమే కాకుండా సమాజానికి అద్దం పడుతుంది. దేశ కాలమాన పరిస్థితులను ప్రతిబింబిస్తుంది. సాహిత్యం లోని ఏ ప్రక్రియ అయినా సరే...! అందుకే సాహిత్యం సమాజానికి ప్రతిబింబం అన్నారు.

ప్రతి మనిషిలోని వేనవేల సంఘర్షణల ప్రతిచర్యలు వివిధ రూపాలుగా బయటపడుతుంటాయి. అందులో కవిత్వీకరించడం ఒకటి. కవి కష్టం లో కష్టంగా సుఖంలో నిండుగా సమసమాజపు అన్ని వర్గాల సంఘర్షణలో ఒకడిగా ఉన్నట్టయితే.... అన్ని మూలలను చూసినవాడయితే. భాషకూడా తోడయితే.. అందులో ధైర్యం, శౌర్యం నింపితే... జనసామాన్యానికి చేర్చితే.. ప్రతి గుండె తడిలో తడిస్తే.. వాళ్ళ ఆలోచనల్లో తానమాడగలిగితే.. అది ప్రజా కవిత్వమై, దుర్మార్గపు మరకలను కడిగే యాసిడ్ అయితది. నిద్రాణమైన సోమరి మత్తును చీల్చే మలయమారుతమైతది అదే వెరసి డా॥ ఏనుగు నరసింహారెడ్డి గారి మూల మలుపు అయితది !!

తెలుగు సాహిత్య లోకానికి ఏనుగు నరసింహారెడ్డి చిరపరిచితుడు. కల్లోనికుంటలో జన్మించి, అనివార్యంగా చిట్యాలకు వలస వచ్చారు. రైతు కుటుంబం నుండి వచ్చారు కష్టాలు చవి చూసారు.. పత్రికల్లో వివిధ రచనల ద్వారా ఆయన ఎక్కువ మంది పాఠకుల్ని చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల లో పని చేసిన ఈయన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్. ప్రస్తుతం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా పని చేస్తున్నారు.

2017 డిసెంబర్ 15 నుంచి 19 వరకు హైద్రాబాద్ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకరు. 62 అద్భుతమైన నిజజీవన వాస్తవిక తునుకల సమాహారం మూలమలుపు. ఎం. రఘునందన్ రావు గారికి అంకితం ఇచ్చారు. ప్రజలపక్షం ఈ కవిత్వం. "మూల మలుపు దగ్గర ఒడుపు చెప్పిన" అంటారు నరసింహారెడ్డి గారు తన మాటలో.... ఈ ఒడుపు ఒక పొద్దుపొడుపు. మానవ జీవన సంఘర్షణల విడుపు. కడుపులోన కదిలే సద్దికుడుపు. గుండెను కదిల్చే కుడుపు.

మూలమలుపులో నాకు అర్థమైన నన్ను కదిలించిన వాక్యాలలో (ప్రతి పదం పదేపదే పదిసార్లు సదువుకున్నా) కొన్నింటిని ఉటంకిస్తూ సమీక్ష చేసే సత్తాలేదు ఇది నన్ను నేను దేవులాడుకుంటున్నా.... !

"మనం ఉన్నచోటే ఉండి
ఒకరికొకరం తప్పిపోతూ ఉంటాము"
"ఇక్కడ మనుషులు తప్ప
సమస్త వస్తువులు
స్పష్టంగా కనిపిస్తూ ఉంటాయి
వస్తు సందోహపు అలజడులు
ఎప్పుడో మొదలై
స్థిరీకరించబడ్డాయ్
ఎవరు ఎవరికీ కన్పించేటట్లు లేరు"
"మనం అక్కడే తిరగాడుతూ ఉంటాము
తిరిగిన ప్రదేశంలోనే
పదే పదే కాటగలుస్తుంటాం"
"నీ కొండ గుర్తులేవీ నాకు అర్థం కావు
చౌరస్తాలన్నీ ఒక్క తీరే
సింగారించుకొని ఉంటే"

ఆధునిక మానవ జీవితాన్ని, worldy possession artificial lifestyle ని ఎంత సులభంగా చెప్పారు.

"అంతరంగంలో జరిగే వేదనను
పొల్లుబోకుండా అక్షరీకరించు
కాలం ఒకటి దొరికితే ఎంత బాగుండేది
కాసింత కాఠిన్యాన్నే
కళాత్మకంగా విపులీకరించే
కవులున్న కాలం లో
అనుకరణ ఉద్యమాలు
అక్కున జేర్చుకునే
సృజనకారులున్న సందర్భంలో
అలవికాని ఆవేదనలు అందకుండానే
అదృశ్యమయిపోవడం
అతి పెద్ద పరిమితత్వమై
అపహాస్యం చేస్తుంది
చిన్నవి మిన్న చేయడం చూస్తాం
శిలాసదృశ చిక్కుముళ్లు గోరంతైనా
చిత్రిక పట్టలేని కలాలకు
కొత్త దృక్కులుంటే
ఎంత బాగుండేది." కవి అంతరంగంలో ఎంత వేద నుంది. ఆవేదన అందాలని కొత్త దృక్కోణం ఏర్పడాలని ఆశిస్తున్నారు..ఇంకా

"పొద్దుగూరకక ముందే
గూట్లో దీపం పెట్టడం మంచిది
హుషారుగా ఉన్నప్పుడే
పిట్ట ఎగిరిపోవడం ఉత్తమం

సమస్త యవ్వనాన్ని
సాగరం ఈదడానికి ధారపోసిన
వృధలెవరూ వినరు
తరాన్ని కాలరేఖ నుండి ముందుకు
జరపడానికి
కలెబద్ధ పౌరుషాల్చెవరూ
ఆవాహన చేసుకోరు
సకల శక్తుల్నీ
మస్తిష్కంలో సమస్త ప్రణాళికల్ని
హృదయ కవాటం నుండి జారిన
స్వేదరూపపు రుధిరాల్ని
సమీకరించి తపస్సు చేసామంటే
హేళన గలగలలు వినిపిస్తాయి
కీళ్ళనొప్పులు క్రీడా విన్యాసాల్ని
ఆలయాల మాటలు నా
గుండెపోటుల్ని గుర్తుచేసే
గునపాలు వాంతులు
ఒకరికి పెట్టావని ఒకరు
మాటల తూటాలు పేలుస్తారు
వీళ్ళ పాలకోసమే తిన్న రోజుల్ని
వీళ్ళ మురిపాల కోసమే నవ్విన గడియల్ని
ఇప్పుడెలాగూ చెప్పలేను
ఈ 'కన్నా ల మాటలు
వీళ్ళ 'కన్నా'ల భవిష్యత్ వాక్యాలు
కాకూడదనే తలపోస్తాను
తీరం దాపున నావలాంటి
యవ్వనం జారిపోయాక
కాలు వణుకుతుంది, కన్ను అదురుతుంది
దేహంలోని సమస్త శక్తులూ తిరగబడతాయి
ఇక ప్రతిమాటా చేదుగుళికే అవుతుంది
ఎవరూ ఈ లోకానికి ఎక్కువ కాలం అక్కరలేదు
అందుకే
పొద్దుగూకక ముందే
గూట్లో దీపం పెట్టడం మంచిది"

గాలిబుడగ జీవితం నీటి బుడగ యవ్వనం, వస్తా వట్టిదే పోతా వట్టిదే.... అనే తత్వాలను గుర్తుచేస్తుంది ఈ గూట్లో దీపం.. నిజం కదా అనిపించేలా సులభంగా అదేదో మనగుండెల్లోనుంచి వచ్చినట్లు చెప్పడం వీరి స్పెషాలిటీ. ఆరోగ్యాంగా ఉన్నప్పుడే జాగా ఖాళీ చేసెయ్యాలి. ఒకరిమీద ఆధారపడొద్దు రోగాలతో సతమతమై పోతూ జీవితం ఒద్దు అని సూచిస్తారు. పిల్లలు స్వార్థపరులైతే వాళ్ళ దాష్టికాలెలా ఉంటాయో తమదైన శైలిలో వ్యక్తపరిచారు.

పగలే చీకటి, కలలపథం, హృదయానందం, లోహ విహంగం, ఇలలోని రూపం, (చెట్ల గురించి, నరకడం గురించి)అదే ఊరు, ఏదో ఒక ఉగాదిన లాంటి ఎన్నో కవితలు, కవిలోని తపనను, వేదనను, సౌకుమార్యాన్ని, మరీ ముఖ్యము గా తాత్వికతని తెలియజేస్తాయి.

"నిజం
ప్రతి ఉగాదిన
అంతా ఉంటుంది.
ఏదో ఒక ఉగాదిన
మనముండం"

ఎంత సులభమైన పదాలు ఎంతటి నగ్నసత్యాన్ని తెలుపుతున్నాయి. అద్భుతమైన ఎత్తుగడ, మెరుపులాంటి ముగింపు వీరి కవితలలో ప్రత్యేకం.

"జీవితము
కవిత్వాన్ని వెంటాడుతున్నట్టు
తెలుసు కానీ
దీనికిన్ని ఫిట్టింగులు
బిగించాల్సి వస్తుందని తెలిస్తే
పదో తరగతిలోనే
పదే పదే ఫెయిలవుతూ ఉండిపోయేవాణ్ణి" అంటూ.... తన ఊరును తలుస్తూ... నగరాన్ని మధుమేహం అంటారు.

తన ఉద్యోగ ధర్మాన్ని, తన వ్యక్తిత్వాన్ని, ఆ బాధ్యతల బందీఖానాను, తనను తాను సంభాళించుకున్న job contentment ని తహసిలాఫీసు వైపు అనే కవితలో పొందుపరుస్తారు.

"నిద్రాలోకాన్ని అలంకరించడం కోసం
అని పెట్టుకున్న కలల పొగడపూల దండను
ఇంటి గుమ్మానికి వేలాడదీసి
తహసిలాఫీసు తటపటాయింపులకు
బయలుదేరతాను
ప్రయాణపు పదనిసలు
మొదలు కాకుండానే
సెల్ ఫోన్ తరంగాలలో
చిక్కుబడిపోతాను"

ఇంకా చూడండి కవి హృదయాన్ని....తన కవితాత్మ కతని....

"సామాన్యులకు
పూలు పంచాను
కుడుమిస్తే
పండుగ చేసాను" ఇది ఒక నిజాయితీ పరుడైన ఆఫీసర్. అందుకే ధైర్యంగా అంటారు ఇలా

"నన్ను నచ్చని
మాన్యులుండవచ్చు
మెచ్చని
సామాన్యులైతే ఉండరు
మీదేసుకోవడమే గాని
తోసెయ్యడం ఎరగనోన్ని
భుజాలకెత్తుకోవడమే
గుర్తుంది కాని
కాదెత్తేసే తత్వం లేదు
ఏది అంటానో
అదే చేస్తానని
కొందరికి కంటగింపు
ఏ సెక్ లో కలవనని
ఏ గుంపులో కూడనని"

ఎద గూటిలోన ఆదర్శాల మూట ఉంచుకున్న ఇలాంటి ఆఫీసర్ ఉండాలి అని ప్రతి సామాన్యుడు కోరుకోకమానరు కదా...!!

విసిగ్యారేమో రెవిన్యూలో మరి...

"కోట నుండి కాస్త
తోటలోకి
అడుగెయ్యల" అని ముగిస్తారు.

సహజసిద్ధమైన జీవితాన్ని, సహజత్వాన్ని ఇష్టపడే కవి హృదయం ఆయన జీవితాన్ని ఆవిష్కరిస్తూ... మలచిన 1/2 చాయ్, గ్లోబలైజేషన్ ని వ్యతిరేకించే "తెల్లారగట్ల కల" లాంటి కవితలు మనకు కవి లైఫ్ స్టైల్ ని తెలియజేస్తే " డ్రెస్ రిహార్సల్స్ "గొప్ప వేదాంతిని పరిచయం చేస్తుంది. "Man is mortal death is enivitable" అన్నది అందంగా చెప్పారు shakespear గారి "sana teeth, sans eyes.... sans everything " , వాక్యాలను గుర్తుతెచ్చాయి.

వీరు లెఫ్టిస్ట్, rightist కాదు హ్యూమనిస్ట్. వీరి దిశ సదిశ.. !!

జీవితపు అన్ని మూలలను చూసి అనుభవసారమంతా రంగరించి సమాజహితం నింపుకున్న సక్రమ అక్షరపు పాళీలోంచి ఒంపిన సమతా మమతల మధురసం ఈ కవితాసుమం. !

పాలనురుగులాంటి, ఎండాకాలం లో పెరుగన్నం లాంటి, జొన్నసంగటి లాంటి తెలంగాణా భాష, యాస ప్రాణానికి హాయిగా అనిపిస్తాయి.

"కొట్టం దారి మరిచిన లేగదూడ
వెతుకులాడుకొని
కూలిన దొడ్డికి చేరుకొని
దిమ్మెరపోయినట్లు
పత్తిపూల వనంలో పరవశిస్తూ
పురుగు మందుకు
ఊపిరి తిత్తులు తెరిచిపెట్టినట్లు
దడ" సహజమైన వాక్యాల లోపల ఎన్నో రహస్యాలు, మరిన్నో తత్వాలు, జీవిత రహస్యాలు.. వెరసి ఏనుగు నరసింహారెడ్డి గారి కవితలు.

"మూలమలుపులో
తొవ్వకనబడదు
మలుపు దాటాలో
తొవ్వ ఎట్లున్నా
ప్రయాణం సాగించాలి"

జీవితము లోని అన్ని అన్ని పార్శ్వాలను చవిచూసిన ఒక భావుకుడు, ఒక కష్టజీవి, ఒక విద్యావేత్త, ఒక సామాజిక ఒడిదుడుకులను తట్టుకుని నిలబడిన వ్యక్తి కవి అయితే.... అతను అధికారి కూడా అయితే ఆ అధికారి జేబులో పచ్చసిరా పెన్నుకలిగి ఆ జేబు కింద గుండెలో చెమ్మ ఉంటే అది ఆ ఇంకుకు అంటితే.... జీవితపు మూలమలుపుల ఒడుపులన్నీ విప్పే ఒక మానవీయ రచన గా మారి చదువరుల కళ్ళని, గుండెని కట్టి పడేస్తది. ఈ పుస్తకాన్ని నేను ప్రేమిస్తున్నాను. పదే పదే సదువాలనుకొనెంతగా... ! ఇది సమీక్ష కాదు. నా అనుభూతి, నాకు ఈ పుస్తకం అర్థమైన రీతి.

ప్రతులకు: ఏనుగు నర్సింహారెడ్డి
సెల్: 8978869183

–రమాదేవి కులకర్ణి
8985613123

కాలం ప్రవహిస్తున్న కవి

కాలం
ప్రవహిస్తున్న కవి,
ఏటేటా
అందిస్తూ కొత్త కవితల సంపుటి...

అర్ధరాత్రి
ఆవిష్కరణ సభ జరిగింది,
నిద్రపోతున్నవాళ్ళకు పుస్తకం
ఉదయానికి అందుతుంది...

త్యాగం కండలు కోసి
ముక్కలు చేసి విసిరేస్తుంటే...
నాలుక తెగ్గోసి
నోట్లో మంట పెడుతుంటే...
ఎన్నెన్ని ఆవేదన లున్నాయో,
ఎన్నెన్ని ఆశయాల పూల మొక్క లున్నాయో
ఎన్నెన్ని సందేశాల ఫల వృక్షా లున్నాయో
పేజీ లన్నీ జాగ్రత్తగా చదివితేనే తెలుస్తుంది
కవిత్వం అంతా అనంత అనుభూతి రస
సమ్మేళనం...

కవి అమ్ముడుపోడు,
సదా ప్రతి పక్షమే,
కాలం కూడా అంతే,
ఎప్పుడూ ప్రజా పక్షమే,
ప్రజల ఆరాటాల్ని చిత్రిస్తూనే,
పోరాటాల్ని విజయ పథాల్లో నడిపిస్తూనే.

–డా. రావి రంగారావు
9247581825

దిశానిర్దేశం

స్త్రీలకీ దిశానిర్దేశం నేర్పించిన భారతదేశం
డాక్టర్ దిశని నిర్దాక్షిణ్యంగా కోల్పోయింది
ఈ దశలో.... స్త్రీలు బలి కావడం కొత్తేమీ కాదు !!
నిర్భయ కేసు నుంచి నిదానంగా గమనిస్తూనే ఉంది ప్రపంచం?!
అన్ని యుగాలు దాటి అంతరించిన రాక్షస జాతి
కలియుగంలో మాత్రం మగాడిలో పురుడు పోసుకుంది
అసలు వింత ఏమిటంటే....?
రాక్షసులు ఎవరు స్త్రీలను చరిచిన చరిత్ర లేదు
రావణాసురుడు తో సహా!!!
స్వరూపం లో కనిపించని రాక్షసులు
స్వభావంలో మాత్రం అసురులను అధిగమిస్తారని
భవిష్య పురాణం ఆనాడే భోరుమంది .....
అయినా...అత్యాచారం చేస్తే అది కాముకత్వం/
అత్యాచారం తో హత్యాచారం జోడించి
కసాయివాడికే అసహ్యం వేసేలా ఉంటే
అది పేరు లేని నికృష్ట నిర్దాక్షిణ్య వేట!
ప్రపంచ పటంలో.,...
ఇప్పుడు ఇంక స్త్రీ మనసు ఎలా ఉందంటే...??
ఆడపిల్లలని తెలిసాక గర్భస్రావం చేసుకున్న తల్లులను
అభినందించాలి అన్నంత కసి.
కొలిమి లోపల గుండ్రంగా తిరిగే వేదన!
ఇంక డాక్టర్ దిశ మరణం విన్నాక
స్త్రీ జాతి దశ మారుతుంది అన్న ఆశ ఏమీ లేదు
అందుకే ఈ వింత పిశాచాలను చూశాక
ప్రభుత్వానికి ఒకే ఒక విన్నపం
అమెరికాలో పుట్టగానే పేరు రిజిస్టర్ చేసినట్టు
మనదేశంలో ఆడపిల్ల పుట్టగానే గన్
రిజిస్ట్రేషన్ ప్రవేశపెట్టాలని !
ఆడవాళ్ళకి ఆధార్ కార్డు కన్నా
ఆదుకునే గన్నే మిన్న

–విజయశ్రీ కుప్పా
సెల్ 6304179385

నిజాయి!

పేనుకు పెత్తనమొచ్చింది–
జుట్టో జుట్టంటూ, జుట్టెంత పీక్కున్నా ఏంలాభం.
ఎవరి పని వారే చెయ్యాలి–
గుఱ్ఱం పని గుఱ్ఱం.,గాడిద పని గాడిద.
చట్టం కటువుగనే ఉండాలి–
పౌరసమాజం ఉచితానుచితాలు మరిస్తే.
అక్షరమై అవతరించు–
పాడుకుంటారు ప్రజలంతా పాటే బాటగా.
తీరనిదే తీరపు కోరిక–
కలనైనా అలనట్టిపెట్టుకోలేక.
ఎంతగా దగ్గరవాలో కాదు–
ఎంత దూరంలో ఆగాలో తెలీడమే విజ్ఞత.
జీవితం విలువ తెలిసేది–
చేజార్చుకునే చరమాంకంలోనే.
అందం ఇనుమడిస్తుంది..!
విప్పుకోవడం నుండి కప్పుకోవడం దిశగా..!!
విజ్ఞత..స్థితప్రజ్ఞత కాదు–
స్థిత ప్రజ్ఞతకు తొలిమెట్టు విజ్ఞత.

–డా॥గొల్లపెల్లి రాంకిషన్
9849693324.



అలరించే కథలు 'నాన్నకో బహుమతి'

కొత్తపల్లి ఉదయబాబు తెలుగు కథాసాహిత్యానికి సుపరిచితమైన పేరు. అందమైన తీగకు, మాస్టారి కథలు, అమృతనం సాక్షిగా , చిగురుపిట్టలు అనే గ్రంథాల తర్వాత రచించిన 16 కథల సమాహారం "నాన్నకో బహుమతి'. వృత్తిరీత్యా ప్రధానోపాధ్యాయులైన వీరికి లోకం పోకడలు తెలియడం అనేది పెద్దగా కష్టం కాదు. సామాన్యంగా కథల్లో సమకాలీన సమస్యలే ఇతివృత్తాలు అవుతాయి. కాకుంటే ఆ సమస్యల్ని ఎలా ఎత్తి చూపేరు? కథనాన్ని ఎలా నడిపించేరు? ముగింపులో ఏం చెప్పారు అనేదే ముఖ్యమైనది. సమస్యలు అందరికీ తెలుసు. దాని పరిష్కారమూ తెలుసును. కానీ ఇలా పరిష్కరించుకోమని మనలో ఎవరు వెళ్ళి హెచ్చరించినా ఎవరూ వినరు. ఆయా సందర్భంలో ఎవరి అవసరమైతే వారు చెబితేనే ప్రజల్లోకి ఆ పరిష్కారం వెళుతుంది. ఉపయోగపడు తుంది. ఈ సమాజంపై అందరికంటే ఎక్కువ బాధ్యత రచయితదే. ఆ విషయాన్ని గ్రహించిన ఉదయబాబు గారు తమ కథలన్నింటిలోనూ శిల్పం చెదిరిపోకుండా కాపాడగలిగారు. ఎవ్వరి కథల్లోనైనా మనమే ఉంటాము. మన చుట్టుపక్కలవారే

ఉంటారు. మన జీవితాలే మళ్ళీ మళ్ళీ వినిపిస్తాయి. ఉదయబాబు కథలు కూడా అంతే. హృదయానికి దగ్గరగా ఉన్నాయి. ప్రతి ఒక్కరికీ పరిష్కారం కనిపిస్తుంది.

ఉదాహరణకు కొన్ని కథల ప్రామాణ్యతను గమనిస్తే.. మంచితనం అనేది ఉంటే ప్రతి మనిషి మన వెంటే ఉంటారు అనేది తెలియజెప్పే కథ **'మహాలక్ష్మమ్మ'.** తక్కువ మాట్లాడేవారంతా ఈ రోజుల్లో ఉదాత్తమైనవారే. ఎందుకంటే ఒకప్పుడు మాట్లాడకుండా ఉన్నా కాలం సజావుగానే వెళ్ళిపోయేది. కానీ ఇప్పుడు మాట్లాడటం మాట అటుంచి పోట్లాడితే తప్ప రోజు గడవని స్థితిలో మనం జీవిస్తున్నాం. కానీ అక్కడక్కడా మంచితనం, మౌనం, ఆదర్శం ఉన్న 'మహాలక్ష్మమ్మ' వంటి వారు ఉంటారని నిరూపించే కథ ఇది. అలాగే 'ఆడదాని మనసు' అనే కథను చదువుతుంటే ఒకవిధంగా ఇప్పుడు జరుగుతున్న తీరే కనిపించింది. ఈ రచయిత కథకు పేరు పెట్టడంలోనే ఆడవారిమీద కోపాన్ని తెలియజేసారు. ఆడదాని మనసు అనేకంటే ఆడవారి మనసు అంటే బావుండేదేమో అనిపించింది. పొగడ్తలన్నీ నిజమనుకుంటే అంతే మరి. ఏదైనా అవసరం ఉండీ, ఎదుటి వ్యక్తి ప్రముఖులైతే చాలు వారి రచనల్లో సత్తువ లేకున్నా సరే ఆకాశానికి ఎత్తేసే రోజులివి. అవి గమనిస్తే ఇలాంటి సందర్భాలు రావు. అలాగే **'నాన్నకో బహుమతి'** ఎంతో ఆదర్శవంతంగా నడిచింది. కుటుంబ పరువును తన భుజాలపై మోసే నాన్నలకు ఎన్ని బహుమతులిచ్చినా రుణం తీరదు. కథలు కుటుంబ విలువల్ని తెలిపేలా ఉన్నాయి. తల్లితండ్రుల్ని గౌరవించడమే కాదు, వారి మాటవిన్నా తామేదో పాతకాలం వారైపోతామనే తీరు "ఈ పాపం మాదే' కథలో కనిపిస్తుంది. ఆస్తికోసం బంధాలనే అమ్మేసే రోజుల్లో బంధాల విలువ చెప్పే కథ 'చూపుడువేలు' ముగింపు బావుంది. కొత్తపల్లి ఉదయబాబు గారి కథల్లో ఆవేదన ఉంది. పరిష్కారమూ ఉంది. అభినందనలు.

ప్రతులకు:
కె. హనుమ గంగాధర శర్మ,
ఫోన్: 94418 60161
వెల: 150 రూ॥లు

పుస్తక సమీక్ష

ఆద్యంతం ఆసక్తికరం రాజమౌళి కథానికలు..

కథ అనేది ఎప్పటికీ ఎంతో ఆసక్తికరమైనది. పసిపిల్లల మొదలు, వృద్ధులవరకు ఎవరైనా అదో పెద్ద కథ అంటే "ఆ.. చెప్పు చెప్పు" అనడం మనం గమనిస్తూనే ఉన్నాము. కథకు మరణం లేదు. మనిషి జీవితం ఉన్నంతకాలం ఇది కొనసాగుతూనే ఉంటుంది. కథకు గల ఆకర్షణ శక్తి అలాంటిది. ప్రఖ్యాత కథా రచయితలు విహారి, పోరంకి దక్షిణామూర్తి, పెద్దిబొట్ల సుబ్బరామయ్య, వేదగిరి రాంబాబు, సన్నపరెడ్డి, నరేందర్, సలీం, సమ్మెట విజయ లాంటి వారెందరో వారు రచించే ప్రతి కథకు ప్రాణం పోసి సమాజానికి కానుకగా ఇస్తూనే ఉన్నారు. వీరిని అనుసరించేవారు ఎందరో కథకులు ఉన్నారు. అనేక కథలు రాసుల్లా వస్తూనే ఉన్నా, మనసుకు హత్తుకుపోయేవి మాత్రం కొన్నే ఉంటాయి. ఎన్నవెళ్ళి రాజమౌళి రచించిన కథలు కూడా ఆ కోవకు చెందినవే. కానీ చాలామందికి తెలియదు. తాము రచించేవి కథానికలని. కథలంటే ఊహాజనితమైనవి. కథానికలంటే వాస్తవ స్వరూపాలని. తాము రచించిన వాస్తవ స్వరూపాలను కథలంటూ చెపుతుంటారు. స్వర్గీయ వేదగిరి రాంబాబు గారు ఈ విషయాన్ని పదే పదే చెప్పడం మూలంగా నేను తెలుసుకున్నాను. నాలాగే తెలియని వారికి చెప్పాలనేది నా తాపత్రయం.

రచయిత రాజమౌళి తమ కథానికల్ని ఎంతో ఉదాత్తంగా మలచారు. ప్రతి కథలో మనిషి జీవితంలోని అంశాల్ని ప్రస్తావిస్తూ, వాటికి పరిష్కారం చూపే దిశగా



తీర్చిదిద్దారనే చెప్పాలి. అసలు కథలన్నీ మనిషి చుట్టూ జరిగే సంఘటనలే. ప్రతి సంఘటనను కథానికగా తీర్చిదిద్దగల సత్తువుంటే ఆ వ్యక్తికి మించిన రచయిత ఉండడనే చెప్పాలి.

ఈ సంపుటిలో ఇరవై కథానికలు ఉన్నాయి. మొదట శీర్షికను ఉద్దేశించిన కథ **"పది రూపాయలకు లక్ష వడ్డీ"** అనే విధంగా రోజులు సాగితే ఇక అప్పు అనేది ఎక్కడా ఉండదు. అప్పుచేసేవాడే ఉండడేమో అనిపించక మానదు. కానీ వీరు పెళ్ళిచూపులకు తక్కువ ఖర్చుతో వెళితే ప్రేమనే లక్ష రూపాయల వడ్డీ అమ్మాయి ద్వారా పొందవచ్చనేది వీరి కథానికా సారాంశం.. అందరూ ఇలా ఆలోచిస్తే అందరిదీ అన్యోన్య దాంపత్యమే అవుతుంది.

మిషన్ కాకతీయ అంతరార్థాన్ని "తెలంగాణ బంగారం" లో తెలిపారు. ఒక వ్యక్తి విజయం వెనుక మరో వ్యక్తి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఖచ్చితంగా ఉంటారు. ముఖ్యంగా భార్యా భర్తల విషయంలో ఈ మాట అక్షరాలా నిజమని అనేకమంది నిరూపించారు కూడా. తన భార్య ఆసక్తిని గమనించి తన వయసు నలభై ఏళ్ళు వచ్చినా యూనివర్సిటీ చదువు చదివించిన తీరు **"యూనివర్సిటీ బుల్లెమ్మ"** కథలో కనిపిస్తుంది. తెలంగాణ ప్రాంతీయ భాషను తెలియజేసే కథగా చక్కగా నిలిచిపోతుంది కదా అనిపించక మానదు. అలాగే చదువుకు వయసుతో పనిలేదని తెలియజేస్తుంది. అలాగే రైతు ఆత్మహత్యను నివారించే తీరులో సాగే కథ **"మానవత్వం"** అదే తీరులో మానవత్వాన్ని చాటే కథ **"భారతమ్మ"** కథలు చదువుతుంటే హృదయం బరువెక్కుతుంది. ఇంకా "ఇద్దరికీ ఉద్యోగం" "పట్టుచీర" కథలు కుటుంబ ప్రాధాన్యతను సంతరించుకుని మనోవిశ్లేషణకు అద్దపడతాయి.

ముఖ్యంగా వీరి కథానికల్లో వస్తు ప్రాధాన్యమే కాదు, శైలీ ప్రాధాన్యత కూడా ఉంది. కొన్ని కొన్ని వాక్యాలు హృదయానికి హత్తుకునేలా ఉంటాయి.

ఉదాహరణకు **"జంతువులు, పక్షులు పంచుకు తింటుంటే, మనిషి ఒక్కడే కదా దాచుకుని తింటాడు"** అనడం బావుంది. వీరి కథానికల్లో వేగం ఉంది. చదవాలనే ఆసక్తి, చదివించే పరిణితి రెండూ ఉన్నాయి. ఏలాంటి హడావిడులు లేకుండా హాయిగా చదివించగలిగే గ్రంథం ఇది. ఎవరైనా ఎప్పుడైనా చదువుకోవచ్చు అనిపించేలా రచించిన ఈ కథారచయిత ఎన్నవెళ్ళి రాజమౌళి కి నా అభినందనలు..

ప్రతులకు:
ఎన్నవెళ్ళి రాజమౌళి,
రిటైర్డ్ హెడ్‌మాస్టర్, తడ్కపల్లి, సిద్దిపేట అర్బన్,
సిద్దిపేట జిల్లా-502114,
ఫోన్: 98485 92331

రాజకీయాల్ని హెచ్చరించే "రాజదండం"

సాహిత్యానికీ, సమాజానికీ ఎంతో అవినాభావ సంబంధం ఉంది. సమాజం నుండి సాహిత్యం పుడుతుంది. సాహిత్యం సృష్టించేవారు కూడా సమాజంలోంచి వచ్చినవాడే కదా! నన్నయ యుగం 11వ శతాబ్దం నుంచి నేడు అత్యాధునిక యుగం వరకు పద్యం కొనసాగుతూనే ఉంది. పద్యం మేధావుల ప్రశంసలు కొనసాగుతూనే ఉంది. ఉంటుంది కూడా.

శ్రీ జనువాడ రామస్వామి తమ వృత్తి రీత్యా ప్రధానాచార్యులైనా ప్రవృత్తి రీత్యా తెలుగు పద్య కవితా రీతిలో ఎంతో పేరెన్నిక గన్నవారిలో వీరొకరు అని ఖచ్చితంగా చెప్పవచ్చు. వీరి పద్యాలలో అనేక సామాజిక సమస్యలు వస్తువులుగా నిలిచాయి. రాజకీయం, ఎన్నికలు, పార్టీల మధ్య బేధాభిప్రాయాలు, నాయకుల హామీలు, పరిపాలన , ఓటు వేయడంలో ప్రజలు చూపుతున్న అజ్ఞానము లాంటివన్నీ వీరి పద్యాలలో వస్తువులయ్యాయి. తేటగీతి తో పాటు సీస పద్యాలను రచించడం మనం గమనించవచ్చు. ఏ పద్యమైనా చదువరులను ఆకర్షించే విధంగా రచించడమే కాకుండా కొన్ని చోట్ల తెలంగాణ మాండలికాన్ని చేర్చడం ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

కవిత్వం మంచిదా? లేక మంచిది కాదా? అనే ప్రశ్న ఉండదు. అది కవిత్వమా కాదా అనేది మాత్రమే ఉంటుంది. సమాజాన్ని ఉద్ధరిస్తుందా లేదా అనేది ఆలోచన కాదు. మన వ్యక్తిగతాన్ని ప్రతిఫలించి ందా లేదా అనేదే ఆలోచన. సమాజం తప్పొప్పుల కలయిక. బయటకు మనం బయలుదేరుతున్నాము అంటే మనం అబద్ధంలోకి వెళుతున్నట్లే. పదిమందిలో మనం కలిసిపోయాము అంటే మనం వారి తప్పుల్ని మనం కూడా మోస్తున్నట్లే.. ప్రతి నిత్యం అన్యాయంతో, దౌర్జన్యంతో దోపిడీలు చేస్తూ, మోసం చేస్తూన్న వారిని గమనిస్తూనే ఉంటాం. వారితోనే జీవిస్తుంటాం. అలా ఎందుకు ఉండాలి? మనం విడిగా మారి మంచి అనే విత్తనాన్ని నాటి మప



నీయతను చాటే వృక్షాల్ని పెంచచ్చు కదా ? అనుకోవచ్చు. కానీ అది సాధ్యం కాదు. ఎందుకు అంటే మనం నిలుచున్న ప్రతిచోట అలాగే ఉంటే ఇక మంచి అనేదానికి తావు ఎక్కడుంటుంది? ఇది ఖచ్చితంగా ప్రజాస్వామ్యమే. కాదనము. కానీ ప్రజాస్వామ్యం కూడా ఒంటరిగా ఉండలేక 'అ' అనే అక్షరాన్ని తోడు తెచ్చుకోవడమే ఇన్ని అనర్థాలకు మూలం. డా॥ జనవాడ రామస్వామి పద్యం రాజదండాలై ఒకచోట శాశించాయి. మరోచోట లాలించాయి. మరోచోట ఎలుగెత్తి నిజాన్ని మోసాయి. కపటాన్ని కడిగి పారేసాయి. కొన్ని పద్యాలను గమనించండి..

"గొప్పపాలన మాదంటు గొప్పలెన్నొ
పప్పుబువ్వను పెడతారు పాలకులుర
ఎచట నున్నట్టి గొంగళి యచట నుండు
ఎన్నికల వేళ వరముల నెన్న తరమె?
"నల్లడబ్బులు రంజుగా నాట్యమాడ
మద్యపానము మత్తులో మతిని తప్పు
పాలకుల నెన్నుకొనుటకు పవివి నీవు
తప్పు జరిగెనా జనతకు ముప్పు కలుగు.. అంటు

రాజకీయనాయకులను ఎండగట్టిన తీరు సరికొత్త పంథాలో సాగింది. చేపలకే ఈతనేర్పిస్తారు అనడం మాయలపకీరుకు మంత్రాలు నేర్పే మాయగాండ్లు అనడం వీరు అన్యాయాలపై పోరాటం చేసే తత్వం బోధపడు తుంది. ఏ ఎండకా గొడుగు పట్టే ఈ పగటి వేషగాండ్ల ఆపసోపాలు పడేతీరు అరయగ, డోలుకొట్టు, డప్పుకొట్టు అనే ఆరంభ వాక్యాల ద్వారా ఎంతో ఆకట్టుకోవడమే కాకుండా, ఒకింత ఆలోచనలో పడేసారనే చెప్పాలి.

ఇంతటి పదునైన వాక్యాలు ఉపయోగించడం అంటే ఆషామాషీ కాదు. అణువణువు రాజకీయాలపై ఎంతో అవగాహన ఉంటే తప్ప ఇలాంటి వాక్యాలు రాయలేరు. ఒక పద్యంలో "మొత్తం మీద వీరంతా పాడువారు" అని ఎద్దేవా చేయడం వీరికే సాటి. గుడిని కానే కాదు గుడిలోని లింగము /మింగితేనే మేలుకొనడు" లాంటి చురకలు వీరి పద్యపాదాల్లో మనకు దర్శనమిస్తాయి.

రాజ్యంతే నరకం ధ్రువమ్ అనే సూక్తిని అనుసరించి ఎవరికైనా రాజ్యపాలన ముగిసిన తర్వాత నరకం తప్పదనేది తెలుపుతుంది. ఎవరైనా ఒక నిర్ణీత స్థానంలో ఉన్నవాడు ఎంతో జాగ్రత్తగా అడుగులు వేయాలి లేకుంటే కింద పడటం ఖాయం. నాయకుడు బలవంతుడైతే, ప్రజలు బలవంతులవుతారు. ప్రజలు బలవంతులయితే సమాజం బలవంతులుగా మారుతుంది అంటారు. రాజదండం అంటే అధికారికంగా వాడేదే కాదు. బాధ్యతగా హెచ్చరించేది కూడా" అనేలా వీరి పద్య రచన ప్రవాహం కొనసాగింది. మంచి నాయకులతో కూడిన ప్రభుత్వం రావాలనే కాంక్షతో వీరు రచించిన వీరి పద్యాలు అందరూ చదవాల్సివి. చదివించాల్సినవి. అభినందనలు..

ప్రతులకు: డా॥ జనువాడ రామస్వామి,
నెం: 3-178, పివో చిలుకూర్,
వయా కనక మామిడి, మొహినాబాద్ మండల్,
రంగారెడ్డి జిల్లా -501 504
ఫోన్: 98485 83693



ఆర్ద్రతతో నిండిన కవిత్వం "ఒక మాట చెప్పివెళ్ళు"

కవితా శిఖామణి గారి కవితా సంపుటితో ఒక్కమాటేంటి అనేక మాటలు చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఒప్పుకోక తప్పదు. ఎందుకంటే ఇక్కడ ఒక్క మాటతో వారూ ముగించలేదు. ఈ ఒక్కమాటకు ఇద్దరు కవి శిఖామణులు మూలస్థంభాలుగా శివారెడ్డిగారు. ప్రసాదమూర్తిగారు. లాంటి ఇద్దరి కవి మహనీయులను కావలి పెట్టి లోపల పేజీలో దాచిన కవిత్వాన్ని చదవాలంటే ఇంతకంటే ఆనందం ఏముంటుంది? కవిత్వం ఆర్తినుండి ఆనందానికి, ఊహనుండి అనుభవానికి నడిపిస్తూ మంచు మెట్లపై నుండి ఏ నీడ జాడ లేని హృదయంతో ఉషస్సు మనలోకి కదులుతుంది. ఆ రూపమే కవిత్వం. ఆ కవిత్వం ఎలా ఉంటుంది? ఊహలో అనంతమైన కాలం తెరలు తెరలుగా కదిలి కళ్ళముందుకు వస్తుంది. చీకటి వెలుగులు చరిత్ర పుటలతో దశ దశలుగా తరలుతుంది. మనిషి కదలాలంటే లేవాలనే భావం రావాలి. లేవాలనే భావం రావాలంటే మనసులో కదలిక రావాలి. మనసులో కదలిక రావాలంటే మనిషిలో చైతన్యం ఉండాలి. ఈ చైతన్యం లేకుంటే మనం కూర్చున్న చోటునుండి కదలలేము. వింటున్న విషయానికి స్పందించలేము. కలలు కనలేము. కనుక మనిషి అణువణువుల చైతన్యవంతమైన తడి ఉండాలి. హృదయంలో కనీసం ఒకరికోసమైనా, ఒక సంఘటన కోసమైనా నిరీక్షించగలిగే సత్తువ ఉండి తీరాలి. అపుడే ఇలాంటి కవిత్వం ఆవిర్భవిస్తుంది. ప్రజలందరినీ తట్టి లేపలేపకపోయినా ప్రతి నిముషాన్ని కదిలించేలా ఉంటుంది.

శిఖామణి గారి కవిత్వంలో 'ఆర్తి' ఒక ప్రధాన లక్షణం. అందుకు ఉదాహరణ ఈ సంపుటి శీర్షిక 'ఒక్కమాట చెప్పివెళ్ళు' ఏంతటి అద్భుతమైన మాట? అరె.. ఎక్కడికి వెళుతున్నావురా? ఒక్క మాట చెప్పి వెళ్ళచ్చు కదా అని అమ్మ తన కొడుకుతో అంటుంది. ఎక్కడికి వెళ్ళారు ఇంతసేపు? ఒక్కమాట చెప్పి వెళ్ళచ్చు కదా? అని ఒక భార్య భర్తతో అంటుంది. అలాగే స్నేహితునితో ఏరా ? ఏమయిపోయావు? వారం నుండి ఫోన్ లేదు? మీ వూరు వెళ్తున్నప్పుడు నాతో ఒక్క మాట చెప్పి వెళ్ళచ్చు కదా? ఇలా ప్రతి ఇద్దరి మధ్య ఈ వాక్యం దొర్లుతూనే ఉంటుంది. ఎందుకంటే ఆ వాక్యంలో అంతటి ప్రేమ ఉంది. మమత ఉంది. అనురాగం దాగుంది. ఒకరిపై ఒకరికి తమకే తెలియనంత ఆర్ద్రత ఉంది. అందుకే అనిపిస్తుంది. కవిత్వం అనేది వంద వాక్యాల గూడు కాదు. ఒకే ఒక్క పద రమణీయమని. .. అలాగే అమ్మను అడిగానని చెప్పు, పావురాల భాష, ఆరోప్రాణం, కవిత్వానుభవం, లాంటి ఆర్తిని అంటిపెట్టుకున్న శీర్షికలు అనేకం ఈ సంపుటిలో ఉన్నాయి.

అమ్మ మనసు అద్దం లాంటిది. అద్దంలో మనం ఎలా ఉన్నామో అలాగే చూపుతుంది. మనసు అద్దంలో మన నడవడిక ఎలా ఉందో అమ్మ చెబుతుంది. వీలయితే సరిదిద్దుతుంది.

"అమ్మను అడిగానని చెప్పు'/ ఉత్తరంలో ఎప్పుడూ / చివర రాసే వాక్యం/ ఇపుడు మొదటికొచ్చింది" అంటారు. చివరిలో **"అడగడానికి మనిషే ఉండక్కర్లేదు/ చివరిగా/ ఇప్పుడూ అదేమాట అంటున్నాను/ అమ్మను అడిగానని చెప్పు'** అంటూ ముగించడం ఎంతో ఆర్ద్రంగా ఉంది. అమ్మపై ప్రేమను చూపే ప్రతి అక్షరం తడిగానే ఉంటుంది. గుండె ఆత్మీయంగా కొట్టుకుంటూనే ఉంటుంది. మరోచోట బీజాక్షరం అనే కవితలో **"మళ్ళీ ఒకసారి కొత్తగా మొదలవ్వాలి/ అమ్మ గర్భం నుండి / అప్పుడే భూమ్మీద పడ్డ బిడ్డ/ కేర్ కేర్ మని ఏడవట్లేదని/ తలకిందులుగా వేల్లాడదీసి/ దీప మీద సుతారంగా చరిచినట్లు/ మళ్ళీ ఒక్కసారి కొత్తగా మొదలవ్వాలి"** అనడంలో ఎంత నవ్యత్వం ఉంది? జీవితం మళ్ళీ మొదలవ్వాలని, ఇపుడు చేసిన తప్పులు మళ్ళీ చేయకుండా చక్కగా జీవించాలని, జాగ్రత్తగా ఆచి తూచి అడుగులు వేసి ఎదిగిన మనస్తత్వంతో హుందాగా బతికేయాలని చిలిపిగా ప్రతి ఒక్కరికీ అనిపిస్తుంది. అదే ఆలోచన వీరిలో వచ్చింది. అందుకు కవిత్వం తోడై చక్కని పూల తీగలా అల్లుకుని మనముందు నిలుచుంది. **"చెట్టునుండి రాలిపడిన పండు/ చినుకు పదును అదను చూసి/ విత్తనమై మొలకెత్తినట్టు/ బీజాక్షరమై మళ్ళీ ఒకసారి కొత్తగా మొదలవ్వాలి"** అని సూక్ష్మంగా సూటిగా ముగించడం వీరి కవిత్వానికే చెల్లింది.

"అహ్మదాబాద్ కవితలు" లో ముంబైలో వివిధ ప్రాంతాల వాళ్ళు కవిసమ్మేళనానికి హాజరైనప్పుడు వీరికి అనిపించిన భావం " విడిపోయింది రాష్ట్రమే కానీ ప్రజలు కాదు" అంటారు. వీరి ప్రతి కవితలో ఆవేశం ఉంది. ఆశయం ఉంది. ఏదయినా ఎవరికైనా చెప్పి మార్చాలనే తపన ఉంది. పదిమందికి తెలియజేయాలనే సంకల్పం ఉంది. ప్రతి వాక్యంలో అర్థం ఉంది అనేందుకు ఈ సంపుటిలో అనేక తార్కాణాలు ఉన్నాయి.

"అపుడే స్నానించిన /పచ్చి పసుపు కొమ్ము చాయ మోము మీద/ కాసిన్ని నీటి బిందువులు/ సేదతీరుతుండగా" (తమోనిలం)

"ఆముక్త మాల్యదలో /భిల్ల యువతి / గంధపు కట్టెలతో పంట చేసినట్టు" (దాల్చిన గంధి)

"పలకరించడానికి కూడా ఒక కారణం ఉంటుంది/ ఎవరు ఎవరినైనా ఎందుకు పలకరించాలి"

"కుశల మడగడానికి/ ఇక్కడ మనుషులేరీ/ మనిషి లేని వూరూ / ఒక వూరేనా" (మనిషి లేని వూరు)

"నట్ట నడి ఎండ సూర్యుణ్ణి/ కళ్ళకు చేతులు అడ్డం పెట్టుకుని/ చూసినట్టు/ ఈ ఎర్ర మందరం చెట్టును చూడాలి" (ఆకాశ మందారం) లాంటి వర్ణనాత్మకమైన పంక్తులు ఈ సంపుటిలో మనకు దర్శనమిస్తాయి. శిఖామణిగారి కవిత్వానికి ప్రత్యేకంగా భాష్యం చెప్పక్కర్లేదు. ఎందుకంటే వీరి పంక్తులే వారిని పట్టి చూపిస్తాయి. కవిత్వంలో తడిని ప్రత్యేకంగ చూపుతాయి. అలాగే అన్నలేని ఇంటికి, యోగనిద్ర, ఏం చూపించి ఏమడుగుతాం?, రెండు కొసలు, కలగంటున్నాను, ఎగిరెల్లిపోవాలి" లాంటి పలకరింపులు ఎన్నో సరళమైన భాషతో అందరికీ అర్థమయ్యే రీతిలో హృదయానికి హత్తుకునేలా ఉన్నాయి. 33 కవితలున్న ఈ సంపుటిలో దేని ప్రత్యేకత దానిదే!

ప్రతులకు:
శిఖామణి, ఫ్లాట్ నెం: 61,
సిద్ధార్థ అపార్ట్‌మెంట్స్,
వెంగళ్‌రావ్ నగర్,
హైదరాబాదు- 38,
ఫోన్: 9848202526

సమీక్షకులు -శైలజామిత్ర
9290900879



భావస్ఫోరకం "మౌనగీతం"

కవులు పెరుగుతున్నారు. అక్కడక్కడా మంచి కవిత్వం కూడా వస్తోంది. తెలుగు సాహిత్యం మరుగున పడటం లేదనడానికి ఇది మంచి శుభవార్త. కవులుగా పిలవబడుతున్నవారు అందరూ కవిత్వం రాయకపోవచ్చు. తెలుగులో రాయడానికి ప్రయత్నించడమే శుభపరిణామంగా భావించాలి. వర్ధమాన కవయిత్రి జి. శాంతారెడ్డి, వృత్తి రీత్యా తెలుగు ఉపాధ్యాయని. వారు రచించిన ఈ కవితా సంపుటి "మౌనగీతం" తొలి సంపుటిగా మనముందు ఉంచారు. నాచేతిలోకి ఈ సంపుటి రాగానే చదువుతున్నప్పుడు నా కళ్ళు ఒక కవితపై పడింది. ఆ కవిత "మా ఆయన". మా ఆయన అని కవిత రాసినవారు నాకు తెలిసినంతవరకు లేరనే చెప్పాలి. ఏదో పరోక్షంగా వారిని ముందుమాటలో చేర్చినవారే తప్ప ఒక కవితగా మలచినవారు లేరు. కనుక ఆ కవితలో కవిత్వాన్ని నేను వెదకలేదు కానీ వీరికి తన భర్తపై గల ప్రేమను వెదికాను. సంతోషం అనిపించింది. **"ఆకర్షించే చూపులతో/ కారు దిగుతూ/ నవ్వు ఆభరణమై/ దుస్తుల టక్కు అలంకారమై/ పాఠశాలకు అంకితమై/ యూనియన్‌కు అవిరళ సేవలందిస్తూ"** ఇలా సాగుతుంది వీరి శైలి. చివరిలో వారిని **"ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో చల్లగా చూడాలని కోరుతూ సతి ప్రశాంతి"** అని ముగించడం హర్షణీయం. అంటే వారిని ఆశీర్వదించారు కూడా. వీరి బంధం ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. ప్రఖ్యాత రచయిత్రి ముదిగంటి సుజాతారెడ్డిగారి ఆశీస్సులతో ప్రారంభమైన వీరి కవితాప్రయాణం తిరుగులేదని చెప్పవచ్చు.

శాంతిరెడ్డి కవిత్వంలో వస్తుపరంగా అన్నీ సామాజిక అంశాలే ఎన్నుకున్నారు. వీరి పదాలు ఎంతో సున్నితంగా సరళంగా సాగాయి. కానీ భావాలు ఎంతో పదునుగా అనిపిస్తాయి. ఆవేదన చెందనా, ఒక వ్యక్తి ఆనందాన్ని పొందినా వాటి తాలూకు భావాలు తెలిపే విధానాన్ని కవిత్వీకరించడం చాలావరకు సాధ్యం కాదు. కానీ వీరిలో ఆ గుణం కనిపించింది..

"తల్లితండ్రులతో పాటు తన వాళ్ళనొదిలి/ ఒంటరిగా అత్తింటి బాధ్యతలు మోస్తుంటే/ సూటిపోటి మాటల బంధువుల వేధింపులు/ చిక్కులను దాటించు హక్కులున్నవి చూడు"అనడంలో ఎంతో ఆర్ద్రంగా అనిపిస్తుంది. (మౌనగీతం) అలాగే **"సౌధంలో జన్మించిన బిడ్డకైనా/ పూరిగుడిసెలో జన్మించిన బిడ్డకైనా సమత్వం/ పెంచే సహనశీలి"** అంటారు ఆదర్శమహిళ అనే కవితలో.. మహిళకు సహనం ఉండాలనేది వీరి అభిమతం. తెలంగాణ బోనాలు అనే కవిత ఈ సంపుటిలో ఎంతో ముఖ్యమైనది ఎంతో హైలైట్‌గా నిలిచింది. **"నా తెలంగాణ తొలిబోనం/ ఆదిశక్తి ప్రతిరూపం/ ఆధ్యాత్మిక శోభల దృశ్యం/ సంస్కృతి సంప్రదాయ సంకేతం/ ఘనచరితను మోపిన పబ్బం/ తన భక్తి ముక్తికి మార్గం"** అంటూ బోనాల ప్రాశస్త్యాన్ని ఎంతో విపులంగా తెలిపారు. భక్తి అనేది తత్వం తప్ప కవిత్వం కాలేదు. కానీ ఆ ప్రయత్నాన్ని కూడా వీరు అధిగమించారనే చెప్పాలి. ఈ సంపుటిలో 41 కవితలున్నాయి. పెళ్ళికానుక, కలనిజమై, అమ్మకు ప్రేమతో, మొక్కల్ని పెంచు, అనుభూతి, నాన్నగారు కాళోజీపై రచించిన 'నివాళి' అనే కవితలు ఎంతో భావోస్ఫోరకంగా సాగాయి. కవయిత్రికి అభినందనలు..

ప్రతులకు: జి.శాంతారెడ్డి, 8-5-1/3
డి, శాంతినికేతన్,
మహబూబ్‌నగర్.ఫోన్: 8008177325

పెడదారి

అందాన్నివెనక నుంచి
వెకిలిని అభిముఖంగా
వీక్షించే రోజులివి.
దూరపు కొండలు నునుపులా
విజృంభిస్తున్న బీచ్(ఫ్) ఫెస్టివల్స్.
గురి తప్పుతున్న గులేరు.
చురకలు వేయడం మరిచిన కొరడా.
పస తప్పిన చెర్నాకోలా
కళ్లెంవున్నా
దారి తప్పుతున్న అభినవ అశ్వాలు.
పట్టాలు జారి
పాతాళానికి దిగజారుతున్న
మానవీయ విలువలు.
అడ్డు తెర అవల వైపు తొంగిచూసే
అవలోకనాలు.
ఆకలితో ఉన్న పులి
తన పిల్లలనే తిన్నట్లు
కంచే చేను మేసే రోజులివి.
రాఖీ కట్టినవాడే
రంకు చేసే కాలం.
బంధం ముసుగులో
బలి అవుతున్న మానాలు!
అదును చూసి దశ 'దిశ'ల
మాటు వేస్తున్న మానవమృగాలు.

-ఆచార్య కదారు వీరారెడ్డి
9392447007

గ్రంథ సుగంధం.. పుస్తకం మస్తక భూషణం

వాడే కొద్దీ తరిగేది నిధి
పంచే కొద్దీ పెరిగేది జ్ఞాన నిధి

చిన్నప్పుడు పుస్తకాలు తెరచి వాసన చూసేటోళ్లం
కమ్మల్లో దాగిన పరిమళం ఇప్పటికి వీడిపోలేదు
పుస్తకాల్లో దాచుకున్న నెమలీక
రంగు మారనేలేదు
మదిలో పదిలమే మరి!!

బడిపంతులు చెప్పిన అక్షరాలు, శతక పద్యాలు, ఎక్కాలు
తడుముతూనే ఉంటాయి
ఆ గ్రంథాలలోని మాధుర్యం
మరచిపోలేని విజ్ఞాన నిధే

మన పూర్వీకుల మసిష్కం నుండి
జాలువారిన ఎన్నో విజ్ఞాన వీచికలు
తాళపత్రాలు ఆనాడు
ప్రచురణ అయినవి ఈనాడు
మారుతున్న కాలం
అగ్గిపెట్టెలో పట్టే పుస్తకాలు

ఎన్నో విషయాలు
ఎన్నెన్నో గ్రంథాలు
జుర్రుకున్న వాళ్లకు
జుర్రుకున్నంత సుగంధం!!

మనిషి మనీషిగా మారినా మనిషిగ

రావాలి మార్పు

రావాలి మార్పు మానవుల్లో
రావాలి మార్పు ప్రతి పనిలో
రావాలి మార్పు మనుగడలో
రావాలి మార్పు ప్రపంచంలో

రావాలి మార్పు పార్టీలలో
రావాలి మార్పు పాలనలో
రావాలి మార్పు శాసనాల్లో
రావాలి మార్పు చట్టాల్లో

పాత పద్ధతులు విడనాడాలి
క్రొత్త పద్ధతి అవలంభించాలి
అప్పుడే ఔతుంది అభివృద్ధి
అదియే జగతికి సంవృద్ధి

పండుటాకులు రాలిపోవాలి
క్రొత్త చిగురు చిగురించాలి
పచ్చని వృక్షమై పరిఢవిల్లాలి
పది మందికి ఫలములు అందించాలి

ఆధునిక పద్ధతితో రష్యా
నూతన పద్ధతితో చైన
గొప్ప అభివృద్ధిని సాధించాయి
ప్రపంచములోనే ముందు నిలిచాయి

మన మెందుకు మారగూడదు
ముందడుగు యెందుకు వేయగూడదు
పాత పద్ధతే పట్టుకుందామా?
నవోదయం ఉదయించకూడదా?

-సామలేటి లింగయ్య

ఏమంటరు?

వచ్చే వేతనం
జేబులో ఆగలేక
ఇంట్లో ఏగలేక
ఒంట్లో బాగులేక
రాలిపోతున్నారు
ఎండుటాకులోలే!
కార్మికులెందరో!!
కుప్ప కూలిపోతున్నారు
ముసురుకు ముడ్డైన
మట్టి గోడలోలె!
నేల కొరిగిపోతున్నారు
బులేరు తల్గిన పిట్టల్లా!
ఆదుకునె దాతలేరి!
ఓదార్చే నేతలేరి!
కొత్తలో ఏకొండె తనముండె!
పగవట్టిన పామోలే..
పరేషాను చేత్తరా!
ఏమి పాలనా!
ఏమి హేళనా!
కార్మికులు మనుషులే!
ఎదిగిన బిడ్డలుంటరు
చదివే పిల్లలుంటరు!
మూల్గె ముసలొల్లుంటరు
ఎట్ల బతకుడమ్మా!
కాసులేమొ లేవాయే!
ఏమి చేసుడమ్మా!
మందులు కొందామంటె
ధరలేమొ దద్దరిల్లె
బతకడమే భారమాయె!
కారువద్దు బీరు వద్దు
కడుపు మంటవోతే చాలు
ఉన్నోల్లకు మత్తుగుండె!
లేనోల్లకు లేకపాయే!
భవిష్యత్తు ఉత్తదైతే
వుంటారా భూమ్మీద!
పటాకలోలె గుండెలు
పటిల్ల మనవట్టె!
ఏమంటరు!

-డా॥ పెరుకరాజు
సెల్: 9849618364

ప్రస్థానం

పూచే కాలంలో
రాలిపోవటం విషాదమే!
వర్షించాల్సిన మేఘం
గర్జించి వెళ్ళిపోతుంది
కోటలు దాటిన మాటలు
వేసిన గొంగళి చందంగా వుండిపోతాయి
రాజకీయమెప్పుడూ
మేకతోలు కప్పుకున్న పులే!
దాహం తీరని వాళ్ళెందరో
చేతులు చాచి బారులు తీరి నిల్చునే వుంటారు
ఒక్కరి గొంతూ తడవదు
మనిషిపై నుండి నమ్మకం
పాలపిట్టలా ఎగిరిపోతుంది
ఎవరెన్ని రకాలుగా మాట్లాడినా
గాయపడ్డ మనసుకు మాటలు రాక
రెక్కలు తెగిన తూనీగలా
మౌనాన్ని భావంగా తర్జుమా చైలేక
చివరి వాక్యం కోసం తట పటా యిస్తుంటుంది
అందరూ చేస్తూ వెళ్ళేవారే కానీ
ఒక్కరి నోటా ఒక సానుభూతి వచనం పలకదు
సాయంత్రం సూర్యుడు మాత్రం
దృశ్యాన్ని చూడలేక
ఎర్రబారిన ముఖంతో
తన ప్రస్థానాన్ని ముగిస్తుంటాడు.

– గుర్రాల రమణయ్య
సెల్: 9963921943

రవి-కవి

సహస్ర కిరణుడైనా
శత సహస్ర కిరణుడైనా
గుహలలో గూడుకట్టుకున్న
చీకట్లను
తొలగించలేడు-రవి!
దారిద్ర్య నారాయణుడైనా
మనసు గుహలలోని చీకట్లను
తన కవితా భావ దీపాలతో
పారద్రోలగలడు కవి!

– రఘువర్మ
9290093933

పుస్తక సమీక్ష

తెలుగు కవితా తోటలో విరిసిన మరో మరుమల్లె

'ఒక్కడు చాలు..!'

జీవితంలోని ఏ పార్శ్వాన్ని స్పృశించలేని కవిత్వం బీడుతో సమానం. చుట్టూ వున్న సమాజాన్ని కొత్త కోణంలో చూస్తూ.. మనలో నిబడీకృతమైన నవ్యశక్తికి ఊపిరిలూది.. జవ సత్త్వాలు ప్రసాదించేదే నిజమైన కవిత్వం!

రాసిన ప్రతి అక్షరం సుకవితా స్వరాలు పలకాలంటే.. కవిత్వాన్ని సజీవం చేసే శక్తి కవి కలానికి వుండాల్సిందే!

హృదయాన్ని కదిలించే సంఘటనలను కవిత్వీకరించాలనే తపన కవికి తప్పనిసరిగా వుండాల్సిన అర్హత. ఎంచుకున్న భావాన్ని ఎలా ఎత్తుగడతో ప్రారంభించాలో, విషయాన్ని పరాకాష్ఠ దిశగా నడిపించడం, ఎంపిక చేసుకున్న వస్తువును సమగ్ర స్వరూప విరాట్ మూర్తివంతంగా ముగించడం కవికి వున్న మేధస్సునుబట్టి రూపుకడుతుంది.

ఏ కవితా సంకలనమైనా.. కవి యొక్క కవితా ప్రస్థానాన్ని నిర్వచిస్తుంది. దశవర్ష వత్సరాలలో కవి వేసిన ప్రతి అడుగును ప్రతిఫలింపజేస్తుంది. కవి హృదయ స్పందనలను నమోదు చేసి.. మనముంగిట రాశిపోస్తుంది. కవిత్వ భావధార కవితాత్మకంగా మలచడంలో కవి ఎంత వరకు సఫలీకృతదయ్యాడో ప్రతిబింబిస్తుంది. అదిగో అలాంటి ప్రతిబంబానికి మచ్చు తునక-వంగర పరమేశ్వరరావు కలం నుంచి జాలువారిన కవితా సంకలనమే **'ఒక్కడు చాలు!'**

ఇందులో మొత్తం 38 కవితలున్నాయి. దేనికదే వస్తు వైవిధ్యం కలిగి ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

'వంగర' వారు రచనా ప్రస్తాన ప్రయాణాన్ని పరిశీలిస్తే.. కవిగా, కథకుడిగా, విమర్శకుడిగా, వ్యాసకర్తగా, ఆధ్యాత్మిక గీత రచయితగా వివిధ రంగాల రంగ ప్రవేశం చేసిన అనుభవం వుంది. వీరి 2007లో 'నేతన్న నానీలు' , 2010లో 'ఆశల రెక్కలు' ప్రచురించియున్నారు.

2012 నవంబరులో ఆవిష్కరింపబడిన 'ఒక్కడు చాలు!' వచన కవితా సంకలనం 'వంగర' యొక్క 10-12 సం॥ల కవితా ప్రయాణానికి ఓ చక్కని సంకేతం!

ప్రముఖ కవి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత శివారెడ్డి మరియు ప్రముఖ సాహితీ విమర్శకులు, ప్రముఖ కవి డా॥ అద్దేపల్లి వారి ముందు మాటలతో తెలుగు సాహితీ లోకంలో ఉద్భవించిన సుకవితా భావధారా సంకలనం 'ఒక్కడు చాలు..!'

'మళ్లీ..!' అంటూ తన తొలి కవితతో మనల్ని పలకరించిన 'వంగర'. స్వాంతన కరవై, అడుగడుగున ముంచుకు వచ్చే సవాళ్లను ఎదిరిస్తూ, గానుగెద్దు జీవిత ఒరిపిడికి బలికాకుండా, సమస్యల సంకెళ్ళను ఛేదించుకుంటూ అడుగు ముందుకు వేయాలని భరోసా ఇస్తూ, అనంత కాలాన్ని నిత్యనూత్న దృష్టితో కొలుస్తూ పయనం సాగాలని ఉద్బోధిస్తూ అక్షరబద్ధం చేసిన ఈ కవిత మరిన్ని మంచి కవితలకు గవాక్షాన్ని తెరచి స్వాగతిస్తుంది.

'జెండా అంటే గుడ్డ ముక్క కాదు!' అంటూ జాతీయ పతాకాన్ని గౌరవించాల్సిన ఆవశ్యకతను చాటుతూ మలిచిన కవిత **'మనజెండా!"**

శ్రామిక శక్తిని దోచుకునే ఖద్దరు బాబుల ఘరానా మోస మయా సంస్కృతిని అద్దం పట్టి- తమ ధనార్జన దాహానికి శ్రామికుల్ని పావులుగా వాడుకుంటూ- తమకీర్తి ఖండూతికి శ్రామికుని శవాన్ని కూడా వదలకుండా పాచిక చేసి ముసలి కన్నీరు కారుస్తూ, పైపైకి పాకాలనే నక్క జిత్తుల ఎత్తుగడలను తూర్పార పట్టిన కవిత **'వాంగ్మూలం'.** 'వంగర' శ్రామిక పక్షాన నిలబడి శ్రామికుల పట్ల జరిగే అన్యాయాన్ని ఎండగట్టిన వైనం కవిత్వానికి ప్రాణం పోసింది.

ఎంతటి వారినైనా, ఎలాంటి వారినైనా పుట్టిన ఊరు 'ఎప్పుడు వెళ్ళినా ఆత్మీయంగా పరామర్శిస్తూనే ఉంటుందనే విషయాన్ని ఈ కవితలో చక్కగా చెప్పారు 'వంగర'.

పచ్చని ప్రకృతిని హరిస్తూ, మానవ సంబంధాలను విషపూరితంచేస్తూ, నగరీకరణ నేపథ్యంలో కోల్పోతున్న మధురమైన, హృద్యమైన, ఎన్నో సున్నిత విషయాలను చక్కగా అక్షరీకరణ చేశాడు 'వంగర'. కాంక్రీటు కీకారణ్యంలో పల్లెతనం తల్లడిల్లుతూ, మనోగత సంఘర్షణలను కవితాత్మకంగా మలిచాడు.

విచ్ఛిన్నకర శక్తులు కుయుక్తులు పన్ని సాటి మనుషుల ప్రాణాలను ఫణంగా పెట్టి, శాంతికి విఘాతం కలిగిస్తూ, తమ రక్త దాహాన్ని తీర్చుకొనే విష ఘడియల్లో మనందరం చేయి చేయి కలుపుకుని సంఘటిత శక్తిగా మారి గుండె ధైర్యంతో ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలనే సందేశాన్ని 'జాగృతి గీతం' కవితలో భారతీయ పౌరునిగా తన వంతు కర్తవ్యాన్ని ధ్వనింపజేశారు 'వంగర'.

'మధుర వీచికలు' కవిత జ్ఞాపకాల వాహినిలో కొట్టుకుపోయే మనసున్న ప్రతిమనిషి మధుర జ్ఞాపకాల స్వగతమే!

తెలుగు భాష తీపి దనాన్ని సమపాళ్ళలో రంగరించి భాషాభిమానులందరిని రసరమ్య లోకాలలో విహరింపజేసే విధంగా రాసిన కవిత **'నా తెలుగు లోగిలి'.** తెలుగు భాష ఔన్నత్యాన్ని నిండుగా నింగికి ఎగసేటట్లు చక్కని నుడికారంతో ధ్వనింపజేశారు 'వంగర'.

అక్షర వాణికున్న అద్భుతశక్తి స్వరూపాన్ని ఆవిష్కృతం చేసిన కవిత 'శ్రేయ శంఖారావం'.

"గాయపడిన ప్రతీసారి జీవితం ఓ సరికొత్త గుణపాఠం నేర్చుకుంటుంది". అంటూ జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో **'యుద్ధం'** కవితలో చెప్పాడు.

'స్త్రీ' పురుషునికి సంపూర్ణత్వాన్ని ప్రసాదిస్తుంది. ఆమె మృదుమధుర స్పర్శతో జీవితం నిండుపున్నమిలా వెల్గొందే పూర్ణచంద్రికల్లాంటి భావ చిత్రాలు 'ఆమెలు'.

సమాజంలో స్త్రీల పట్ల జరిగే అన్యాయాలను ఎలుగెత్తి చాటుతూ తనకలం ద్వారా తీవ్ర నిరసనను తెలియజేశాడు 'వంగర'. స్త్రీలపై జరిగే పైశాచిక దాడులను ఎండగడుతూ, చట్టాలు కఠినతరం కావాలనే హెచ్చరికను ' **ఓ విషాదం విరబూసిన వేళ', 'సవ్యశాసనం', 'భేరి', 'గాయపడిన గేయం"** కవితల్లో ధ్వనింపజేశాడు.

ఖాకీలు అమాయక గిరిజన వనితలపై చేసిన అత్యాచారకాండ అక్షరాకృతిని ఇస్తూ.. కొండ, కోనల సాక్ష్యంగా ప్రశ్నించిన కవిత 'కంకణం'.

అభద్రతా భావంతో జీవితాల్ని నెట్టుకొస్తున్న భీతావహులకు భుజం తట్టి ధైర్యం చెప్పే కవితే **'ఒక్కడు చాలు!'** మనిషికి మనిషే సాయపడుతూ మానవత్వాన్ని మళ్ళీ పరమళింపజేయాలనే ఆశావహ దృక్పథంతో ముగింపు నివ్వటంతో నేటి ముష్కరులకు ఓ హెచ్చరిక చేశాడు 'వంగర'. దీనినే ఈ కవితా సంకలనానికి పేరు పెట్టడంలో కవి ఆంతర్యం అదే!

ఉద్యమం అణచటానికి ప్రయత్నిస్తే.. ఎలా కబళించి వేస్తుందో **'జ్వలన గీతం'** కవితలో స్ఫూర్తిదాయకంగా అక్షరబద్ధం చేశాడు.

భారత స్వాతంత్ర్య సంగ్రామం మొదలుకొని.. నేటి అణుపాలన పరీక్షల వరకు దేశంలో చోటు చేసుకున్న ప్రతీ అంశాన్ని వదలకుండా చక్కని పదజాలంతో చిక్కని భావధారతో హృద్యంగా మలిచాడు **'నాందీ ప్రస్థానం'** కవితలో. మణిపూసలాంటి ఈ కవిత కవి యొక్క నిబద్ధతకు ఓ మచ్చు తునక!

ఆకలి భూతం **'గుప్పెడు మెతుకుల కోసం'** మధురమైన బాల్యాన్ని బలిగొన్నవైనం **'జీవ(న) చిత్రం'** కవితలో చూపారు 'వంగర'.

'మజిలీ', 'జీవితం', 'మహోదయం', 'మహావిష్కరణం' 'జ్యోతిర్మయం', 'రాదారి', ప్రతిజ్ఞ 'యుద్ధమే చేయాలి' ఇత్యాది కవితల్లో సమాజంలో జరిగే అనేక అన్యాయాలను ఎదిరిస్తూ, భుజం తట్టి ధైర్యం చెప్పడం దర్శించవచ్చు.

రైతుల కన్నీటి కథలను అక్షరబద్ధం చేస్తూ, పల్లెలు భస్మం అవుతున్న విషాద సంఘటనను కవితాత్మకంగా మలిచి మన ఉనికికి పల్లెలే ఆధారమంటూ.. పల్లెలను బతికించుకుందాం..అంటూ **'పల్లె తగలబడుతోంది'** అనేక కవితలో చక్కగా రాశాడు.

మాంటిస్సోరి విద్యా వ్యవస్థ విష సంస్కృతిలో **'అమ్మ'** అనే కమ్మని పిలుపు కూడా భూతుపదమై పోవడం శోచనీయం. మాతృభాషలో పలికిన చిన్నారి పట్ల గురువు విధించిన దండన తెలుగు గడ్డపై జరగడం దురదృష్టకరం. ఈ జరిగిన పరాభవాన్ని కళ్ళకు కట్టినట్టుగా రాశాడు **'గాయం'** కవితలో.

మనిషి జీవితంలోని వివిధ దశలను కవితాత్మక ధోరణిలో మలిచిన కవిత **'నీడల ప్రవాహం'** ఇదే చివరి కవిత. ప్రభాతంలో మేల్కొన్న బాల సూర్యుడు.. తీక్షణ కిరణ సముదాయంతో చండ ప్రచండంగా సాగుత.. సాయం సంధ్యా సమయానికి పడమటింట నిష్క్రమించడం.. మనిషి చరమ దశకు సంకేతం. భౌతిక ప్రపంచంలో మనిషి పరుగులన్నీ **'నీడల ప్రవాహాలే'** అంటూ వేదాంత ధోరణిలో ముగించడం వాస్తవానికి అక్షర రూపం ఇవ్వడమే!

పరిణతతో, మంచి పదజాలంతో , భావధారతో కొనసాగిన ఈ కవితా ప్రస్థానం 'వంగర పరమేశ్వరరావు' తొలి సంకలనం మాత్రమే! జాతిని మేల్కొల్పే దిశగ సాగిన 'ఒక్కడు చాలు', కవిత సంకలనం నిజమైన కవితా ప్రియుల దాహం తీరుస్తుంది. ముందు ముందు మరిన్ని మంచి కవితలతో మరో సంకలనాన్ని వెలువరించాలని ఆకాంక్షిస్తూ..

ప్రతులకు: వంగర పరమేశ్వరరావు
ఇ.నెం.21-7-10, భావనా రుషిపేట
పేరాల-523 157
చీరాల మండలం, ప్రకాశం జిల్లా
సెల్: 8143237847

– షేక్ రఫీ
సెల్: 8106271810

ఎటూ తేల్చని ఏ.వో.

అనుభవాలు పాఠాలు-8

ప్రతి వ్యక్తీ, ఈ అనంత జన ప్రవాహంలో 'సమూహంలో ఒకడు'గా జీవిస్తున్నవాడే!

ప్రతివ్యక్తీ, రోజూ ఏవేవో కొత్త అనుభవాల్ని ప్రోవు చేసుకుంటున్నవాడే!

ప్రతివ్యక్తీ, బ్రతుకుబడిలో పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థే!

ఆ వ్యక్తిని ఆవరించుకుని తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, సహాధ్యాయిలు, ఉపాధ్యాయులు, ఉద్యోగంలో చేరాక పై అధికారి, సహ ఉద్యోగి, సబార్డినేటులు, ఆ సంస్థతో లావాదేవీలు నడిపే వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు, ఇంటిచుట్టూ ఉన్న ఇరుగు పొరుగూ, రోజూ 'వాకింగ్'లో కనబడే పరిచయస్తులు ఇలా వీళ్ళందరితోనూ అనుభవాల్ని ప్రోవుకుంటున్నాడు.

ప్రతీ అనుభవం- తనది కావచ్చు లేదా ప్రక్కవారిది కావొచ్చు- లోంచి పాఠాలు నేర్చుకుంటూ ముందుకు సాగటంలోనే విజ్ఞత ఉంది. ఏడున్నర దశకాల కూర చిదబంరం జీవితంలో ఎదురైన అనుభవాలు, వాటిలోంచి నేర్చుకోగలిగే పాఠాలే ఈ "అనుభవాలు-పాఠాలు"-!

– సంపాదకులు

కొందరు ఏ ఒక్క అభిప్రాయము మీద స్థిరంగా ఉండరు. ఓ పనిచేయాలి అన్న ఆరాటం; తీరా చేసాక, ఆ పని గురించి ఎన్ని విమర్శల్ని ఎదుర్కోవాలో అన్న ఆందోళన. వీరంతా ఎ్శ ఎవ అ్శ్శ్శ ఎవ లు. షేక్స్‌పియర్ నాటకంలోని హామ్లెట్ పాత్రలు.

అది ఒక ప్రభుత్వ కంపెనీ. పారిశ్రామికవేత్తలకు సులభ పద్ధతి మీద ఋణాలిచ్చి రాష్ట్రంలో పారిశ్రామికీకరణ పెంచాలన్న సదుద్దేశ్యంతో స్థాపించిన కంపెనీ.

ఆ ప్రభుత్వ కంపెనీలో నేనో చిరు చిరు ఉద్యోగిని. నా హోదాను తెలుగులోకి అనువదించి చెబితే "క్రింది తరగతి గుమస్తా" అని అర్థం. ప్రభుత్వ వ్యవస్థలో ఎన్నో విషయాలు ఆచితూచి వ్యవహరించాలి. మన మనిషెవరో మన శత్రువు ఎవరో తెలియదు. ఒక్కోసారి మిత్రుడు అనుకుని ఆనుపానులిచ్చేసరికి వారు శత్రువులై బయటపడి మన మాటల్ని మనపైనే ఆయుధాలుగా ప్రయోగించుతారు. అపుడు అలా గోతిలో పడ్డ వాడిని ఆదుకోవడానికి ఎవరూ ముందుకు రారు. మానవతా భావంతో ఎవరైనా ముందుకు వచ్చి చెయ్యందిస్తే, వారికి లేనిపోని ఉద్దేశాలు అంటగడతారు.

ఏదో విషయంలో నన్ను మా ఏ.వో. (ఎకౌంట్స్ ఆఫీసరు) తన క్యాబిన్‌కు పిలిపించుకున్నాడు. కొద్దిరోజుల్లోనే గవర్నమెంట్ ఆడిట్ మొదలవుతుందని దాన్ని ఎదుర్కోవటానికి నేను సమర్థవంతుడనని నాకు 'కాకా' పడుతున్నాడు.

ఇంతలో ఓ ఆగంతకుడు.. ఏదో కంపెనీ మేనేజరు.. మా బాసు క్యాబిన్‌లోకి వచ్చాడు. ఆయన ఒలికించే వినయం, మా బాస్‌పట్ల విధేయతా చూస్తుంటే.. రాజాస్థానంలోని వందిమాగధులు గుర్తుకు వచ్చారు. ఇదంతా మాబాస్‌ని పొగడే పర్వమే కనుక ఆయన వైభవం మాలాంటివారు చూచి గుర్తించాలనే ఉద్దేశ్యం ఉన్నవాడు కనుక నన్ను మా బాసు తన క్యాబిన్‌లోంచి బయటకు పంపెయ్యలేదు. నేను వెళ్తానని లేవబోయినా, కూర్చోమని సైగ చేసాడు. గత్యంతరం లేక వారి మాటలు వింటూ కూర్చుండిపోయాను.

ఆ ఆగంతకుని మాటల సారాంశం: మా సంస్థ వాళ్ళ కంపెనీకి పెద్దమొత్తం అప్పు ఇచ్చింది. అప్పుడప్పుడు "ఆ అప్పు తీసుకున్న కంపెనీ స్థితిగతుల్ని "ఇన్స్‌పెక్షన్" చేసి నివేదిక ఇవ్వాలి. ఆ ఆగంతకుడి కూతురు పెళ్ళి, ఇన్స్‌పెక్షన్ తేదీ రెండూ "క్లాష్" అవుతున్నాయి. అందుకని ఇన్స్‌పెక్షన్ తేదీని వాయిదా వేయించమని వినతి.

ఏకళనున్నాడో మా బాసు. తక్షణం ఫైలు తెప్పించి ఇన్స్‌పెక్షన్ వాయిదాకై ఉత్తరం డిక్టేటు చేసాడు.

ఆ ఆగంతకుడితో "చూసావా నేను సహకరించబట్టి నీ కూతురు పెళ్ళికి నువ్వు అటెండ్ కాగలుగుతున్నావు!" అన్నాడు.

ఆ ఆగంతకుడు మళ్ళీ స్తోత్ర దండకం అందుకుని "అయ్యా మీరు చేసిన మేలు ఎంతో గొప్పది. విలువైనది. మీరు కనుక చేసారుగానీ..." ఆయన మాటలకు మా బాసు అడ్డు తగిలాడు.

"ఆపవయ్యా బాబూ! ఇదంతా నువ్వు బయట ఎక్కడైనా అన్నావంటే నీకు నాకూ 'లాలూచీ' అంటగట్టగలరు" అన్నాడు.

ఆ ఆగంతకుడు తెల్లబోయాడు.

మొదట పొగడితే తప్ప ఫైలు తెప్పించుకోలేదు. సాయం చేసావని పొగడితే ఇలా అంటున్నాడు.

ఇప్పుడు ఏం మాట్లాడాలో తెలీక కనీసం 'థాంక్స్' చెప్పినా ఎటుపోయి ఎటు చీవాట్లు తినవలసి వస్తుందోనని ఇన్స్‌పెక్షన్ వాయిదా ఉత్తరం అందుకుని బయటపడ్డాడు.

-కూర చిదంబరం
సెల్: 8639338675

తిరునగరీయం

పద్యమవని ఎపుడు పాతదై పోదురా
నవ పథమ్ము నందునడచిపోవు
పద్యశారదుకును ప్రణతులర్పింతును
తిరునగరిది మాట తిరుగులేదు.

నన్నయ్యార్యు నుండి నాదాక పద్యమే
పద్యమందు కవిత పరిమళించు
పద్యమనెడి శిష్ట ప్రక్రియ-గొప్పది
తిరునగరిది మాట తిరుగులేదు.

అలతి అలతి పదములందు తిక్కనకైత
ఎఱ్ఱనార్యు పద్యమెంతొ సొగసు
జీవనదిగ పారు శ్రీనాథకవివాక్కు
తిరునగరిది మాట తిరుగులేదు

తేనెలొలుకునట్టి తెలుగు పద్యమ్మేది?
అమృత సమము పోతనార్యు పలుకు
పద్యవైభవమ్ము భాగవతమ్మురా!
తిరునగరిది మాట తిరుగులేదు.

సుద్దులెన్నొ చెప్పు బద్దెన పద్యము
ఆటవెలది, వేమనార్యువాణి
పాపహరము సుమ్ము గోపన్న పద్యము
తిరునగరిది మాట తిరుగులేదు.

– డా॥ తిరునగరి
సెల్: 93924 65475

పల్లె-ప్రకృతి

క్రొత్త అందాలతో
పల్లె పులకరించి నవ్వుతోంది
శ్రావణశోభ వెల్లివిరియగానే
నేలమీద పూలు చల్లినట్లు
సీతాకోక చిలుకల జాతర

రోడ్డుకిరువైపులా
చెట్లు తోరణాలై నిలవగా
పల్లె తుళ్ళితుళ్ళి నవ్వుతోంది

తొలకరి చినుకుల
పలకరింతకు మట్టివాసనల
మంచి గంధం తనువంతా పులకరింపజేస్తోంది

చేనుల్లో ఆటపాటలు
పరినాట్లలో పాటలు
ఊరు రంగుల వర్ణచిత్రం
కులమత భేదాలు తెలియని
సమైక్య జీవిత సంగీతం

పక్షుల కిలకిలరావాలు
సంగీతపు సరిగమలు పాడుతుంటే
చెఱువు గట్టుమీద కొంగల ఆనవాళ్ళు
కొబ్బరిచెట్లు.. తాటిచెట్లు
కలిసిపాడే సంగీతపు గాలి
ఊరికి మేలుకొలిపే ప్రభాత గీతాలు

అప్పుడు ఇప్పుడు ఎప్పుడు
పల్లెలు స్వచ్ఛతకు నిదర్శనాలు
కల్మశంలేని మనసుల.. మనుషులు

-సిరిసిల్ల తిరుపతి
సెల్: 9440492875

యుగాంతం

నేలపై నడిచే నెలవంకలు
వెన్నెల వీధులన్నీ
తమ తోబుట్టువుల చిరునామాలు
అని భ్రమపడి స్వతంత్రంగా జీవిస్తుంటే
మట్టిలో కలిసేదాకా వెంటాడే యమపాశాలు
మసిపూసి బ్రతుకులు మింగేసే బ్లాక్ హోల్స్

ప్రకృతిని పంజరాన
బంధించినా భద్రత లేదే!
చుట్టూ ఉన్న ఊచలన్నీ
మగువను మనిషిగా
గుర్తించలేని ఊసరవెల్లి లేమో!

ఒక్కోసారి చిరుగాలి స్పర్శకు కూడా
భయాందోళనలను
చిందిస్తుంది స్త్రీ నెత్తురు

అయ్యో పాపం "ఆమె"
అనని రోజు ఒకటి ఉందా?
మృగావాంఛకు బలి అవుతూ
ఆడపిల్ల నెత్తురోడని
ఊరొకటుందా?

కలుపు మొక్కలపై జాలిపడి
ప్రాణభిక్ష పెడుతూ
విలువైన పంటను కోల్పోవడమే న్యాయమా?

ఆడపిల్లను పుట్టనివ్వరు కొందరు
పుడితే బ్రతకినివ్వరు మరికొందరు

అద్దె గర్భాలు కూడా
దొరకని పరిస్థితి రావచ్చు
అదే యుగాంతం.

– సుజనా రాజు
సెల్: 9881496122

మిత్రుడొకడు...

తలుపులన్నీ మూసుకుపోయిన వేళల్లో
తలపులన్నీ వాడిపోయిన వేళల్లో
ఆయువు లెక్కెడుతూ వేధించే క్షణాల మధ్య
వేలుపట్టుకు నడిపించే మిత్రుడొకడు కావాలి

దారులన్నీ దారుణ బుణపాశాలైనవేళ
బారులుతీరిన కష్టాలు భయపాశాలైనవేళ
ఎడారి గుడారమై విరులూ ఝరులూ విలపిస్తున్నవేళ
దయచూపే బాంధవుడిలా మిత్రుడి చూపొకటి కావాలి

కలలూ కాంతులను చిదిమేసే పరుగుల ప్రపంచంలో
విలవిలలాడుతూ వెలిసిపోయిన జీవితాలు
సంకుచితమనుషుల చీకటికురుల్లో చిక్కుకుంటే
చిక్కుతీసే దువ్వెనలాంటి మిత్రుడి నవ్వొకటికావాలి

బతుకు ఆత్రాన్ని పరిహసించే చలి రాత్రుల్లో
తీరని బాకీలాంటి బాధ్యతలు గడ్డకట్టిస్తుంటే
బంధాల మోపును ఆశల క్షణాలతో చుట్టగలిగే
ఉషోదయంలాంటి మిత్రుడి స్పర్శిప్పుడు కావాలి

-సి.యస్.రాంబాబు
9490401005

తానా(ఉత్తర అమెరికా తెలుగు సంఘం)
కవి చిగురుమళ్ళ శ్రీనివాస్ సంయుక్త నిర్వహణలో.....

"అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన"

(జనవరి 6న పుస్తకాల ఆవిష్కరణ జరుగనున్న సందర్భంగా ప్రత్యేక వ్యాసం)



భద్రాచలంకు చెందిన పద్యకవి శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ వంద శతక పుస్తకాలను వెలువరించి..ఉపరాష్ట్రపతి భవన్, ఢిల్లీలో భారత ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారిచే ఆవిష్కరింపజేసుకుని... తెలంగాణ రాజ్ భవన్‌లో రాష్ట్రగవర్నర్ గౌ॥శ్రీ డా॥తమిళిసై సౌందరరాజన్ గారి ప్రశంసలందుకున్నారు. వంద పుస్తకాల ఆవిష్కరణ విశ్వవ్యాప్తంగా ఆవిష్కరింప చేసుకుని పద్యానికి పట్టాభిషేకం చేసిన ఘనత శ్రీనివాస్‌కు ఉంది.

వంద శతక పుస్తకాలను వెలువరిం, అంతటితో ఆగకుండా, వృక్ష శతకంను వివిధ పాఠశాలల్లో (ప్రపంచవ్యాప్తంగా) లక్షలాది మంది పిల్లలతో కంఠస్థం చేయించి, పద్యగానం చేయించి లక్షలాది మొక్కలు నాటించటం వంటి గొప్ప కారక్రమాలను నిర్వహింప జేశారు.

చిన్నారులు అత్యంత ఆసక్తితో పద్యాలను కంఠస్థం చేసి పద్యాలను అక్కున చేర్చుకున్నారు.

ఈ క్రమంలోనే "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ" నానుడిని నిజం చేస్తూ తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(తానా) మరియు శత శతకకర్త శ్రీ చిగురుమళ్ళశ్రీనివాస్ సయుక్త నిర్వహణలో జనవరి 6వ తేదీన అమ్మ, నాన్న, గురువు శతకాలకు సంబంధించి పద్యార్చన జరుపడానికి నిర్ణయించడం స్వాగతిం చదగింది.

పుస్తకాల్లోని పద్యాలను ప్రపంచ వ్యాప్తం గా లక్షలాది మంది బాల,బాలికలు వివిధ పాఠశాలల్లో కంఠస్థం చేసి, ఏ పాఠశాలలోని విద్యార్థులు ఆ పాఠశాలలోనే సమావేశమై సామూహికంగా గానం చేయబోతున్నారు. ఇంతటి ప్రాశస్త్యాన్ని కలిగివున్న గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు నిర్ణయం తీసుకున్న "తానా" సంస్థ అధ్యక్షుడు శ్రీ తాళ్ళూరి జయశేఖర్ వారి బృందం సభ్యులు అభినంద నీయులు.

తెలుగు భాష పట్ల మన సంస్కృతీ సాంప్రదాయాల పట్ల మానవీయ విలువల పట్ల అపారమైన శ్రద్ధాభక్తులున్న తానా అధ్యక్షులు శ్రీ తాళ్ళూరి జయశేఖర్ గారు స్వయంగా హాజరై ఈ కార్యక్ర మాన్ని న్యూయార్క్‌లో ప్రారంభించడం శుభ పరిణామం.

తెలుగు సాహితీ చరిత్రలో ఓ అపూర్వక ఘట్టంగా నిలువబోతుంది. విశ్వవ్యాప్తంగా వివిధ పాఠశాలలోని లక్షలాది మంది విద్యార్థులతో పద్య ధారణ చేయించి గానం చేయించడం స్వాగతిం చదగింది. తల్లి దండ్రులు, పిల్లల మధ్య సత్సంబంధాలు పెంపొం దించు కోవడానికి.. పిల్లలకు వారి తల్లి దండ్రుల పట్ల ప్రేమను పంచడానికి దోహదపడే ఓ వినూత్న కార్యక్రమం ఇది!

అమ్మా, నాన్న, గురువు శతకాల్లో కవి శ్రీ చిగురుమళ్ళ గారు సరళత్వానికి పెద్ద పీట వేశారు. "అమ్మ" శతకంలో "అమ్మ మిన్న గుడిలొ అమ్మ కన్న" అన్న మకుటంతో పిల్లల్లో మాతృభక్తిని పెంపొందించేందుకు చక్కని అంశాలతో పద్యాలకు అక్షరాకృతినిచ్చారు.

"ఆటపాట నేర్పు– మాటలాడుట నేర్పు
నడక నేర్పు మంచి నడత నేర్పు
కట్టు బొట్టు నేర్పు – కట్టుబాట్లను నేర్పు
అమ్మ మిన్న గుడిలొ అమ్మకన్న "

అంటూ అమ్మ యొక్క ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. గుడిలో దేవత కన్నా మిన్న అమ్మ అని తేల్చి చెప్పారు.

"నాన్న" శతకంలో "ఘనుడు నాన్న త్యాగ ధనుడు నాన్న" అన్న మకుటంతో తమ పద్యాలను తీర్చిదిద్దారు.

ఈ శతకంలో నాన్న యొక్క గొప్పతన్నాన్ని చాటే పద్యాలు అడుగడుగునా కనిపిస్తాయి.

"బాటవేసేనెవరు – బాసటయ్యేనెవరు ?
కాసెనెవరు బరువు మోసెనెవరు ?
బాస చేసెనెవరు – బలము బందమెవరు?
ఘనుడు నాన్న త్యాగ ధనుడు నాన్న !"

అంటూ కవి నాన్నను ఉన్నతంగా ఆవిష్కరించారు.

ఇక "గురువు" శతకాన్ని "గురువు కన్న ఎవరు గొప్పవారు" అన్న మకుటంతో తీర్చిదిద్దారు.

ఈ శతకంలో గురువు విశ్వరూపాన్ని చూడగలం... సర్వ వృత్తులకు గురువే మార్గ దర్శకుడని విడమరిచి చెప్పిన తీరు బాగుంది.

"అక్షరములు నేర్పి అజ్ఞాన తిమిరమ్ము
పారద్రోలునట్టి భానుడతడు
దివ్యశక్తి పంచు – దినకరుం డకగాడు
గురువు కన్న ఎవరు గొప్పవారు"అంటూ గురువు పట్ల భక్తి భావం పెరిగే విధంగా కవి తమ భావాలను అక్షరాల్లో బంధించి పద్యాలకు జీవం పోశారు.

ఇలా మూడు శతకాలు ఉన్నతమైన ఆశయంతో రచించిన చిగురుమళ్ళ శ్రీనివాస్‌గారి కృషి అభినందనీయం. విశ్వవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు కంఠస్థం చేసి సదాచార సంపన్నుల వుతారని ఆసిద్దాం! ఈ సందర్భంగా తానా సంస్థ నిర్వాహకులకు, శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ గారికి అభినందనలు తెలుపుదాం..

–దాస్యం
సేనాధిపతి.
9440525544

తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ మా సంకల్పం..
– శ్రీ తాలూరి జయశేఖర్, తానా అధ్యక్షులు

తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ కోసం మా సంస్థ తానా పని చేస్తుంది. మన వారసత్వ సంపదను భావి తరాలకు అందించాలన్న మా సంకల్పంలో భాగంగా శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ, నాన్న, గురువు శతక పద్యాలను పిల్లలతో కంఠస్థం చేయించే బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. అమ్మ నాన్నను ప్రేమించడం గౌరవించడం వారి మాట మీద నిలబడటం.. వారి బాటలో నడవడం పిల్లలకు అవసరం. కనుక శతక పద్యాలను కంఠస్థం చేయడంతో పాటు వాటి సారాన్ని గ్రహించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కాంక్షిస్తున్నాము.



– తాలూరి జయప్రకాశ్

ప్రపంచ వ్యాప్తంగా పిల్లలతో కంఠస్థం చేయించడం ఆనందంగా ఉంది.
–శతక కవి శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్

పెద్దలు, పిల్లలందరూ అమ్మ, నాన్న, గురువులను గౌరవించాలన్న లక్ష్యంతో శతక రచన చేశారు. అమ్మ, నాన్న గురువుల ఔన్నత్యాన్ని తెలుసుకుని వారి పట్ల గౌరవ ప్రదమైన శ్రద్ధాభక్తులు పిల్లల్లో నిర్మాణం చేసే ఉద్దేశ్యంతో విశ్వవ్యాప్తంగా పిల్లలచే పద్యాలను కంఠస్థం చేయించే గొప్ప కార్యక్రమానికి ఉపక్రమించాము. ఈ సందర్భంగా తానా వారికి పిల్లలకు ధారణ చేయించే ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



–చిగురుమళ్ళ శ్రీనివాస్



వేడుకగా పాలమూరు సాహితి అవార్డుల ప్రదానోత్సవం

- ఘనంగా బాలల మొగ్గలు ఆవిష్కరణ
- పాలమూరులో బాలకవులు తయారు కావాలి – నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు

2018 సంవత్సరానికి ప్రసిద్ధ కవి, విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి రచించిన "మూలమలుపు" కవితా సంపుటికిగాను "పాలమూరు సాహితీ పురస్కారం"తో సత్కరిస్తున్న అతిథులు.

2017 సంవత్సరానికి ప్రముఖ కవి చిత్తలూరి సత్యనారాయణ రచించిన "నల్ల చామంతి" కవితాసంపుటికి గాను "పాలమూరు సాహితీ పురస్కారం"తో సత్కరిస్తున్న అతిథులు.

తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పది సంవత్సరాలుగా పాలమూరు సాహితి సంస్థ అందజేస్తున్న అవార్డుల ప్రదానోత్సవం వేడుకగా జరిగింది. 2017 సంవత్సరానికి ప్రముఖ కవి చిత్తలూరి సత్యనారాయణ రచించిన "నల్ల చామంతి" కవితాసంపుటికి, 2018 సంవత్సరానికి ప్రసిద్ధ కవి, విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి రచించిన ''మూలమలుపు'' కవితాసంపుటికి అందజేసింది. ఈ పురస్కారాలను డిసెంబర్ 25 న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వారికి పురస్కారంతో పాటు 3116/– నగదు, శాలువాలతో సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు సాహితి గత పది సంవత్సరాలుగా లబ్ధప్రతిష్టులైన కవులకు అవార్డులను అందజేయడం శుభపరిణామమన్నారు. పాలమూరు జిల్లాలో సాహిత్య కార్యక్ర మాలను విరివిగా చేపడుతున్న భీంపల్లి శ్రీకాంత్ ను ఈ సందర్భంగా అభినందిం చారు.

సభకు విచ్చేసిన మరొక అతిథి, 'బాలల మొగ్గలు' ఆవిష్కర్త, నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ బాలల గురించి చక్కని మొగ్గల కవితా సంకలనాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు.

పాలమూరు జిల్లాలో కూడా బాలకవులను తయారు చేయాలని కోరారు. వారికి తన నేటినిజం దినపత్రిక అండగా ఉంటుందని తెలిపారు. 'మొగ్గలు' ప్రక్రియ అనతికాలంలోనే అశేష జనాదరణ పొందడం గొప్ప విషయమన్నారు. ఈ ప్రక్రియలో ఎంతోమంది మొగ్గలు రాయడం, అవి ఆదరణ పొందడం విశేషమన్నారు. తెలుగు సాహిత్యంలో 'మొగ్గలు' ప్రక్రియ వేగంగా దూసుకుపోతున్నదన్నారు.

యువకవుల నుంచి సీనియర్ కవుల దాకా మొగ్గలను రాయడం దాని ప్రాసంగికతను తెలియ జేస్తున్నదన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ కవి కోట్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లా నుంచి కూడా కవులకు అవార్డులు అందజేయడం అభినందించదగ్గ విషయమన్నారు. తీసుకోవడమే కాదు ఇచ్చే సంస్కృతి పాలమూరు జిల్లాకు ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ బూర్గుల శ్రీనాథశర్మ పాలమూరు సాహితి అవార్డు విశేషాలను తెలిపారు. ఆత్మీయ అతిథి డాక్టర్ బోగ కోదండపాణి మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ విలువలు అడుగంటిపోతున్నాయని, వాటిని ఇంటినుంచే మన పిల్లలకు సంస్కారాన్ని నేర్పాలన్నారు.

వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని బాగుచేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ప్రముఖ యువకవి బోల యాదయ్య 'బాలల మొగ్గలు' పుస్తకంపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుంటి గోపి, కె.లక్ష్మణ్ గౌడ్, పులి జమున, సృజామి తదితరులు పాల్గొన్నారు.

'బాలల మొగ్గలు' కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న బైస దేవదాసు. వేదికపై వి. మనోహర్‌రెడ్డి, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ బూర్గుల శ్రీనాథశర్మ, డాక్టర్ బోగ కోదండపాణి, ఏనుగు నర్సింహారెడ్డి , చిత్తలూరి సత్యనారాయణ, విజేత వెంకటరెడ్డి, డా॥ గుంటిగోపి. తదితరులు.

మాటలు ఏడుస్తున్నై

ఇవాళ– మళ్లీమాటలు ఏడుస్తున్నై
అమ్మ, అక్క, చెల్లి
వీటికి అనుక్షణం
చిత్రహింసలు, మానభంగాలు
తప్పడం లేదు
ఎందుకు పుట్టామా?
మమ్మల్ని ఇంకా నిషంటువుల్లో
ఎందుకుంచారని
మనిషిని నిగ్గదీసి అడుగుతున్నై
తమకున్న అర్థాలు, నిర్వచనాలు!
భాష్యాలు, వ్యాఖ్యానాలు మరిచిన
కిరాతకుల కులాల మధ్య
ఎందుకు పడేశారని రోదిస్తున్నై
జన్మ స్థానాలను కామానికి
స్థావరాలు చేసుకుని
కామాలు పెట్టుకుంటూ పోతున్న
అడవి దున్నల్ని
మృగాల్తో కూడా పోల్చద్దని
ఘోషిస్తున్నై
రెక్కలు విచ్చని మొగ్గల బుగ్గలు
అగ్గిముక్కల్లో ఆహుతైపోతున్నై
నిరసన తెలిపే కొవ్వొత్తులు కూడా
కరిగి కన్నీరవుతున్నై
పట్టాలెక్కలేని చట్టాల చిట్టా
ముడుచుకుపోయింది
అవును, ఇవాళ మళ్ళీ మాటలు ఏడుస్తున్నై...

– చిమ్మపూడి శ్రీరామమూర్తి
సెల్: 9704177270

తల్లి వంటి చల్లని తరువు

ప్రాణం లాంటి పచ్చని పాదపం
మానవుల దుందుడుకు ఘోరాల గొడ్డళ్ళ చేత కూలుతున్నప్పుడు
ఒక భీకర రసాయన వాయు గోళం సమీపాన సంచరిస్తూ
విలయకాల ప్రమాద ఘంటికలను వినిపిస్తుంది!
నిభాయించుకోలేని బాధా తీవ్రతతో విలవిలలాడే మనస్సు
వంతల పరదై అవతరిస్తుంది!
నిలుకడ నిచ్చిన కొమ్మను విరిచే మర్కటం మదికి స్ఫురిస్తుంది!

దుర్భర వ్యయ భరిత వ్యవసాయపు వ్యధల భారంచేత ముసురుకున్న
అప్పుల ముప్పుల ముసురును చూసి తల్లడిల్లే అన్నదాత
తప్పని స్థితిలో తన పాడి పశువులను కబేళాలకు తరలిస్తుంటే
ఆ మూగ జీవుల విషాద వదన చిహ్నాలనూ
చెమ్మగిల్లి చిప్పిల్లే వాటి కన్నీటి కంటి పాపల చివర్లనూ చూస్తూ
నియంత్రించుకోలేని క్షోభతో గిలగిలలాడే గుండియ
రోదిస్తూ రోదిస్తూ దయనీయంగా ద్రవిస్తుంది!
సస్యకేదారాల ఆశ్రయం కోల్పోయిన అన్నపూర్ణ
అనాథలా ఎడారి పాలై విహ్వలిస్తుంది!
దూరాన కరవు రక్కసి ఇనుప గజ్జెల మ్రోత జనిస్తుంది!

కర్కశమైన కటికి చీకటి గూటిలో బందీయై
కామాంధుల వికృత బీభత్స చేష్టల పాశాలలో చితికి
స్రుక్కి స్రుక్కి చిక్కి శిథిలమౌతున్న అబల దురవస్థను చూస్తూ
సంబాళించుకోలేనంతటి యాతనాభరితమయ్యే స్వాంతం
అశ్రుజలపూరమై తన పరితాపాన్ని ప్రకటిస్తుంది!
విధిపై ఉన్న నా నమ్మకం తక్షణం వికటిస్తుంది!
మగతనపు నీచ నికృష్ట జుగుప్సాకర రూపం ఎదుట ప్రత్యక్షమౌతుంది!

అమానవీయ ఆచరణమై
స్వయంకృతాపరాధానికి ఉదాహరణమై
పర్యవసాన ఫలిత జ్ఞాన శూన్యమై
విష జ్వరంలా విజృంభిస్తున్న ఆధునిక మహా నగరీకరణ విధానం
అనేక జీవజాతుల అస్తిత్వాన్ని సమూలంగా నశింపజేస్తూ
వసుధ సహజవనరుల సత్త్వాన్ని క్రూరంగా కృశింపజేస్తూ
పంచతత్వాల పరిశుద్ధతను పాడుజేస్తూ
రుతుచక్ర గతులను కఠినంగా వక్రీకరిస్తూ
ఆత్మహత్యా సదృశ భయానక వాతావరణాన్ని సృష్టిస్తుంటే
చిత్తము బెగ్గిల్లి బెగ్గిల్లి ఛిన్నమౌతుంది!
ఊపిరి విషమౌతూ ఉనికి ఉద్విగ్నమౌతుంది!
మదగజపద ఘట్టనల వల్ల అణగే మట్టి పురుగు గుర్తుకొస్తుంది!
ఎండమావుల ఎరకు చిక్కే హరిణం గోచరిస్తుంది!
కార్పొరేట్ కామంధుల విద్యాబోధన కార్ఖానాలూ
కార్పొరేట్ రాబందుల వైద్య విధాన దుకాణాలూ
కార్పొరేట్ జిత్తుల వల్ల దివాళా తీసే బ్యాంకి దివాణాలూ
కార్పొరేట్ వ్యాపారవేత్తలకు
రాణింపు నిచ్చే కుటిల రాజకీయ ఫర్మానాలూ
సామాన్యులను పీడిస్తూ పిప్పి చేస్తుంటే
మానసం బలీయ బాధాఘాతంతో భగ్నమౌతుంది!
భవిష్యత్తు ప్రణాళిక పరివిగ్నమౌతుంది!
విపత్కాల సూచన విశదమౌతుంది!
రక్తపింజరి నోట నలిగే మండూక ఆర్తనాదం
దాపున ధ్వనిస్తుంది!
బలమీన దేశాల సంస్కృతిపై దేశీ ఉత్పత్తిపై
శ్రామిక శక్తిపై, భుక్తిపై రక్తిపై, ప్రకృతిపై
దానవీయంగా దాడి చేస్తున్న దగుల్బాజీ ప్రపంచీకరణ
మాయలమారి గుణమూ
అశక్త దేశాలను బలవంతంగా ఆక్రమిస్తున్న
అరాచక సామ్రాజ్యవాద మహమ్మారి వర్తనమూ
సాధు దేశాల శాంతి భద్రతలను సంకట పరుస్తూ సాగుతున్న
మూఢమత దురహంకార పూరిత
పీడాకర పీఠాల ముష్కర మఠాల
దురాకృతుల కరాళ నర్తనమూ
నన్ను దుస్సహ దుఃఖ పంజరాల పాల్చేస్తూ
నా భువిని గాఢ నిరాశా నిశావలయంగా మారుస్తుంటే
నా మానవతా అంతరంగం పొగిలి పొగిలి ఏడుస్తుంది!
నేల రాలే చెట్టూ, పసకోల్పోతున్న రైతు పనిముట్టు
స్త్రీ జాతి కన్నీటి బొట్టూ, సారహీనమౌతున్న అవని ఆయువుపట్టూ
బడుగులను హింసించే బడాబాబుల రాక్షస హస్తాల పట్టూ
చిన్ని రాజ్యాల చిరునవ్వునూ హరించే
అగ్ర రాజ్యాల కాపట్యాల జట్టూ
నన్ను కలతల్లో మునగజేస్తూ
కుమిలి కుమిలి కుండచేస్తుండగా
నా వర్ణాలు తడితడి కవితలై ప్రపంచమంతా వ్యాపిస్తాయి!
ప్రతిఫలాలుగా.. అప్పుడప్పుడూ
నను సముదాయించే కొన్ని శుభ సమాచారాలనూ
కొన్ని ఆశాధారాలనూ మోసుకొస్తూ నన్నూరడిస్తాయి!

– ఎరుకలపూడి గోపీనాథరావు
సెల్: 9848293119

మోయాల్సిందే...

ఆవేదనల తోటల్లో
ఆక్రోశపు క్రోటన్లూ ఉంటాయి
గడ్డకట్టిన మంచు స్వప్నాల్లా

ఆవిరైపోయిన ఆశలన్నీ
హరిత స్వప్నాల ఆనవాళ్ళే
దుశ్శాలువల మాటుదాగిన కవి దుఃఖంలా

రాలిన ఆకుల్లోంచి చెదిరిన కలలను
కలంతో పిండాలనేకదా నీ తాపత్రయం
అంగలేస్తూ కాలం కిసుక్కున నవ్వింది
కొత్త పల్లవులను పెకలించే కబంధులే ఎటుచూసినా

నిర్జీవనదిలా రాగాలతోట గొల్లుమంటోంది
పునరుత్థానపు పిలుపు కోసమే అన్వేషణ

పూరించని ఖాళీలా మనసంతా దుఃఖస్పర్శ
దూరతీరాల నావకు దుఃఖముంటుందా
నావికుడా..ఓడకు కాస్త ఓర్పు ఔషధాన్నివ్వు
పదాలన్నీ కవిత్వపు నురగలై పాదాలను చుట్టేస్తాయి

కనులజారే నీటిచుక్క అమ్మప్రేమలా హత్తుకుంటుంది
చీకటి నుదిటిపై సింధూరంలా జ్వలించే ఉదయం ఊపిరిపోయదు

కాలిబాటలో పల్లేరుకాయల్లా గుచ్చుకునే ప్రశ్నలు
ఎండిపోయిన పూలల్లా పరిమళంలేని జవాబుల మధ్య
జీవితాన్ని బాటసారిలా గమ్యంచేరేవరకూ మోయాల్సిందే

–సి.యస్.రాంబాబు
9490401005

నేటినిజం చందా వివరాలు

ప్రతి వారం ప్రచురిస్తున్న 'సాహితీ కెరటాలు' గల 'నేటినిజం' 260 సంచికలు + పోస్టల్ ఛార్జీలు కలుపు కుని **5** సం॥రాలకు రూ.**700/–**, **10** సం॥రాలకు రూ **1200/–** మీ చందాను 'నేటినిజం' తెలుగు దినపత్రిక పేరిట ఎం.ఓ. లేదా డిడిగానీ, ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.
'నేటినిజం' దినపత్రిక, ఎస్ఆర్‌టి–74, జవహర్‌నగర్,
హైదరాబాద్–500 020.

2020

నూతన సంవత్సరం.. ఆత్మీయ స్వాగతం

ఆశల సంవత్సరానికి.. ఆత్మీయ స్వాగతం
కొత్త ఆలోచనలు, కొత్త ఆవిష్కరణలు, కొత్త ఆచరణలు
సంబరాలు అంబరాన్నంటే క్షణం
నింగి, నేలా నవకాంతులతో కళకళలాడే క్షణం.
ఆకాశమే హద్దుగా కొత్త జీవితానికి తెరతీసే క్షణం
2020ను దీపకాంతుల నడుమ మన బంగారు భవిష్యత్తును ఆహ్వానిద్దాం. ఆస్వాదిద్దాం.

- ఎం.ఎన్. విజయకుమార్
సెల్: 9441089035

2020 నూతన సంవత్సర శుభాకాంక్షలు

తే.గీ: నూత్న సంవత్సరమ్మిచ్చె నూతనముగ
తప్త కాంచన రీతియా తత్వమెరిగి
నేటవ స్వపతోధ నిత్యమా జ్ఞాన మెంగి
సంప్రధారణతో మనము సంతసమ్ము నెంగి

కు.వి: వదన సీమ నెప్పుడు ముదముతో కలిగి స
త్సంగము సహవాస సత్వమెంగి
రయమున విశ్వనాథి రాగద్వేషములను
యుక్త గీతి పాడు యుబ నైరింగి

తే.గీ: భావ ప్రభావ ప్రదీప్త మా భానురీతి
కాంతి గలిగి కాల గమన క్షణమెంగి
క్షేమము సహజ గుణాంచైన క్షణము నైన
ఉస్త మొనరింపదకు సమయ దీప్తి నెంగి

—దాసరి వెంకటరమణ
ఎఫ్బి నుండి.

2020 కి లేఖకుడిని నేను !

కాలం భూమిలా తిరుగుతూ
12 గంటల అర్ధరాత్రి దాటింది
అంతే కాలం పేరు మారింది ---
2020 కొత్త అంకెల శంఖ నాదం !
అంతే చప్పట్లు కేకలు కేకులు
ఆటలు పాటలు
టప టప టపాకులు
కాలం రాజుకు

ఇంకా ఏ మరక పడని కాలం
ఆనందం లేదు - దుఃఖం లేదు
ప్రస్తుతానికి స్థిత ప్రజ్ఞ 2020

కొత్త సంవత్సరానికి ఎప్పటిలాగే
ఉచ్ఛ్వాస నిశ్వాసల డైరితో
విరామమెరుగని
కలం ఆపని లేఖకుడిని నేను
కాలం అనుభూతే నా అనుభూతి !

ఇక 2020 వత్సరంలో
చీకటి లేని దిశలే ---
అర్ధరాత్రైనా పట్ట పగలులాగే
భయమెరుని భరోసాలు !
ఎవరూ భయమేస్తుందనరు !

2020 పేర రాఖీఖీ వంతెనలన్నీ
బలగంగా ఫిరంగులే !
కన్నీటి గంగ పారదు !
మూడవ కన్నుగా
"సజ్జనులు" 2020 లో
ఇంకా ఎక్కువగానే ఉంటారు
ధర్మ సంస్థాపనగా --
రక్ష రక్ష 100 శతమానభవతి
అంటూ క్షణ కాలంలోనే
ప్రత్యక్షం కాంతి వేగంగా !
2020 అందరి ఆశల ట్రోఫి !

అవును !
కొత్త డైరీతో
2020 సంవత్సర అనుభూతులకు
నేను ఇప్పుడు లేఖకుడిని
ప్రాణ కాలమా
నీ సంతోషం నా రాత
నీ బాధ నా ప్రాణ లిపి !
ఏదైనా ధర్మ సంస్థాపనే !
ఆగని కలంతో కొత్త సంవత్సరానికి
నిండు డైరితో
ఎప్పటిలాగే పాత లేఖకుడిని నేను !

- కందాళై రాఘవాచార్య
9908612007

వచ్చుకాలము

రెండు ఇరవైలకు సాదర స్వాగతం
శతాబ్దంలోని దశాబ్దాలు కదిలిసాగుతున్నాయి
దశాబ్దపు చివరి అంకానికి లేచిన తెరను
తొలగించి పరచుకునే వెలుగును స్వాగతిద్దాం.

కాలాన్ని గమనించటమే మనం చేయగలిగేది
గమిస్తూ పురోగమిస్తూ పథనిర్దేశం చేస్తుంది
కొత్తదనాన్ని కొంగ్రొత్తగా ఆహ్వానించటం
నిర్ణయాలేవో తీసుకోవటం మనకు కొత్తకాదు.

గతేడాదితో ఎవర్నో పలకరించలేకపోయాం
అనుకున్న ఏదో క్షేత్రం దర్శించలేకపోయాం
ఇవ్వాలనుకున్నవేవో ఎవరికో ఇవ్వలేకపోయాం
ఏదో ఎవరికో చెప్పాలన్నదీ చెప్పలేకపోయాం

కొన్ని ఆనందాలకుప్పొంగామని
కొన్నిచేదుమాత్రలుమింగామని
వత్సరకాలవిశేషాలను గుర్తుచేసుకుంటాం
వచ్చుకాలము మెచ్చదగ్గదికావాలని ఆశిద్దాం.

డాక్టర్ చక్రపాణి యిమ్మిడిశెట్టి
సెల్: 9849331554

కొత్త పేజీ మొదలు

గతం చేతి వేళ్ళు సుతిమెత్తగా
వదిలి పెడుతూ,
నేటి నిజం,నింగి భవితవ్యాన్ని
అందుకోవాలని ప్రయత్నం.
జ్ఞాపకాల నెమలీకలను
భద్రంగా దాచి, గుండె గుమ్మంలో
ఎదురుచూస్తుంది కొత్తదనం కోసం.
నిన్నటికి,రేపటికి సంధి వారధిలా
నూత్న ఒరవడులకు సారథిలా

ఊహల కుంచెతో బొమ్మలు గీస్తూ,
వూపిరి నింపిన కలల శిల్పం చెక్కుతూ,
ఘడియ అనే రాత్రి రెప్పలను తెరుచుకొని,
వెన్నెల పలువరుసతో ఆహ్వానిస్తోంది
కొత్త వత్సరం,

తెచ్చింది ఎంతో సంబరం.
కాలాల తలుపుల తాళాలు తీసి,
అనుభవాల ముడతల,
మడతలు సరిచేసి,
మరో అధ్యాయపు పేజీలలో
నలిగి పోయిన పాతని ,
ఆశల అక్షరాల నగిషీలు దిద్దాడానికి,
లక్ష్యాలను బ్రతుకు కాగితంపై
అందంగా రాస్తుంది,
భవ బంధాలను పెంచుతుంది,
సమ సమాజ నిర్మాణంగా,
స్వాగతిద్దాం వత్సరాన్ని సగౌరవంగా.

-సముద్రాల శ్రీదేవి
9949837743

అనుభూతి-అనుభవం

అభిరుచిని
మధించకుండ
అనుభూతిని పొందలేము

రసాలము
రసనాగ్రమంతు చూడనిదే
రుచి నాస్వాదించలేము
భుజించినది
జీర్ణించుకోనిదే
శక్తిని పుంజుకోలేము

అనుభవాన్ని
రంగరించనిదే
అందలమెక్కలేము
జీవితాన్నిపరించనిదే
నగ్నసత్యాన్ని
అర్థం చేసుకోలేము.

కృషిని దాటవేస్తే
మసే మిగులుతుంది
స్వార్థం పురివిప్పితే
పతనమే మిగులుతోంది.
నూతన అన్వేషణలకు
సిద్ధమౌదాం
నూతన సంవత్సరంలో
శాంతి సౌభాగ్యాలను సాదిద్దాం.

- తల్లోజు
యాదవాచార్యులు

మెరుపులు

బాబరు కూల్చినాడు
రాముని ఆలయము
శివాజీ నిర్మించాడు
హిందు సామ్రాజ్యము

హిందూ ముస్లిములు
భాయి భాయి
వదలండి ద్వేషాలు
కలపండి చేయి

రాముడన్న రహీమన్న
ఒక్కటే నోయి
హిందువన్న ముస్లిమన్న
భారత పౌరులోయి

మజీద్ మందిరము
ప్రార్థన స్థలము
తెలుసుకుంటే మనము
మర్చెము ద్వేషము

భగవద్గీత ఖురాను
పవిత్ర గ్రంథాలు
మానవులకు నేర్పును
మమతాను రాగాలు

మార్చినారు మూలాలు
పట్టినారు పంతాలు
చెప్పవద్దు గొప్పలు
పడతారు తిప్పలు
సంక్రాంతి ముగ్గులు
వాకిలిలో రంగులు
వేస్తారు మహిళలు
చూపుతారు కళలు

ముగ్గుల పోటీలు
మురిసెను మహిళలు
అవుతిరు విజేతలు
పొందుతారు బహుమతులు

రంగుల ముగ్గులు
రమ్యమైన ముగ్గులు
పడుతుల చేతులు
వేస్తాయి ముగ్గులు

చెల్లెలి ముగ్గులకు
వాకిలి మురుస్తుంది
అక్క ముగ్గులకు
పుడమి పులకరిస్తుంది

ఇంద్రాణి ముగ్గులు
ఇంద్రధనుస్సు ముగ్గులు
లక్ష్మీదేవి పాదాలు
ఇచ్చెను సంపదలు

చుక్కల ముగ్గులు
చక్కనైన ముగ్గులు
మహిళల ప్రతిభపాటవాలు
మనోవికాసానికి బాటలు
ఆకులు రాలిన
వృక్షం చిగురిస్తుంది
వృద్ధాప్యం వచ్చిన
జీవితం మోడువారుతుంది

ఆశకు హద్దుండదు
మనసుకు తీరికుండదు
కోరిక వదలదు
మనసు చావదు

చింత చచ్చిన
పులుసు చావదు
వయసు మీరిన
వాంఛ తీరదు

మేఘం నిండితే
వర్షం వస్తుంది
దుఃఖం నిండితే
కన్నీరు వస్తుంది

చమ్మాశ్రీ
సెల్ 9441333315

ఓ 2020...

రెండువేల ఇరవై
కాకూడదు బరువై
సాగాలి సుఖమై
సందడితో నిండుగై !!

కలలన్ని పదునై
కలలను తీర్చాలి
గలాలన్ని ఒక్కటై
తెలుగుకు జైకొట్టాలి !!

మాతృభాష వెలుగై
మధురంగ నిలవాలి
ఒక్కొక్క హృదయాన్ని
తట్టి లేపాలి !!

అమ్మానాన్నలు గురువై
మంచి భోదించాలి
చెడుఏమో కరువై
గౌరవం కురిపించాలి !!

లేమి లేకుండ
కలిమి కలగాలి
బలిమి లేకుండ
బాధ్యత పెరగాలి !!

విజయాలు వరియించి
విలువ తేవాలి
అపజయాలు త్రుంచేసి
ఆదుకోవాలి !!

పోకిరి కతలన్ని
పోడగొట్టాలి
సోమరి తన్నాన్ని
వెనకకు నెట్టాలి !!

బతుకంటే భవితని
యువతకు తెలపాలి
జీవితమే ఘనచరితని
కష్టము నేర్పాలి !!

యువతులకు ధైర్యాన్ని
నూరి పోయాలి
పిచ్చి పనులన్ని
స్వస్థి పలకాలి !!

మీరు యువతులు
దేశ భవితలు
వేయాలి అడుగులు
కావద్దు క్షతగాత్రులు !!

చదువు సంధ్యలు
వెలిగి పోవాలి
సంస్కారాలు సభ్యతలు
ఉట్టి పడాలి !!

మెండైన వర్షాలన్ని
నిండుగ కురవాలి
పాడి పంటలన్ని
పరవ శించాలి !!

-తాండ్ర చిరంజీవి
9959180762.

నిజదేశోభవ...

(జనం కోసం, సమాజహితంకోసం, శ్రమైక జీవనపథాన సాగుతున్న శ్రామికదైవాలకు అంజలిఘటిస్తున్న శీర్షిక..)

మత్స్యకారులకు నమస్కరింతు!

-దోరవేటి
సెల్:9866251679

చ॥ నదులలోన మునిగి ఘన మీనరాశిని
తెచ్చి జగతి జనుల కిచ్చుచున్న
నీదు చెమట ఎంత నీరాయెనో జూచి
మత్స్యకార! నీకే నమస్కరింతు!

చం॥ చెరువులు వాగులన్ నదులు చిన్నవి పెద్దవి యేరు లన్నిటన్
దిరుగుచు కాల్వలందున్నను తీవ్రముగా శ్రమకోర్చి చేపలన్,
చురుదన పొద్దు పిలతల నమాంతము బట్టగ నేర్చినావు భీ
వర! శరధిన్ మథించుచు నపారనిధుల్ నాని తెచ్చు మిత్రమా!

సీ॥ వలలనల్లి వేయగలవు చేపలకు, నీ
వలన వలకు పేరు గలగెనాలను
వలపు పేరుతోడ వలవేసి యింతులన్
నలపు దుష్టమతుల నలపు చూడు!

ఉ॥ నీకడ మత్స్యసంపద నసేకముగా నాని చప్పరించు లో
భకరులైన మానవులు నంచితమౌ భవదీయ విక్రయా
నీకపు అంగడుల్ పరిగ్రహింప గమింపగ మక్కువ మానుకో
కి! కుటుంబులన్ని యుదరంబున నుండగ! ఎంత చిత్రమో!

శ॥ కంపులోని మాంస మింపుగా గడుచుచు
కంపు కంపు యనుచు కాకి నోల!
ఎవని కంపు వానికింపైన రీతిగా
నీదు కంపు నీకు నింపు గాదె!

ఉ॥ వేలకొనల్ నటింపగ ప్రవేశిత మించగ నల్లచున్ వలన్
కాలని పాశమట్లు కనకారములేకను చేపలన్నిటిన్
జాలము నందులందు బడజాలగ వేయుదువయ్య, పాప మీ
పాలికి జేదునో? బతుకు పావనమౌనా? ఎదుగు టెట్లగున్?

కం॥ దినకరు డుదయింపకనే
ప్రణమిల్లుచు గంగజేరి, పడవెక్కి జీ
వనమున ఘనుడవ, నమరి
తనమునకు సవిలుగాడె, ధన్య-చరిత్ర!

సీ॥ కార్మికులనెట్లు కోరి బంధింతువో!
జెట్లనెట్లార్తువో ముట్లదిగక!
కొమ్మడాయిలనెట్లు పూని పట్టగలవో!
జోట్రెల నేరీతి పొదవ గలవో!
బయారు తీసెల పనిగొందు పెట్టులా!
రవుల నెట్లార్తువో రక్ష లేక!
పాలున చేపలను ఏ పొద్దున పట్టదో!
వాల్లల నేరీతి వంచ గలవో!

తే॥ చందుమామలు, పరకలు, సన్న చేప
లెన్ని వన్నెల మట్టలు ఉన్నవేమొ!
ఒడుపుతో వల, గాలము, ఊత, కొడిమె
నిడుచు చేపల బట్టంగ నేర్చినావొ!

ఉ॥ తిండికి బట్టకున్ కరువు; తీరని కష్టముతోడు; ఎప్పుడున్
మండెడి పొట్ట; నీత్రమకు మాన్యత దక్కగనీని గుత్తెదా
ర్లుండగ జీవనమ్మున జరూరతు లెట్టల తీరునయ్య? ఓ
క్రుండయినన్ భవత్సుఖముకై తపియించుచె గంగపుత్రుడా!

కం॥ దినదిన గండముతో, జీ
వనమును కానగజేయు భవసాగర సా
ధనమున విహరచిమును నీ
వానరింతువు భవహరచిము నానగూడు నొకో!?

కం॥ మకరమ్ములు, సర్పమ్ముల
నికరమ్ములు, పాలనేయు నిర్దయ చర దు
ష్కరమ్ముల నెదిరించుచు
ప్రకటింతువు సాహసమును ప్రతినిత్య మిలన్.

తే॥ కాజు కోజంత పోటాడి కుమ్మతలను
వెక్కనేయక నాని తెచ్చి వెక్కమీర
అమ్మకొన జూడ చేపల అమ్మడువక
మిగితే మరునాటికి మిగుల నన్న!

ఉ॥ సన్నుతమైన జీవములు; సన్నుతమైనది వృత్తి; జీవనం
చెన్నగ సన్నుతమ్ము; దయలించుక దప్పిన తప్పు సర్వమున్
నిన్నును నీత్రమంబు గమనించన చిప్పిలునయ్య నీరు నా
కన్నులలోన; నిత్యమును గల్గుత నేమము మత్స్యకారుడా!

కం॥ ప్రభుత యిచ్చు అండ ప్రాకారమై నిల్వ
ప్రభువు జూపు కరుణ శుభము నీయ
శుభము వడయుడయ్య! సన్నుతు జగతికి
గంగపుత్ర నానుము కవి నమస్సు!

సహస్రారం

మనస్సు కు పరుగు సహజం
పరుగు ఎప్పుడు? ఆపదు
పరుగెత్తి పరుగెత్తి అలసినా
వయస్సు పరిహసిస్తుంది
తనువు డస్సిందని విన్నవిస్తుంది,
నైజం మారని మనస్సుకు
వయసెక్కడుంది?
అశ్వమా కళ్లెం వేసేందుకు?
కలల కౌగిళ్ళలోకి జారిపోతుంది
ఉహల గున్న మావిళ్ళకి

ఊయలలు గట్టి ఊగుతుంది.
చికిలించే ప్రశ్నలకి
రామ జోలపాడుతుంది
కథల తాయిలాలు పెడుతుంది..
రేచక కుంభకాల బందీ విడిపించి
సహస్రారంపై కూర్చో పెడుతుంది
ఓ కొత్త ప్రపంచం వేయిరేకుల పద్మమై వికసించి
ప్రియాతిప్రియంగా ఆహ్వానిస్తోంది...

-లలితా భాస్కర దేవ్
98855529222

నిన్న నేడు రేపు

గడిచిపోయిన జ్ఞాపకాల దొంతరలు
వెన్నంటి నిలిచి మధురస్మృతులై
భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ
కాలం విలువ గుర్తు చేస్తూ
కలిసి సాగిస్తుంది వత్సరం
గతం నుంచి నేర్చిన పాఠాలు
వర్తమానంలో నడకలా ముందునిలిచి
భవిష్యత్తును పసిడి పరిమళం చేస్తుంది
నిన్న నేడు రేపు అంటూ నీడలా వెన్నంటుండి
ముందుకు సాగే నూతన సంవత్సరానికి

మనమంతా స్వాగతం పలుకుదాం
పోటీ ప్రపంచంలో కాలం విలువను గుర్తెరిగి
క్షణకాలం వృధా కాకుండా సాగి
అలుపులేని ప్రయాణంలో అద్భుతాలు సృష్టిద్దాం
భావితరాలకు బాసటై నిలుద్దాం

-ఉంద్రాల రాజేశం
9966946084

ఆశ పువ్వు

నా దేహానికి
నేనిపుడు అపరిచితుడను
అది నా మాట విని
ఎన్నేళ్ళయిందో!
బహుశా డాలర్లంటే మోజేమో!

యవ్వన కాలమంతా
గడిచినాకైనా నాదేహం
నాలోకి పునః ప్రవేశిస్తుందేమోనని
రేయింబవళ్ళు
ఎదురు చూపుల సంబరాలు
ఆశగా నా దేహ ప్రవేశద్వారానికి
నా కనురెప్పలు అతికించి

నన్ను నేను కోల్పోయి ఎన్నేళ్ళయిందో!
అప్పటినుండి ఇప్పటిదాకా
వెతుకుతూనే ఉన్నాను
అలసట లేని దేహాన్ని

ఆకాశపు వాకిలికి వేలాడదీసి-
మణిమయ కాంతుల జీవితం కోసం...

మరణించిన నా దేహానికి
మనిషితనాన్నద్ది
ఆత్మ గౌరవాన్ని వీపున మోస్తూ
తిరుగుతూనే ఉన్నాను
ఎంత తోడినా తరగని
జ్ఞాపకాల నెలవుల్ని తలచుకుంటూ...

కలలోనైనా సంపదపై
మక్కువను జయించే
రోజుకోసం ఎదురుచూపు
విచ్చుకున్న ఆశ పువ్వును ఆఘ్రాణిస్తూ...

-విల్సన్ రావు కొమ్మవరపు
89854 35515

కొత్తొక వింతే!

పాతనీరు ఎంత స్వచ్ఛమైనదైనా
కొత్తనీరెంత బురదమయమైనా
అందుబాటులోది రోతే!
అందబోయేది వింతే!
పెద్దోళ్ళున్నారే...
అంటూ ఛాదస్తం అంటగట్ట డైలాగులేస్తారు!
ఆ పెద్దలిచ్చిన చద్దిమూటను
పాశ్చాత్యులు మెచ్చారని అనుసరిస్తారు!
సాంప్రదాయాల్ని హేళనచేసి
మూఢత్వమంటారు!
నిరూపించలేని అద్భుతాలను చూసి

సైన్స్ పేరుతో మెచ్చుకుంటారు!
కాలజ్ఞానం చెప్పిన దేశపు గడియారాన్ని
ఆంగ్ల క్యాలెండర్లతో ఆవిష్కరిస్తారు!
అజ్ఞానం వెర్రితలలు వేసినా
విజ్ఞానమనుకుంటూ
సమయమంతా స్మార్ట్ ఫోన్లచేతికిచ్చి
నేటినవతరం నిత్యనూతనంగా బ్రతికేస్తారు!

-దేగల అనితాసూరి
చరవాణి:9247500819

నూతన సంవత్సరంలో..!

మదిలో మల్లెల సౌరభాలు ఒలకబోసుకుని
మానవత్వాన్ని మనసారా చాటుదాం
నీకు నేను నాకు నీవు అనుకుంటూ
పలకరింపుల పరిమళాలను వెదజల్లుదాం
శ్వాసకి ఊపిరైన మొక్క నేస్తం
పరిరక్షణ బాధ్యత మనందరిదీ అనుకుందాం
తోటి ప్రాణులూ మనలాంటివే
భక్షణ మరిచి సంరక్షణ చేపడదాం

నేటి చిన్నారులే రేపటి భవిష్యత్తు మార్గదర్శకులు
విలువల పాఠాలు తప్పక భోదిద్దాం
స్త్రీలను గౌరవించి కాపాడుదాం
సమ హక్కులనిచ్చి గౌరవిద్దాం
కొత్త సంవత్సరంలో మంచి వైపుకే నడకలు సాగిద్దాం!

-యలమర్తి అనూరాధ
చరవాణి:9247260206

నవ "వత్సర" ఆకాంక్ష ...

గడిచిన సాలుకు వీడ్కోలు...
కొత్త వత్సరకు స్వాగతాలు...
కోటి ఆశలతో..,
మేటి ఆశయాలతో..,
నవ శకానికి నాంది పలుకుదాం
సమ జీవన గీతికల ఆలపిద్దాం

భేషజాల బేషరతుగా విడచి
విద్వేషాల విష కోరలు విరిచి
స్వార్థపు వేళ్ళ గోళ్లను పెరికి
కుట్రల కుళ్ళు కంపును కడిగి...
ఆత్మీయ లతలై అల్లుకుపోదాం
విలువల పందిరై పరుచుకుందాం

కుల మతాల కుంపట్లను ఆర్పి
వర్ణ వర్గ వైశమ్యాలను చీల్చి
జాతి వైరముల "కాయం" కాల్చి...
సామాజిక అంతర వంతెన కూల్చి

సెలయేటి పాటలా సాగుదాం
విరిసే పూతోటలా పరిమలిద్దాం

నిరాశ నిస్పృహల చేరిపి
నాడుల్లో నవ చేతన నింపుదాం
భయాల బహిష్కరించి
ఆత్మ విశ్వాస అవిష్కరిద్దాం
అజ్ఞాన తిమిరాల భగ్నం చేసి
విజ్ఞాన సమీరాలు ఆహ్వానిద్దాం

ఈ నవ వత్సరమంతా..
సస్యమై... శ్యామలమై
సమైక్యమై...సౌభాగ్యమై
కొత్త లోకాల సృష్టిద్దాం
కొంగ్రొత్త జీవన యానం సాగిద్దా

- కోడిగూటి తిరుపతి
9573929493

వత్సరమా....!

వర్షాలు కురిపించి
హృదయాలు నిండుగా
సంతోషం తో నింపి
వెల్లిపోయినట్టు
కదిలింది శుభమంటు

గడిచిన క్షణాలను
నడిచినా మార్గాలను
జ్ఞాపకాలుగా మలచి
తెరలు తెరలుగాను
మదిలోన నిలిపింది
శుభాలు పలికింది

గతమేంతో ఘనం
దాచుకో పదిలం
జీవితాన మరలిరాని
జ్ఞాపకాలు పదిలం
మంచిచేడులన్ని
మనసులో నిలిపింది

మధురాస్మృతులను
మల్లే పరిమళంలా
వెదజల్లుతూ నే
రాలింది మెరుపులా
నూతన వసంతమా
శుభాలు పలుకుమా

జీరపడిన గోంతుల
జీవధారయైన
మధురానుభూతులు
బంధాలు బలమైన
గడిచిన వత్సరమా
ఘనము నీవుమాకు

-మొగిలి శ్రీనివాస్
9491746700

'కొత్త సిలబస్' వ్యాస సంకలనం ఆవిష్కరణ

సానుకూల దృక్పథంతో దైనందని సామాజిక అంశాలపై విమర్శనా వ్యాసాలు రాసారు. రచయిత బి.యస్.రాములు (తెలంగాణ బీసీ కమీషన్ మాజీ ఛైర్మన్) రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలే కాకుండా జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయన రాసిన 28 వ్యాసాల సంకలనం "కొత్త సిలబస్" ఆవిష్కరణ గానసభలో గురువారం జరిగింది. ఈ 94వ పుస్తకాన్ని తెలంగాణ గ్రంథాల పరిషత్ అధ్యక్షుడు డా॥ అయాచితం శ్రీధర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనార్ధనమూర్తి, జస్టిస్ బూర్గుల మధుసూదన్ (మల్కాజ్‌గిరి), డా॥బి. జయరాములు, చంద్రశేఖర్ కాంతికృష్ణలు పాల్గొని రచయితను అభినందించారు. త్వరలో 100 పుస్తకాల మైలురాయిని అందుకోవాలని రచయితకు శుభాకాంక్షలు తెలిపారు.

'చైతన్య కెరటం' పుస్తకావిష్కరణ

బుక్ ఫెయిర్‌లో సోమవారం రాఘవాచారి వేదికపై చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో 'మహిళ లేని చరిత్ర లేదు, 'చైతన్య కెరటం' అనే గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అనిల సమావేశానికి అధ్యక్షత వహించగా, 'చైతన్య కెరటం' పుస్తకాన్ని జాతీయ ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు వి. సంధ్య ఆవిష్కరించారు. 2020 చైతన్య మహిళా సంఘం క్యాలెండర్‌ను మహిళా మార్గం వర్కింగ్ ఎడిటర్ పి. జయ ఆవిష్కరించగా, 30 ఏండ్ల మహిళా మార్గం బ్రోచర్‌ను భండారి విజయ ఆవిష్కరించారు.

నేటి కవిత



అభ్యుదయ కవి, శతాధిక గ్రంథకర్త, నాటక రచయిత, అనువాదకుడు, జర్నలిస్టు రెంటాల గోపాలకృష్ణ శత జయంతి సమావేశాన్ని బుక్ ఫెయిర్‌లో డిసెంబర్ 26న సి. రాఘవాచారి వేదికపై పలువురు సాహితీ, పుస్తక ప్రేమికులు, గోపాలకృష్ణ ఆత్మీయుల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ అధ్యక్షుడు ఎస్వీ సత్యనారాయణ, సరస్వతీ సమ్మాన్ పురస్కార గ్రహిత కె. శివారెడ్డి, జర్నలిస్ట్ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, బుక్ ఫెయిర్ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, ప్రముఖ పుస్తక ప్రచురణ కర్త పి. రాజేశ్వర్ రావు, డాక్టర్ రెంటాల జయదేవ, కోయచంద్రమోహన్, తంగిరాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఇదే వేదిక సమీపంలో కవి, రచయిత నిధి రాసిన 'మతలబ్" కవితా సంపుటి పుస్తకాన్ని బుక్ ఫెయిక్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, కవి యాకూబ్, నూతక్కి రాఘవేంద్రరావు, ఎ. రజాహుస్సేన్, బండారు విజయ, కోయ చంద్రమోహన్, తంగిరాల చక్రవర్తి శిలా లోలిత తదితరులు ఆవిష్కరించారు.

మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఆదిలాబాద్ పీఠం కైవసం చేసుకుంటాం: జోగు

ఆదిలాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీకి ఎదురులేదని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ సత్తా.. గెలిచే దమ్మూధైర్యం లేవన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మళ్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తామన్నారు. పట్టణంలో 49 వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకొని బల్దియాపై గులాబీ జెండాను ఎగురవేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి టీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో 49 వార్డుల కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందజేద్దామన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): పెండింగ్‌లో ఉన్న లేఔట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిశీలన గడువు ను ప్రభుత్వం జనవరి 31 వరకు పొడిగి ంచింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్ కుమార్ జీవో జారీ చేశారు. ఎల్ఆర్ఎస్‌కు డిసెంబర్ 31తోనే గడువు ముగిసింది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఇతర పట్టణాభివృద్ధి సంస్థలు, డీటీ సీపీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ను పరిష్కరించేందుకు గడువును మరో నెల పెంచారు. 2016 డిసెంబర్ 31 నాటికి స్వీకరించిన దరఖాస్తుల్లో ఇంకా పరిష్కారం కాని వాటికే ఈ గడువు వర్తిస్తుందని తెలిపారు.

అయోధ్యలో మసీదు కోసం స్థలాల వేట

-సుప్రీం ఆదేశాలతో అదికారుల చర్యలు

లక్నో,జనవరి1(ఆర్ఎన్ఎ):అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో పాటుగా మసీదుకు కూడా సుప్రీం కోర్టు స్థలం కేటాయించాలని తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆలయ నిర్మాణం సహా ఇతర వివాదాలను పరిష్కరించేందుకు వీలుగా అయోధ్య ట్రస్టును ఏర్పాటు చేయాలని, దాని బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. అయోధ్యలో మసీదు నిర్మాణం కోసం ఐదు ఎకరాలు కేటాయించాలంటూ పేర్కొన్న కోర్ట్, అయోధ్య పరిధిలోనే ఐదెకరాల ప్రత్యామ్నాయ స్థలాన్ని స్వీకరించాలని కూడా సర్వోన్నత ధర్మాసనం సున్నీ వక్ఫ్‌బోర్డుకు సూచించింది. ఈ నేపథ్యంలో ధర్మాసనం ఆదేశాల మేరకు అయోధ్యలో మసీదు నిర్మాణం కోసం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మిర్జాపూర్, షంషుద్దీన్‌పూర్, చాంద్‌పూర్ 5 ప్రాంతాల్లో అనువైన స్థలాలను గుర్తించింది. ఇవన్నీ 15 కిలోమీటర్ల మేర పవిత్ర క్షేత్రంగా భావించే 'పంచ్‌కోసి పరిక్రమ' అవతలే ఉన్నాయి. ఇదిలా ఉంటే సుప్రీం తీర్పుపై దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం కాగా కొన్ని ముస్లిం వర్గాలు ఈ తీర్పుని వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్ట్‌లో రివ్యూ పిటిషన్ వేసాయి. తీర్పును పునఃసమీక్షించాలంటూ దాఖలైన 18 రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు ఈ నెలలో కొట్టేసింది. కాగా నాలుగు నెలల్లో రామ మందిర నిర్మాణం పూర్తి చేస్తామని హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు.

25 లక్షల లంచం.. రెవన్యూ ఆఫీసర్ అరెస్టు

హైదరాబాద్, జనవరి 1: డైరక్టరేట్ ఆఫ్ రెవన్యూ ఇంటెలిజెన్స్ శాఖలో అడిషనల్ డైరక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న చందర్ శేఖర్‌ను ఇవాళ సీబీఐ పోలీసులు ఢిల్లీలో అరెస్టు చేశారు. ఏడీజీకి సంబంధం ఉన్న ఓ మధ్యవర్తి.. 25 లక్షల లంచం తీసుకుంటూ పట్టుపడ్డాడు. అయితే ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ, నోయిడా, లూథియానాలో సోదాలు జరుగుతున్నాయి. లూథియానాలో చందర్ శేకర్ ఏడీజీగా పనిచేస్తున్నారు. ఆఫీసర్ తరపున మధ్యవర్తి లంచం తీసుకుంటున్న సమయంలో పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. అయితే ఇద్దరి మధ్య కుదిరిన భారీ ఒప్పందం ప్రకారమే మధ్యవర్తి ఈ లంచం తీసుకున్నట్లు తెలుస్తోంది.

నోముల సత్యనారాయణ వేదికపై బుక్ ఫెయిర్‌లో డిసెంబర్ 30న బాల సాహితీ కవి సమ్మేళనం జరిగింది. తెలంగాణ చరిత్రను రేపటి తరం అధ్యయనం చేయాలని బుక్ ఫేయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ అన్నారు. రంగస్థలం నుంచి వచ్చిన నాసిరెడ్డి మాట్లాడుతూ ఇంకా మరిన్ని ప్రదర్శనలు, నాటకాలు రావాలన్నారు. కేబీ గోపాలం మాట్లాడుతూ నాటక రచన, నాటకాలు ద్వారా బాల సాహిత్యంలో ఇన్ని ప్రక్రియలకు చోటు ఉందనిపించుకోవాలన్నారు. 'బాల చెలిమి' ముచ్చట్ల ద్వారా 'వేద కుమార్' కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బుక్ ఫెయిర్ కార్యదర్శి కోయ చంద్రమోహన్, అమ్మంగి వేణుగోపాల్, పత్తిపాక మోహన్, వేద కుమార్, వీఆర్ శర్మ, వడ్డేపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

త్రిగళావధానం చరిత్రలో నిలిచిపోయే అపూర్వఘట్టం:పొత్తూరి సబ్బారావు

తెలుగు సాహిత్య సంస్కృతి (అట్లాంటా, యూ.ఎస్)అధ్యక్షుడు వల్లూరి రమేష్ రూపకల్పన చేసిన త్రిగళావధానం చరిత్రలో నిలిచిపోయే అపూర్వ ఘట్టమని సాహిత్యమాసపత్రిక సంపాదకులు పొత్తూరి సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన త్రిగళావధానం విజయోత్సవ సభలోఆయన మాట్లాడుతూ వల్లూరి రమేష్ రూపకల్పన చేసిన త్రిగళావధానం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలోఈ నెల 16న విజయవంతంగా జరిగిందని, ఇది తెలుగు వారి చరిత్రలో నిలిచిపోయే అపూర్వ ఘట్టమని, ఇందులో హైదరాబాద్ కవులు ఎందరో పాల్గొన్నారని పేర్కొన్నారు. భారత ఖండంలో మొదటిసారిగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన వల్లూరి రమేష్ మాతృమూర్తి వల్లూరి లక్ష్మీకాంతమ్మను సాహితీకౌముది సంస్థద్వారా సన్మానించుకోవడం కవులందరికీ గర్వకారణమన్నారు. సాహితీకౌముది అధ్యక్షుడు ఏ.వీ.సత్యప్రసాద్ మాట్లాడుతూ సాహితీకౌముది సంస్థ ఏర్పడి కేవలం మూడునెలలే అవుతోందని, అనతికాలంలోనే ఇంత గొప్ప మాతృమూర్తిని సన్మానించే అవకాశం రావడం తమ సంస్థ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ కవి, రంగస్థల నటులు అక్కిరాజు సుందరరామకృష్ణ ప్రభుత్వ సాహిత్య పురస్కార గ్రహీత వూసల రజనీగంగాధర్, జి.వి.ఆర్. ఫౌండేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ఆకాశవాణి రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆర్.అనంతపద్మనాభరావు, సాహితీకౌముది సంస్థ ప్రధానకార్యదర్శి పెద్దూరు వెంకటదాసు, రాధాకృష్ణ, ఎన్.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మహా భారతం-మన చరిత్ర' గ్రంథావిష్కరణ

కల్లూరి భాస్కరం రచన 'మహా భారతం-మన చరిత్ర' గ్రంథావిష్కరణ బుక్ ఫెయిర్‌లో సోమవారం సి. రాఘవాచారి వేదికపై జరిగింది. డాక్టర్ విజయభారతి, కల్లూరి భాస్కరం గీతా రామస్వామి, వాడ్రేపు చిన వీరభద్రుడు, పి. రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దనికొండ హనుమంతారావు రచనలునిత్య నూతనాలు అని, ఆ రచనలను చదివితే వర్తమాన పరిస్థితులు కళ్లకు కడతాయని ప్రముఖ కవి, సరస్వతీ సమ్మాన్ అవార్డు గ్రహిత కె. శివారెడ్డి అన్నారు. బుక్‌ఫెయిర్‌లో డిసెంబర్ 27న నోముల సత్యనారాయణ వేదికపై దనికొండ హనుమంతారావు రచనలను శివారెడ్డి ఆవిష్కరించారు. మద్రాస్ విశ్వ విద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షుడు మాడభూషి సంపత్‌కుమార్, అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ కవి దేవీప్రియ, జూలూరు గౌరీశంకర్, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, సుధ, వేమూరి సత్యనారాయణ, రెంటాల జయదేవ్, తణికెళ్ల భరణి, తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 22న రిటైర్డ్ సెక్రటేరియట్ ఆఫీసర్లచే సన్మానాన్నందుకుంటున్న రిటైర్డ్ డిప్యూటీ సెక్రటరీ గుదిబండి వెంకటరెడ్డి.



ఉన్నత స్థితి నుంచి జీవన భద్రత స్థితికి, అత్యున్నత స్థితికి ఎదగడానికి "మృదువైన నైపుణ్యాలు, ఆచరణ మనిషి జీవితాన్ని వికాసవంతం చేసే, ప్రగతికి దోహదకారిగా నిలుస్తాయని" రాష్ట్ర బీసీ కమీషన్ సీనియర్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వివేకానంద రాయపెద్ది రచించిన "సాఫ్ట్ స్కిల్స్ టు ఏస్ ఆల్ ఇంటర్వ్యూస్" అనే ఆంగ్ల పుస్తకాన్ని ఆయన బుక్‌ఫెయిర్‌లో డిసెంబర్ 27న ఆవిష్కరించారు. ప్రసిద్ధ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వర్‌రావు, ఆకెళ్ల రాఘవేంద్ర, ప్రొఫెసర్ చాడ రేఖారావు, ట్యూటర్స్ ఫ్రైడ్ అధినేత డా॥అంకం, స్వ్రడన్ లీడర్ జయసింహ, శేషబ్రహ్మం పాల్గొని ప్రసంగించారు.

'విశ్వ విహారం' గ్రంథ ఆవిష్కరణ

దేవీప్రసాద్ జువ్వాడి 'విశ్వ విహారం' అనే గ్రంథాన్ని కవన వేదిక ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బుక్ ఫెయిర్‌లో ఆదివారం సభలో ప్రముఖ దర్శక నిర్మాత బి. నర్సింగరావు, వాసిరెడ్డి నవీన్, మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, ఇనుపూడి శ్రీలక్ష్మి కావ్యాన్ని పరిచయం చేశారు. యాత్ర కవితా సంపుటి రూపొందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో రషన్, కోట వేంకటేశ్వర్‌రెడ్డి, జూలూరు గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'కొత్త పంట' పుస్తకావిష్కరణ

డాక్టర్ అంకం రచించిన 'కొత్త పంట' కవితా సంకలనాన్ని ముఖ్య మంత్రి ప్రధాన పౌర సంబంధాల అధికారి వనం జ్వాలా నర్సింహారావు. వకుళాభరణం కృష్ణమోహన్, బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, కార్యదర్శి కోయ చంద్రమోహన్, తదితరులు బుక్ ఫెయిర్‌లో డిసెంబర్ 30న సి. రాఘవాచారి వేదికపై ఆవిష్కరించారు.

శ్రేష్ఠ రచించిన "మాన్ లైట్ ఆఫ్ ది మూన్" పుస్తకాన్ని బుక్ ఫెయిర్‌లో డిసెంబర్ 27న సి. రాఘవాచారి వేదికపై ఆవిష్కరించిన మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ తదితరులు.

నేటి నిజాలు

పంచిన జీవితంలో.. వెంటాడుతున్న ఒంటరితనం
గతమంతా వసంతంలా
నాటి రేసుబంధాలతో పరిమళించి
కాలచక్రపుబళంలో.. శిశిరమై మోడుగా మిగిలింది
నీడలేని బతుకులో కూడుకు దిక్కేది..?
కావిపోతున్న పాడ్డులో అందమైన రంగులేవీ..?
చివరిమజిలీలో.. బంధాలన్నీ భ్రమలేనా..?

- కెరె జగదీష్



బంగారమా.. నా ప్రాణమా ఆవిష్కరణ

సీనియర్ జర్నలిస్టు గుడిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన డాక్టర్ వైద్యం భాస్కర్ రాసిన 'బంగారమా.. నా ప్రాణమా' పాటల సంకలనం సీడీని బుక్ ఫెయిర్‌లో 28న సి. రాఘవాచారి వేదికపైన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, ఆవిష్కరించారు. సభలో సంగిశెట్టి శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్, జూలూరు గౌరీశంకర్, పాటల గాయనీ మనోరమ, గీత రచిత వైద్య భాస్కర్ పాల్గొన్నారు.

డా॥ మురళీ మోహన్‌కు "వెండితెర దిగ్గజం" పురస్కారం

ప్రఖ్యాత సినీ నటుడు డా॥ మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించి 'వెండితెర దిగ్గజం' పురస్కారాన్ని ప్రదానం చేశారు. రవీంద్రభారతిలో 'వెండితెర వెలుగులు' శీర్షికన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రాజ్ఞిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ, సిల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కోలేటి దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని అతిథులతో కలిసి సత్కరించారు. వై.కె.నాగేశ్వరారావు అధ్యక్షతన జరిగిన సభలో నటులు గిరిబాబు, సినీ నేపథ్య గాయకులు ఆనంద్, తెలంగాణ బీజేపీ కన్వీనర్ గీతామూర్తి, కళాపత్రిక సంపాదకులు డా॥ మహ్మద్ రఫీ, సీల్‌వెల్ సుబ్బారావు అతిథులుగా పాల్గొని మురళీమోహన్ నటజీవిత విశేషాలను ఘనంగా ఆవిష్కరించారు. ప్రాజ్ఞిక ఫౌండేషన్ ఛైర్మన్ డా॥ కె. సత్యఆరాయణ గౌడ్ ఆధ్వర్యంలో 'స్వరాభిషేకం-2' శీర్షికన నిర్వహించిన పాటల విభావరిలో ప్రాజ్ఞిక సంస్థ వ్యవస్థాపకులు, గాయకులు ప్రవీణ్ స్వరసారధ్యంలో పాటలను ఆలపించారు.

ఆవిష్కరణ సభ

నసీరుద్దీన్ కవిత్వం 'ముఝే ఏకాంత్ మే జీనేదో' ఆవిష్కరణ సభ 2020 జనవరి 5, ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఫిలింభవన్‌లో జరుగుతుంది. కందుకూరి అంజయ్య అధ్యక్షతన జరుగు సభలో గౌరవ అతిథులుగా ఎఫ్.ఎమ్. సలీం, గాజోజు నాగభూషణం, డాక్టర్ వాసాల వరప్రసాద్, డాక్టర్ సుష్మాదేవి, సి.వి. కుమార్ హాజరవుతారు. పుస్తకాన్ని డాక్టర్ కరణ్ సింహ్ ఊట్‌వాల్ ఆవిష్కరిస్తారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com